ఈనాటి
PRGI-NO-APTEL/25/A2739
# తెలుగోడు
EENAATI TELUGODU... Telugu Daily
https://www.eenaatitelugodu.com




సంపుటి-1 | సంచిక - 10 | బుధవారం 8 అక్టోబర్ 2025 | పేజీలు - 12 | వెల - రూ.. 5
Published From - Vijayawada, Anantapur, Sri Satyasai, Kurnool, Nandyala, Kadapa, Annamayya, Nellore, chittoor, Tirupati

## ఇంద్రకీలాద్రిపై దసరా ఆదాయం రూ ..10.30 కోట్లు



వివరాలు 2లో

# మెడికల్ కాలేజీలు అప్పనంగా ప్రైవేటుకు

### ప్రభుత్వ రంగంలో వైద్య విద్య అందకుండాచేసే కుట్ర
### 9న నర్సీపట్నం కాలేజీని సందర్శిస్తా
### అక్టోబర్ 10నుంచి నవంబర్ 22వరకూ రచ్చబండ
### ప్రతి పంచాయతీ నుండి 500ల మందితో సంతకాల సేకరణ
### మాజీ సీఎం జగన్ వెల్లడి...

**అమరావతి,అక్టోబర్ 7 :** ఈనెల 9న నర్సీపట్నం మెడికల్ కాలేజీని సందర్శిస్తానని వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ స్పష్టం చేశారు. అలాగే అక్టోబరు 10 నుంచి నవంబర్ 22వరకూ రచ్చబండ కార్యక్రమం ఉంటుందని, మెడికల్ కాలేజీల ప్రైవటీకరణపై కరపత్రాలు పంపిణీ చేస్తామని చెప్పారు. కోటి సంతకాలను రచ్చబండ కార్యక్రమాల ద్వారా సేకరిస్తామని, మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ కనీసం ప్రతి పంచాయతీ నుంచి 500 మందితో సంతకాలు సేకరిస్తామన్నారు. ప్రతి నియోజకవర్గ సమన్వయ కర్త ప్రతిరోజూ రెండు గ్రామాలను సందర్శిస్తాడని, అలాగే నియోజకవర్గాల్లో రౌండ్ టేబుల్స్ ద్వారా చైతన్యపరిచే కార్యక్రమాలు ఉంటాయని వైఎస్ జగన్ చెప్పుకొచ్చారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ నేతలతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా కీలక విషయాలపై మాట్లాడారు. 'అక్టోబరు 28న నియోజకవర్గ కేంద్రాల్లో ర్యాలీలు ఉంటాయి. నియోజకవర్గ స్థాయిలో ఉన్న అధికారికి డిమాండ్ పత్రాలను సమర్పించాలి. జిల్లా కేంద్రాల్లో నవంబర్ 12న ర్యాలీలు జరుగుతాయి. ఒక జిల్లాలో నేను కూడా పాల్గొంటాను. నవంబర్ 23న నియోజకవర్గ కేంద్రాల నుంచి సేకరించిన సంతకాలు జిల్లా



మిగతా 2లో

## దీపావళికి అన్నదాతా సుఖీభవ ?



2లో

పిఎం కిసాన్ విడుదలతో పాటే అన్నదాతా సుఖీభవ

# అత్యంత హేయమైన ఘటన

### చీఫ్ జస్టిస్‌పై దాడికి పాల్పడటం క్షమించరాని నేరం
### ఆందోళనకు గురైన దేశ ప్రజలు
### దేశవ్యాప్తంగా నిరసనలు వ్యక్తం
### ముంబై పర్యటనలోనూ అవమానించిన బిజెపి ప్రభుత్వం
### రాజ్యాంగమే తిరుగులేని రక్షణ కవచంలా వుండాలి



మిగతా 2లో

**న్యూఢిల్లీ, అక్టోబర్ 7:** దేశ సర్వోన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్ పై మదం తలకెక్కించుకున్న ఓ న్యాయవాది బూటు విసిరి దాడికి యత్నించిన ఘటన అత్యంత హేయమైన చర్యగా చూడాలి. ఇది మాటలకు అందని ఆందోళనకర ఘటనగా చూడాలి. సుప్రీం కోర్టులో ఓ

# చీఫ్ జస్టిస్‌పై దాడి అమానుషం

### దాడి చేసిన వ్యక్తిపై చర్యలకు వెంకయ్యనాయుడు డిమాండ్

**నెల్లూరు, అక్టోబర్ 7 :** భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్‌పై జరిగిన దాడి యత్నాన్ని మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు ఖండించారు. దాడికి ప్రయత్నం చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఇది ఛీఫ్ జస్టిస్‌కి సంబంధించిన అంశం కాదు, సమాజానికి, వ్యవస్థకి సంబంధించిన విషయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.ప్రజాప్రతినిధులు పార్టీ మారితే.. ఆ పార్టీ ద్వారా పొందిన పదవికి రాజీనామా చేయాలని వెంకయ్య నాయుడు తెలిపారు. రాజ్యాంగంలో



మిగతా 2లో

# మోడీ శ్రీశైలం పర్యటన ఖరారు

### ఏర్పాట్లను పరిశీలించిన బిజెపి అధ్యక్షుడు మాధవ్

**నంద్యాల, అక్టోబర్ 7 :** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈనెల 16న శ్రీశైలం క్షేత్ర పర్యటన ఖరారైందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ తెలిపారు. శ్రీశైలంలో ప్రధానమంత్రి నరేంద్ర మోది పర్యటించే ప్రదేశాలైన ఛత్రపతి శివాజీ స్ఫూర్తి కేంద్రంలో ఏర్పాట్లను పరిశీలించినట్లు చెప్పారు. మంగళవారం శివాజి రాజదర్బార్, శివాజి ధ్యానమందిరం ఏర్పాట్లను ఎంపీ బైరెడ్డి శబరి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ పరిశీలించారు. అనంతరం మాధవ్ మాట్లాడుతూ.. సరళీకృత జీఎస్టీ సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ అనే కార్యక్రమానికి ఈనెల 16న కర్నూలులో ప్రధాని మోదీ పాల్గొంటారని తెలిపారు. ప్రధాన మంత్రి మోదీ మొదటిసారిగా శ్రీశైలం రావడం శుభ పరిణామమని అన్నారు. ప్రధాని శ్రీశైలం పర్యటనతో క్షేత్ర వైభవం మరింత పెరుగుతుందన్నారు. శ్రీశైలం ప్రాంతం యొక్క విశిష్టత టూరిజం అభివృద్ధి ఈ ప్రాంతం యొక్క విశేషాలు ప్రపంచానికి తెలిసే అవకాశం ఉందని చెప్పారు. శ్రీశైలం మల్లన్న దర్శనం అనంతరం శివాజి స్ఫూర్తి కేంద్రానికి ప్రధాన మంత్రి మోదీ చేరుకుంటారని మాధవ్ పేర్కొన్నారు.



# జగన్‌తోనే వైద్యకళాశాలలకు దుస్థితి

### జగన్ బాధ్యతాయుత విపక్షనేతగా వ్యవహరించాలి
### వైద్య, ఆరోగ్యశాఖామంత్రి సత్యకుమార్ ఘాటు విమర్శలు

**విశాఖపట్నం,అక్టోబర్ 7:** గత ప్రభుత్వం అసమర్థ పాలన వలన మెడికల్ కళాశాలలకు ఈ దుస్థితి వచ్చిందని ఎపి వైద్యారోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ వ్యాఖ్యలు చేశారు. కేంద్ర ప్రభుత్వం పార్వతీపురం జిల్లాకు మెడికల్ కళాశాలను మంజూరు చేస్తే గత ఐదేళ్లలో కనీసం భూసేకరణ కూడా చేయలేదని అన్నారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. గత వైసీపీ ప్రభుత్వం పాపాలు తమకు శాపాలుగా



మిగతా 2లో

# మద్యం మాఫియాను నడిపిందే జగన్

### తంబళ్లపల్లి కల్తీ మద్యంలో ఎవరున్నా వదలం.. మంత్రి కొల్లు రవీంద్ర

విజయవాడ,అక్టోబరు 7 : ఏపీలో మద్యం మాఫియా తయారు చేసింది మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి కాదా అని మంత్రి కొల్లు రవీంద్ర ప్రశ్నించారు. మాజీ మంత్రి పేర్ని నానిపై మంత్రి కొల్లు రవీంద్ర తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సౌతాఫ్రికాలో వైసీపీ పెద్దలకు మద్యం వ్యాపారాలు లేవా..? అని నిలదీశారు. మంగళవారం కృష్ణా జిల్లాలో మంత్రి కొల్లు రవీంద్ర పర్యటించారు. ఈ సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడారు. తంబల్లపల్లి కల్తీ మద్యం వెనుక ఉన్న మూలాలు అన్నింటినీ బయటకు తీస్తున్నామని మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరించారు. ఎంతటి వాళ్లు ఉన్నా విడిచి పెట్టం, అవసరమైతే పీడీ యాక్ట్‌లు కింద కేసులు నమోదు చేస్తామని వార్నింగ్ ఇచ్చారు. తంబల్లపల్లి వద్ద కల్తీ మద్యాన్ని గుర్తించింది తమ ఎక్సైజ్ శాఖ అధికారులేనని స్పష్టం చేశారు. నిరంతరం ఎన్‌ఫోర్స్‌మెంట్ చేస్తున్నామని.. కాబట్టే కల్తీ మద్యాన్ని గుర్తించి బాధ్యులపై చర్యలుతీసుకున్నామని క్లారిటీ ఇచ్చారు. తమ పార్టీ వాళ్లు ఇద్దరు ఉన్నారని తెలిసిన వెంటనే.. ఆ ఇద్దరినీ పార్టీ నుంచి సస్పెండ్ చేసి కేసులు నమోదు చేయించామని



మిగతా 2లో

# ఊరూరా నారావారి నాటు

### మెలకల చెరువు ఘటనతో అడ్డంగా బుక్కైన కూటమి శ్రేణులు
### ఎన్ బ్రాండ్‌తో వ్యాపారం... కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి

**అమరావతి,అక్టోబర్ 7 :** నకిలీ మద్యం వ్యవహారంపై కూటమి సర్కార్‌పై కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు.. నారావారి సారా ఏ స్థాయిలో అమ్ముతున్నారో ఇట్టే అర్థమయి పోతోందని మండిపడ్డారు. రాయలసీమ, కోస్తా ఆంధ్రాలో నకిలీ మద్యం కంపెనీలను ఏర్పాటు చేసి.. నారావారి ఎన్ బ్రాండ్ తో ప్రజల ఆరోగ్యంతో ఆడుకుంటున్నారన్న ఆయన.. మొలకలచెరువులో ఎక్సైజ్ అధికారులు దాడులు చేసి నకిలీ మద్యం సీజ్ చేశారని.. దీంతో టీడీపీ అడ్డంగాదొరికి పోయిందన్నారు. మొలకలచెరువులోతయారు చేస్తున్న మద్యాన్ని రాయలసీమకు మళ్లిస్తూ కృష్ణా జిల్లాలో తయారు చేస్తున్న నకిలీ మద్యాన్ని కోస్తాంధ్రకు తరలిస్తూ.. కోట్ల దండుకున్నారని.. ఇప్పటి వరకు 5,280 కోట్ల రూపాయల విలువైన అమ్మకాలు జరిగాయని అన్నారు.. ఇక, రాష్ట్రవ్యాప్తంగా 48 కోట్ల క్వార్టర్ బాటిళ్ల కేసులు అమ్ముడయ్యాయి.అన్నారు అవినాష్ రెడ్డి.. ఏడాది కాలంలోనే ప్రజల ఆరోగ్యం పట్ల శ్రద్ధ లేకుండా నకిలీ మద్యం అమ్మకాలు చేస్తున్నారు.. 5280



మిగతా 2లో

# మెడికల్ కాలేజీలు అప్పనంగా ప్రైవేటుకు

(మొదటి పేజి (తరువాయి)

కేంద్రానికి చేరుకుంటాయి. నవంబర్ 24న సేకరించిన సంతకాలతో కూడిన వాహనాలను జిల్లా కేంద్రంలో జెండా ఊపి విజయవాడకు తరలిస్తారు. సేకరించిన ఈ సంతకాలు గవర్నర్ గారికి అప్పగించే కార్యక్రమం తదుపరి జరుగుతుంది' అని వైఎస్ జగన్ తెలిపారు. 'ప్రభుత్వ స్కూళ్లలో ఐదు లక్షల మంది విద్యార్థులు తగ్గిపోయారు. మన హయాంలో నో వేకెన్సీ బోర్డులు చూశాం. మన హయాంలో ఐదేళ్లలో ఎప్పుడూ అలాంటివి లేవు. ఎరువుల పంపిణీలో కూడా స్కాం చేశారు. దళారీలతో చేతులు కలిపారు. ప్రజారోగ్య వ్యవస్థను పూర్తిగా దెబ్బతీశారు. పేదలను ఇంకా అన్యాయం చేస్తున్నారు. వారిని మరింత పేదరికంలోని నెడుతున్నారు' అని మాజీ సీఎం మండిపడ్డారు.'భవిష్యత్తులో కూడా ఉచితంగా నాణ్యమైన వైద్యం అందనీయకుండా చేస్తున్నారు. మనం కొత్తగా పెట్టిన కాలేజీలను ఇప్పుడు తన బినామీలకు, మనుషులకు తెగనమ్ముతున్నాడు. మనం వచ్చేంత వరకూ రాష్ట్రంలో ఉన్నవి 12 గవర్నమెంట్ మెడికల్ కాలేజీలు మాత్రమే. మనం ఒక విజన్‌ను ఆవిష్కరించాం. ప్రతి జిల్లాల్లో గవర్నమెంటు కాలేజీ ఉండాలన్న సంకల్పంతో 17 మెడికల్ కాలేజీలు పెట్టాం. ప్రభుత్వం స్కూళ్లు, ఆస్పత్రులు, బస్సులు ఎందుకు నడుపుతుంది. అలా చేయకపోతే ప్రైవేటు వాళ్లు ప్రజలను దోచుకుంటారు. ఇవి నడపకపోతే ప్రజలు తీవ్రంగా నష్టపోతారు. ఈ విషయాన్ని ప్రజలకు బాగా అర్థమయ్యేలా చెప్పాలి. మనం ఉన్నప్పుడే 2023-24లోనే కాలేజీలు అందుబాటులోకి వచ్చాయి. మరో రెండు కాలేజీలు క్లాసులకు అందుబాటులోకి తెచ్చాం. తద్వారా 800 సీట్లు అందుబాటులోకి వచ్చాయి. పులివెందులోల 50 సీట్లు ఔఓఅ ఇస్తే.. వద్దని చంద్రబాబు లెటర్ రాశాడు. మన హయాంలోనే అవసరమైన నిధులకు నాన్సియల్ టై అప్ చేశాం. అమరావతికి 50వేల ఎకరాలు సరిపోవని, మరో 50వేల ఎకరాలు సేకరిస్తున్నాడు. మొదటి 50 వేల ఎకరాలకే మౌలిక సదుపాయాలకోసం రూ.1లక్ష కోట్లు ఖర్చు అవుతుందని చంద్రబాబు చెప్పాడు.



ఇప్పుడు కేవలం మౌలిక సదుపాయాలకే 2 లక్షల కోట్లు అవుతుందని చెప్తున్నారు. అలాంటి లక్షల మందికి, కోట్ల మందికి వైద్యం అందించి, చిరస్థాయిగా నిలబడే ఆస్తులైన మెడికల్ కాలేజీలను అప్పనంగా అమ్మేస్తున్నారు. ఐదేళ్లలో రూ.5వేల కోట్లు పెట్టలేరా?. ఇవన్నీ ప్రజల్లోకి తీసుకెళ్లాలి, ప్రజల్లో చైతన్యం చేయాల్సిన అవసరం ఉంది' అని నేతలను ఉద్దేశించి జగన్ అన్నారు.

# జగన్‌తోనే వైద్యకళాశాలలకు దుస్థితి

(మొదటి పేజి (తరువాయి)

మారాయని వ్యాఖ్యలు చేశారు. హాస్పిటల్ నిర్మాణానికి టెండర్లు కూడా పిలవలేదని మండిపడ్డారు. గత ఐదేళ్లలో మెడికల్ కళాశాలల నిర్మాణం కోసం పట్టించుకోలేని వైసీపీ నాయకులు ఇప్పుడు విమర్శలు చేస్తున్నారన్నారు. పాడేరులో మెడికల్ కళాశాలను వైసీపీ ప్రభుత్వం పూర్తిగా చేయక పోతే కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత పూర్తి చేశామని చెప్పారు. జగన్ ఆత్మ పరిశీలన చేసుకొని బాధ్యతాయుతమైన ప్రతిపక్ష నాయకునిలా వ్యవహరించాలి. జగన్‌కు అసెంబ్లీకి రమ్మని సవాల్ విసిరినా రాలేదు' అంటూ మంత్రి సత్యకుమార్ వ్యాఖ్యలు చేశారు. వైసీపీ ప్రభుత్వం పూర్తిగా గిరిజన ప్రాంతాలను విస్మరించిందని.. గిరిజన విశ్వవిద్యాలయం రాకుండా అడ్డుకున్నాని విమర్శించారు. పీపీపీకి ప్రైవేటైజేషన్‌కు తేడా తెలియకుండా వైసీపీ నాయకులు మాట్లాడుతున్నారని మంత్రి దుయ్యబట్టారు. గత వైసీపీ ప్రభుత్వం హయాంలో వైద్య కళాశాలలో నిర్మించి ఉంటే ఇప్పుడు ఈ సమస్య ఉండేది కాదన్నారు. వైద్య విద్యను రాష్ట్రంలో పేద విద్యార్థులకు అందించాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతోందని స్పష్టం చేశారు. గతంలో తాము చేయలేని పనిని కూటమి ప్రభుత్వం చేసి చూపిస్తుందని వైసీపీ నాయకులు ఓర్వలేక పోతున్నారుని వ్యాఖ్యలు చేశారు.వైసీపీ ప్రభుత్వం రాష్టాన్ని అనారోగ్య ఆంధ్రప్రదేశ్‌గా మార్చితే.. తాము ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా నిర్మాణం చేస్తున్నామని వెల్లడించారు. పాఠశాలలలో కనీసం నిర్వహణ పనులు గత ప్రభుత్వం చేయలేదన్నారు. జగన్మోహన్ రెడ్డి నర్సీపట్నం మెడికల్ కళాశాలల పరిశీలనకు వస్తే అదే సమయంలో నేను వస్తాను. మెడికల్ కళాశాలల పరిస్థితిని జగన్‌మోహన్ రెడ్డికి వివరిస్తాను. జగన్ ప్యాలెస్ పూర్తిస్థాయిలో నిర్మాణం చేసే వరకు లోపలికి వెళ్లారా. నర్సీపట్నం మెడికల్ కళాశాల పరిశీలనకు వస్తున్న జగన్ పార్వతీపురంలో నిర్మించిన మెడికల్ కళాశాల




చూసి అక్కడ పరిస్థితిని వివరించాలి. జగన్ ప్రజలను అసత్యాలు చెప్పి నమ్మించే ప్రయత్నం చేస్తున్నారు. రాష్ట్ర ప్రజలు జగన్ కు గుణపాఠం చెప్పిన మార్పు రావడం లేదు.

# దీపావళికి అన్నదాత సుఖీభవ రెండో విడత

## పిఎం కిసాన్ నిధులు జమచేసే అవకాశం....పిఎం కిసాన్ యోజనతో పాటే అన్నదాతా సుఖీభవ

**అమరావతి, అక్టోబర్ 7 :** ఆంధ్రప్రదేశ్‌లోని రైతులకు దీపావళి పండగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పే అవకాశం వుంది. అన్నదాత సుఖీభవ పథకం రెండో విడత నిధులను దీపావళి పండగకు విడుదల చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. అన్నదాత సుఖీభవ పథకం కింద ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అర్హులైన రైతులకు ఏటా రూ.20 వేలు విడతల వారీగా ఆర్థిక సాయం అందిస్తున్న సంగతి తెలిసిందే. అయితే ఈ పథకాన్ని కేంద్ర ప్రభుత్వ పథకమైన పీఎం కిసాన్ యోజనతో కలిసి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోంది. అందులో భాగంగా ఆగస్ట్ నెలారంభంలో అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ యోజన కింద అర్హులైన రైతులకు రూ.7000 అకౌంట్లలో జమ చేశారు. పీఎం కిసాన్ యోజన 20వ విడత నిధులు రూ.2000లకు.. రాష్ట్ర ప్రభుత్వం వాటా రూ.5000 కలిపి.. సుమారు 47 లక్షల మంది రైతుల బ్యాంక్ ఖాతాలలో ఏడు వేల రూపాయలు చొప్పున జమ చేశారు.ఈ క్రమంలోనే దీపావళి పండగ సమయంలో పీఎం కిసాన్ యోజన 21వ విడత నిధులు విడుదల చేయాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలిసింది. దీంతో అన్నదాత సుఖీభవ పథకం డబ్బులు కూడా అప్పుడే రైతుల అకౌంట్లలో పడే అవకాశాలు ఉన్నాయి. పీఎం కిసాన్ యోజన నిధులు విడుదలైనప్పుడే అన్నదాత సుఖీభవ పథకం నిధులు కూడా విడుదల చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రకటించిన నేపథ్యంలో దీపావళి పండుగకు అన్నదాత సుఖీభవ మొత్తం అందుతుందని రైతన్నలు అనుకుంటున్నారు. కాగా గత రెండేళ్లుగా ఖరీఫ్‌లో సాగుచేసి నష్ట పోయిన రైతన్నలకు పంట బీమాగానీ, నష్ట పరిహారాలు గానీ అందకపోవడంపై రైతన్నలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. అధికారంలో వుండే ప్రభుత్వాలు ప్రతీసారీ రైతన్నలపట్ల కపట ప్రేమ చూపడం తప్పా పూర్తీ స్థాయిలో ఆదుకుని వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లే ఆలోచన చేయకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.



# ఆ భూమి నాదే .. పరిహారం నాకే ఇవ్వండి

## కోర్టులో తీర్పు ప్రకారమే పరిహారం ఇస్తామన్న పుట్టపర్తి ఆర్డీవో సువర్ణ

**నల్లమాడ, అక్టోబర్ 7 :** హైవే రోడ్డుకు వెళ్లిన భూమి తనదేనని, పరిహారం తనకే ఇవ్వాలంటూ శ్రీ సత్యసాయి జిల్లా నల్లమాడ మండల పరిధిలోని పులగంపల్లిలో ముద్దనూరు, కొడికొండ చెక్‌పోస్టు వరకు కొనసాగుతున్న హైవే రోడ్డు పనులను వెంకటరమణ అనేరైతు అడ్డుకున్న సంఘటన చోటు చేసుకుంది. రోడ్డు పనులను అడ్డుకోవడంతో మంగళవారం అక్కడికి చేరుకున్న పుట్టపర్తి ఆర్డీవో రైతును నచ్చజెప్పి రోడ్డు పనులు కొనసాగే విధంగా చర్యలు తీసుకున్నారు. వెంకటరమణ అనే రైతుకు చెందిన మూడున్నర ఎకరాల భూమి వుంది. అందులోనుంచి 70సెంట్ల భూమి హైవే రోడ్డులో పడింది. తనకు పరిహారం ఇవ్వకుండా రోడ్డు వేయడమేంటని ఆరైతు అడ్డుకున్నారు. కాగా ఆభూమికి సంబంధించి వెంకటరమణ, ఆంజనేయులు మధ్య ఈ భూమి తమదంటే తమదని కోర్టులో వ్యవహారం నడుస్తోంది. దీంతో పరిహారం ఎవరికి ఇవ్వాలో అర్థం కాక ఆ డబ్బును అలాగే వుంచినట్లు ఆర్డీవో తెలిపారు. కోర్టునుంచి ఎవరు అనుకూలంగా తెచ్చుకుంటే ఆ వ్యక్తికి పరిహారం అందజేస్తామన్నారు. ఆభూమిలో గతం నుంచి ప్రస్తుతం కూడా వెంకటరమణ అనే రైతే సాగులో వున్నట్లు రెవెన్యూ అధికారులు గుర్తించారు. అయినప్పటికీ కోర్టులో వ్యవహారం కొనసాగుతుండటంతో తామేమీ చేయలేమని, కోర్టు తీర్పు





వెలువడ్డాకే ఎవరికి అనుకూలంగా తీర్పు వస్తే వారికే పరిహారం అందజేస్తామని ఆర్డీవో వివరించారు. కాగా రోడ్డు నిర్మాణ పనులను అడ్డుకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని నల్లమాడ సిఐ నరేంద్రరెడ్డి అక్కడే వుండి రోడ్డు నిర్మాణ పనులు కొనసాగేలా చర్యలు తీసుకున్నారు. ఏ ఒక్కరైతుకూ అన్యాయం చేయడం జరగదని, ప్రభుత్వం ద్వారా అందే పరిహారం సాగులో వున్న రైతుకే ఇవ్వాల్సి వున్నప్పటికీ వ్యవహారం కోర్టులో వున్నందున తాము కోర్టు తీర్పుకే ప్రాధాన్యతనివ్వాల్సి వస్తుందని ఆర్డీవో తెలిపారు. కాగా ఆ భూమి తనదైనప్పటికీ అంజినేయులు అనే వ్యక్తి తనపై కక్షతో తన భూమి కాజేయాలన్న ఉద్దేశ్యంతో ఆ భూమి తనదంటూ తప్పుడు పత్రాలతో కోర్టును ఆశ్రయించినట్లు రైతు వెంకటరమణ తెలిపారు. సాగుచేసిన పంటల్లో నష్టాలు వాటిల్లి అప్పుల పాలయ్యానని రోడ్డు నిర్మాణానికి వినియోగించుకున్న తన భూమి డబ్బైనా వస్తుందని ఆశిస్తే అధికారులు కోర్టు తీర్పుకు అనుకూలంగా వ్యవహరిస్తామని చెబుతుండటం పై రైతు వెంకటరమణ ఆవేదన వ్యక్తం చేశారు. భూమి వెంకటరమణదే అయినప్పటికీ కోర్టులో వున్నందున తామేమీ చేయలేమని అధికారులు రైతుకు నచ్చజెప్పారు. ఈకార్యక్రమంలో ఆర్డీవోతో పాటు నల్లమాడ డిప్యూటి తహశీల్దార్ మనోజ్‌కుమార్‌రెడ్డి తదితర అధికారులు వున్నారు.

# ఓం నమ:శివాయ..శంభో శంకర

## వైభవంగా ఉమామహేశ్వర ఆలయ వార్షికోత్సవం....భక్తి పారవశ్యంతో పూజలు

**నల్లమాడ, అక్టోబర్ 7 :** ఓం నమ: శివాయ హరహర మహాదేవ శంభో శంకర, దేవ దేవా ఉమా మహేశ్వరా అంటూ భక్తి పారవశ్యంతో ఆ మహాదేవున్ని స్మరిస్తూ ఉమామహేశ్వరుల ఉత్సవ విగ్రహాల ఊరేగింపు కొనసాగింది. శ్రీ సత్యసాయి జిల్లా నల్లమాడ మండల పరిధిలోని రాగానిపల్లి గ్రామంలో ఉమామహేశ్వర ఆలయ వార్షికోత్సవాన్ని గ్రామపెద్దలు, యువకులు కలసి అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయాన్ని సుందరంగా అలంకరించారు. మంగళ వారం ఉదయం నుంచే ఆలయంలో భక్తి శ్రద్ధలతో, మంత్రోచ్ఛరణలతో ఉమా మహేశ్వరులకు పూజలు నిర్వహించారు. ఆలయంలో అన్న ప్రసాదాలు భక్తాదులకు అందజేశారు. ఉమామహేశ్వరుల ఉత్సవ





విగ్రహాలను గ్రామంలో పల్లకీపై మోస్తూ ఊరేగించారు. భక్తుల భజనలు, సంకీర్తనలతో ఉమామహేశ్వరుల ఊరేగింపు కొనసాగింది. గ్రామంలోని ప్రతి ఇంటి నుంచి భక్తిపారవశ్యంతో స్వామివారికి కొబ్బరి కాయలు, హారతులు సమర్పించి పూజలు నిర్వహించారు. ఈ శుభ సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఆలయ పునర్నిర్మాణం జరిగి ఏడాది పూర్తయిన శుభ సందర్భంగా వార్షికోత్సవాన్ని నిర్వహించినట్లు గ్రామ పెద్దలు వివరించారు. చిన్నా పెద్దా తేడా లేకుండా ఈ వార్షికోత్సవ ఉత్సవంలో గ్రామ ప్రజలందరూ పాల్గొని మహాదేవుని పూజా కార్యక్రమాలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.

# అత్యంత హేయమైన ఘటన

(మొదటి పేజి (తరువాయి)

న్యాయవాది ఎంత మదమెక్కిన వాడు అయితే తప్ప ఇలాంటి ఉన్మాద చర్యకు పాల్పడడు. ఈ ఘటన దేశం యావత్తూ ఆందోళనకు గురిచేసింది. ప్రధాన న్యమూర్తిపైనే దాడికి తెగబడడం క్షమించరాని నేరం. సోమవారం అత్యున్నత న్యాయస్థానంలో, అదీ ఒక కేసు విచారణ సందర్భంగా వాదనలు జరుగుతుండగా దుండగ మనస్తత్వం నిలువెల్లా నింపుకున్న ఒక లాయర్ ఎలాంటి జంకుగొంకూ లేకుండా చీఫ్ జస్టిస్ పోడియం వైపు దూసుకెళ్లి దాడికి తెగబడటాన్ని తీవ్రంగా పరిగణించాలి. అప్రమత్తమైన భద్రతా సిబ్బంది ఆ వ్యక్తిని అదుపులోకి తీసుకొని పోలీసులకు అప్పగించక పోయివుంటే..దాడి జరిగి ఉండేది. ఈ హఠాత్పరిణామం తెలిసిన దేశ ప్రజలు ఆందోళనకు గురయ్యారు. కోర్టులో తీవ్ర గందరగోళం నెలకొనగా, ఇటువంటి బెదిరింపులు తనను ప్రభావితం చేయబోవని జస్టిస్ గవాయ్ చూపిన నిబ్బరం న్యాయవ్యవస్థపై గౌరవాన్ని, మన జ్యుడీషియరీ ధృఢత్వాన్ని ఇనుమడింపజేసింది. జస్టిస్ గవాయ్ పై దాడి ఉదంతంపై దేశ వ్యాప్తంగా నిరసనలు వ్యక్తమవుతున్నాయి. రాజ్యాంగ రక్షణను అభిలషించే ప్రతి ఒక్కరూ చీఫ్ జస్టిస్‌పై దాడిని ఖండించాల్సిందే. స్టిస్ గవాయ్ పై దాడి సాదాసీదా యాధృచ్ఛికంగా చోటు చేసుకున్నది కాదు. జస్టిస్ గవాయ్ పై దాడి రాజ్యాంగానికి, ప్రజలకు అవమానం. గవాయ్ పై దాడిని తరతమ భేదం లేకుండా పార్టీలు, సంస్థలు, వ్యక్తులు నిరసిస్తున్నారు. చీఫ్ జస్టిస్ బాధ్యతలు స్వీకరించాక మే నెలలో తొలిసారి స్వంత రాష్ట్రం ముంబరు పర్యటనకు వెళ్లినప్పుడు, అక్కడి బిజెపి ప్రభుత్వం కనీస ప్రొటోకాల్ పాటించకుండా ఘోరంగా అవమానపర్చింది. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డిజిపి, ముంబరు పోలీస్ కమిషనర్ వంటి ముఖ్య అధికారులు గవారు పర్యటనకు ఉద్దేశపూర్వకంగా దుమ్మాకొట్టారు. అనంతరం పొరపాటు జరిగిందని మహారాష్ట్ర సర్కార్ సుప్రీం కోర్టు ముందు తప్పు ఒప్పుకొని విచారం వ్యక్తం చేయాల్సి వచ్చింది. కర్తవ్య కార్యాచరణిలో వైవిధ్యభరిత భారతావనికి, రాజ్యాంగానికి తిరుగులేని రక్షణ కవచం. జస్టిస్ గవాయ్ చిత్తశుద్ధి, ఆయన ధృడచిత్తం అభినందనీయం. అయితే ఈ దాడికి కారణమైన శక్తులు ఎంతటి వారైనా శిక్షించాల్సిందే.

# చీఫ్‌జస్టిస్‌పై దాడి అమానుషం

(మొదటి పేజి (తరువాయి)

10వ షెడ్యూల్‌ని సవరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. పార్టీ మారి మంత్రులు అవుతున్నారని ఆరోపించారు. చట్టానికి అతీతంగా ఎవరూ వ్యవహరించకూడదని సూచించారు. ప్రజలకి అందించే ఉచితాలు పరిధులు దాటుతున్నాయని వివరించారు. ప్రభుత్వాలు తాహతుకు మించి అప్పులు చేస్తున్నాయని చెప్పారు. ప్రభుత్వాలు అప్పులు తెచ్చేటప్పుడు, ఎలా తీరుస్తారో ప్రణాళికలు అసెంబ్లీలో చర్చించాలని ఆయన కోరారు. చట్టసభల్లో కుటుంబ సభ్యులని దూషించడం సరికాదని వెంకయ్యనాయుడు హితవు పలికారు. అలాంటి వారిపై చట్టాన్ని ప్రయోగించి, చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థ మన దేశంలోనే ఉందని గుర్తుచేశారు. మనదేశ కీర్తిని ప్రతి ఒక్కరూ చాటాలని పిలుపునిచ్చారు. ప్రజాప్రతినిధుల క్రిమినల్ కేసులు పై రెండేళ్లలోపే విచారణ జరగాలని చెప్పారు. ప్రభుత్వాలు కోర్టుల సంఖ్యలు పెంచి, జడ్జీలని నియమించాలని కోరారు.

# ఊరూరా నారావారి నాటు

(మొదటి పేజి (తరువాయి)

కోట్ల కుంభకోణానికి తెర లేపి, ఆధారాలతో సహా అడ్డంగా దొరికిపోయినా.. ఈ ప్రభుత్వంకు చీమ కుట్టినట్లు కూడా లేదన్నారు.. ఇలాంటి ప్రభుత్వానికా మనం ఓటు వేశామని ప్రజలు భాధపడుతు, పచ్చాత్తాపపడుతున్నారని తెలిపారు.. నారావారి ఎన్ బ్రాండ్ సారాను అమ్మడం అంటే ప్రజల బలహీనత సొమ్ము చేసుకొని దెబ్బకొట్టారని ఆరోపించారు.. చంద్రబాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ తప్పు కప్పిపుచ్చుకోలేనిదని, దీనికి భవిష్యత్తులో భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని జోస్యం చెప్పారు. ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని విచారణ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి నకిలీ మద్యంతో సంబంధం లేదని తయారీదారుడు విడుదల చేసిన వీడియో చూస్తే ఇంకా అనుమానాలు బలపడుతున్నాయని అన్నారు. నిందితులను తప్పించడానికి అగ్ర నాయకత్వం కృషి చేస్తుందని వైఎస్ అవినాష్‌రెడ్డి ఆరోపించారు ..

# మద్యం మాఫియాను నడిపిందే జగన్

(మొదటి పేజి (తరువాయి)

గుర్తుచేశారు. కల్తీ మద్యంపై శాఖాపరంగా సమగ్ర విచారణ జరుగుతోందని చెప్పుకొచ్చారు. బాధ్యులైన ప్రతి ఒక్కరినీ గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే నాణ్యమైన మద్యాన్ని ప్రజలకు అందిస్తున్నామని స్పష్టం చేశారు. అత్యున్నత ప్రమాణాలతో మద్యాన్ని పరీక్షించిన తర్వాతనే ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తున్నామని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.

# ఎక్సైజ్ సిఐ హిమబిందుపై బదిలీ వేటు

**మదనపల్లి,అక్టోబరు 7 :** అన్నమయ్య జిల్లా ములకల చెరువులో నకిలీ మద్యం తయారీ ముఠా పోలీసులకు పట్టుబడిన విషయం తెలిసిందే. కల్తీ మద్యం తయారవుతున్నా పసిగట్టలేదని ములకలచెరువు ఎక్సైజ్ సీఐ హిమబిందుపై బదిలీవేటు పడింది. విజయవాడ ఎక్సైజ్ కమిషనర్ ఆఫీస్‌కు అటాచ్ చేస్తూ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. లక్కిరెడ్డిపల్లె ఎక్సైజ్ సీఐ కిశోర్ కుమార్‌కు ములకలచెరువు బాధ్యతలు అప్పగించారు. ములకలచెరువు- మదనపల్లె పాత రోడ్డులోని కనుగొండ ఆర్చి సమీపంలో ఉన్న ఓ పాత డాబాను అవాసంగా మార్చుకుని విజయవాడకు చెందిన జనార్దన్‌రావు, ఆయన అనుచరుడు రాజు నకిలీ మద్యం తయారు చేశారు. తమిళనాడు, ఒడిశా, విశాఖపట్నంలకు చెందిన పలువురితో తయారు చేయించి బెల్ట్‌షాపులకు సరఫరా చేశారు. ఈ విషయం ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లడంతో దాడులు నిర్వహించాలని కడప ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ వేంపల్లి చంద్రశేఖర్‌రెడ్డిని ఆదేశించారు.దీంతో ఆయన రాయచోటూ ఈఎస్ మధుసూదన్, సిబ్బందితో దాడులు చేసి రూ. 1.75 కోట్ల విలువైన నకిలీ మద్యంతో పాటు తయారీ సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. మరో 15 వేల ఖాళీ సీసాలు, 1,050 లీటర్ల స్పిరిట్, సరఫరాకు ఉంచిన 1,500 లీటర్ల నకిలీ మద్యం బాటిళ్లు, ఇతర సామగ్రి, మద్యాన్ని సరఫరా చేసే వాహనాన్ని సీజ్ చేసి పలువురిని అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే.



# దసరా ఆదాయం రూ 10.30 కోట్లు



**విజయవాడ,అక్టోబరు 7 :** విజయవాడ ఇంద్రకీలాద్రి దుర్గా మల్లేశ్వర ఆలయానికి రికార్డు స్థాయి హుండీ ఆదాయం వచ్చింది. దసరా నవరాత్రుల 11 రోజుల హుండీని మంగళవారం ఆలయ అధికారులు లెక్కించారు. 2025 దసరా హుండీ ఆదాయం రూ. 10.30 కోట్లు దాటింది. గత సంవత్సరం కంటే ఈ ఏడాది హుండీ ఆదాయం కోటి రూపాయలు ఎక్కువగా వచ్చింది. 2024 దసరా హుండీ నగదు రూ.9.32 కోట్లు కాగా.. 2025లో రూ.10.30 కోట్ల ఆదాయం చేరింది. రెండు రోజుల పాటు హుండీ లెక్కింపులు నిర్వహించారు ఆలయ అధికారులు. మొత్తం 106 సంచులు, 480 హుండీలు తెరచి లెక్కించారు. మొదటి రోజు హుండీ ఆదాయం రూ.3.57 కోట్లు, రెండో రోజు రూ. 6.73 కోట్ల ఆదాయం చేరింది. మొత్తం బంగారం 387 గ్రాములు, వెండి 19 కేజీలు 450 గ్రాములు వచ్చింది. పలు దేశాల నుంచి విదేశీ కరెన్సీ ఇచ్చారు. భక్తుల విరాళాలతో అమ్మవారి హుండీ ఆదాయం రికార్డు స్థాయికి చేరింది. ఈ మేరకు విజయవాడ ఇంద్రకీలాద్రి ఆలయ అధికారులు ఓ ప్రకటన విడుదల చేశారు.



వాల్మీకి జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పరిటాల సునీత

# సమాజానికి సన్మార్గాన్ని సూచించిన మహనీయుడు వాల్మీకి మహర్షి

### ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు
### వాల్మీకుల అభివృద్ధికి పార్టీ కట్టుబడి ఉంది..
### ఎమ్మెల్యే పరిటాల సునీత..

**ఆత్మకూరు, అక్టోబర్ 7:**
మానవాళికి సన్మార్గాన్ని సూచించిన గొప్ప మహనీయుడు వాల్మీకి మహర్షి అని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అనంతపురంలోని క్యాంపు కార్యాలయంలో మంగళవారం వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వాల్మీకి కులానికి చెందిన టిడిపి నాయకులు పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొన్నారు. వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ రామాయణం అనే పవిత్రమైన గ్రంథాన్ని రచించి చరిత్రలో ఎప్పటికీ వాల్మీకి మహర్షి గా నిలిచిపోయారన్నారు. ఆయన రచించిన గ్రంథం రానున్న తరాలకు కూడా ఆదర్శంగానే ఉంటుందని అభిప్రాయపడ్డారు.

వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చే అంశంపై ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. వాల్మీకులకు మొదటి నుంచి రాజకీయంగా ప్రాధాన్యత కల్పించింది తెలుగుదేశం పార్టీనేనని ఆమె స్పష్టం చేశారు.



అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు

# సుప్రీంకోర్టు జడ్జిపై బూటు విసిరిన దుండగుడిని కఠినంగా శిక్షించాలి

**గుత్తి, అక్టోబర్ 7:**
సుప్రీంకోర్టు జడ్జ్ విఆర్ గవాయీపై బూటు విసిరిన దుండగుడిని కఠినంగా శిక్షించాలని కోరుతూ మంగళవారం గుత్తి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద పలు రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు నిరసన వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్ గవాయి మీదకు సీనియర్ న్యాయవాది, సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ మెంబర్ రాకేష్ కిషోర్ తన కాలి బూటు విసిరి దాడి చేయడం విచారకరమన్నారు. సుప్రీంకోర్టు జడ్జిపై జరిగిన దాడికి నిరసనగా మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద బహుజన్ సమాజ్ పార్టీ భారతీయ కమ్యూనిస్టు పార్టీ తర్వాత మిగతా కుల సంఘాలన్నీ కలిసి నిరసన తెలియజేస్తుంది రాకేష్ కిషోర్ మీద రాకేష్ కిషోర్ పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఈ కార్యక్రమంలో గుంతకల్ నియోజకవర్గం బీఎస్పీ పార్టీ అధ్యక్షులు విజయ్, రామాంజనేయులు సిపిఐ పార్టీ నాయకులు జి రామదాసు పట్టణ కార్యదర్శి రాజు షఫీ కుల వివక్షత పోరాట సమితి నాయకులు మల్లికార్జున ఎంఆర్పిఎస్ నియోజకవర్గం నాయకులు అడవి రాముడు ధర్మాపురం నాయకులు రమేషు సిపిఐ నాయకులు వెంకట్ రాముడు పాల్గొన్నారు.



సుంకన్నను సన్మానిస్తున్న మున్సిపల్ అధికారులు సిబ్బంది

# అవార్డు గ్రహీతకు సన్మానం

**గుత్తి , అక్టోబర్ 7:**
గుత్తి మునిసిపాలిటీ నుండి జిల్లా స్థాయిలో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ గుత్తి కార్యక్రమాల ప్రగతి అవార్డులు - 2025లో మొదటి స్థానం కైవసం చేసుకున్న తపిల సుంకన్నను మంగళవారం గుత్తి మున్సిపల్ కార్యాలయం అధికారులు సిబ్బంది ఘనంగా సత్కరించారు. సందర్భాన జిల్లా జిల్లా కలెక్టర్, అనంతపురం వారి నుండి అవార్డు పొందిన స్వచ్ఛ వారియర్ తపిల సుంకన్న, పట్టణ ఆరోగ్య విభాగపు డ్రైవర్ ను మునిసిపల్ కమీషనర్ బి.జబ్బార్ మియా శానిటరీ ఇన్స్ పెక్టర్ మహబూబ్ భాషా , మేనేజర్ రాంబాబు, ఆర్.ఓ సతీష్ కమలాకర్ శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా కమీషనర్ బి.జబ్బార్ మియా గుత్తి మునిసిపాలిటీ కి అవార్డు రావడం చాలా గర్వకారణంగా ఉన్నదన్నారు. మన మునిసిపాలిటీ కి అవార్డు వరించుట%శీ% లో కృషి చేసిన ప్రతి మునిసిపల్ వర్కర్ కు, సచివాలయ సిబ్బందికి, మునిసిపల్ సిబ్బందికి, అధికారులకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ తనకు కేటాయించిన స్వచ్ఛ ఆంధ్ర విధుల మార్గదర్శలలో అత్యుత్తమ ప్రగతి కనబరచి కేంద్ర రాష్ట్ర స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న సుంకన్న కు కేకు తినిపించి అభినందనలు తెలిపారు. అనంతరం అవార్డు గ్రహీత సుంకన్న మాట్లాడుతూ " గుత్తికి వచ్చిన ఈ అవార్డు ను మునిసిపల్ కమీషనర్ బి.జబ్బార్ మియా" కు రావాల్సింది అన్నారు, కమీషనర్ గారు ప్రతిరోజు ఉదయం మా శానిటరీ ఇన్స్ పెక్టర్ గారితో కలిసి మాకు విధి నిర్వహణ లో సలహాలు సూచనలు ఇస్తూ మమ్ములను కార్మికులుగా కాకుండా శ్రేయోభిలాషులు చూసుకుంటూ పనులను సక్రమంగా నెరవేర్చే విధముగా మా వెన్నంటి ఉంటూ మన గుత్తికి అవార్డు రావుటలో వారి కృషి ఎంతో ఉందని తెలిపారు. నాకు వచ్చిన ఈ అవార్డును గుత్తి మునిసిపల్ కార్మికులకు అంకితమిస్తున్నానని నా అవార్డుకు మునిసిపాలిటీ పనులలో నాకు సహకరించి అవార్డు వచ్చేలా సహకారం అందించిన నా సహచర కార్మికులందరికి , సెక్రెటరీలకు, మునిసిపల్ సిబ్బందికి,శానిటరీ ఇన్స్ పెక్టర్ మహబూ భాష మరియు మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# గుత్తిలో ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

**గుత్తి, అక్టోబర్ 7:**
మండల పరిధిలోని గుత్తి, గుత్తి ఆర్ఎస్, తొండపాడు తదితర ప్రాంతాల్లో మంగళవారం వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. రామాయణ రచయిత ఆది కవి వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా గుత్తి వాల్మీకి సోదరుల ప్రత్యేక ఆహ్వానం మేరకు గుత్తి పట్టణం నందు కర్నూల్ రోడ్ లో నిర్వహించిన వాల్మీకి జయంతి ఉత్సవాలలో గుమ్మనూరు ఈశ్వర్ ముఖ్య అతిథిగా హాజరయ్యా రు. ఈ సందర్భంగా ఆయన వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన్ను స్మరించుకున్నారు. అనంతరం గుమ్మనూరు ఈశ్వర్ మాట్లాడుతూ వాల్మీకి మహర్షి ఎన్నో యుగాలు గుర్తుపెట్టుకోవాల్సిన ఒక మహానుభావుడు అని రామాయణాన్ని రచించి రాముడు చరిత్రను యావత్ భారతదేశానికి పరిచయం చేసిన మహోన్నతుడు వాల్మీకి మహర్షి అని ఆయన కేవలం ఒక కులానికి మాత్రమే దేవుడు కాదని అన్ని కులాలు అన్ని మతాలకు సంబంధించినటువంటి మహోన్నమతమైన వ్యక్తి మన వాల్మీకి మహర్షి అని ఆయన చరిత్ర కొన్ని యుగాలు నిలిచి ఉంటుందని ఈ సందర్భంగా గుమ్మనూరు ఈశ్వర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గుత్తి పట్టణం మరియు గుత్తి మండల వాల్మీకి సోదరులు పాటుపరుగురు తెలుగుదేశం పార్టీ నాయకులు కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అందులో భాగంగానే గుత్తి మండల పరిధిలోని తొండపాడు గ్రామంలో వాల్మీకి జయంతి సందర్భంగా జరిగిన కబాడీ పోటీలలో గెలుపొందిన వారికి గుమ్మడి ఈశ్వర్ బహుమతులను ప్రధానం చేశారు. అంతకు ముందు ఆయనకు గ్రామానికి చెందిన టిడిపి నాయకులు వాల్మీకి సోదరులు డబ్బులు మేళతాళాలతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చిన్న రెడ్డి యాదవ్ లక్ష్మీరంగయ్య మార్కెట్ చైర్మన్ ప్రతాప్ చికెన్ సీనా వాల్మీకి సంఘం జిల్లా నాయకులు కృష్ణయ్య ప్రభాకర్ తో పాటు పలువురు వాల్మీకి సంఘం నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



వాల్మీకి జయంతోత్సవాల్లో పాల్గొన్న గుత్తి మండల టిడిపి ఇన్చార్జి గుమ్మనూరు ఈశ్వర్, పార్టీ నాయకులు





వాల్మీకి జయంతోత్సవాల్లో పాల్గొన్న గుత్తి మండల టిడిపి ఇన్చార్జి గుమ్మనూరు ఈశ్వర్, తెలుగుదేశం పార్టీ నాయకులు

# సమస్యల పరిష్కారానికి వాల్మీకులంతా సంఘటితం కావాలి

### ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి ..

**పామిడి అక్టోబర్ 7:**
వాల్మీకుల సంక్షేమం, వారిని ఎస్టీల్లో చేర్చాలన్న డిమాండ్ ఇప్పటికీ అలానే ఉందని, సమస్యల పరిస్కారానికి వాల్మీకులంతా సంఘటితం కావాలని ఆసంఘం అద్యక్షులు ఈశ్వరయ్య పిలుపునిచ్చారు. వాల్మీకి మహర్షి జయంతిని మంగళవారం వాల్మీకి సోదరులు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వాసుపత్రి ఎదురుగా ఉన్నటువంటి వాల్మీకి మహర్షి విగ్రహానికి గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తనయుడు టిడిపి ఇంచార్జ గుమ్మనూరు ఈశ్వర్, ఏడిసిసి బ్యాంక్ మాజీ చైర్మెన్ పామిడి వీరాంజనేయులు పూలమాలలతో నివాళులు ఆర్పించారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించిన ట్రాక్టరుపై వాల్మీకి మహర్షి చిత్రపటాన్ని పురవీధుల్లో ఊరేగించారు. ఈకార్యక్రమంలో పి.కొత్తపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్ బొల్లు శ్రీనివాసరెడ్డి, టిడిపి క్లష్టర్ ఇంచార్జ జింకల సంజీవకుమార్, నాయకులు ముసలిరెడ్డి, బొమ్మా మోహన్, పాళ్య%శీ% శేఖర్, సుంకప్ప, కరూరు శివశంకర్, వడ్డే ఆనంద్, నిరంజన్, ఓబుళాపురం వెంకటేష్, అప్పన్నగారి కుమార్, పసుల శ్రీరాములు, వాల్మీకి సంఘం నాయకులు బోయ శంకర్, రామచంద్ర, పసుల ఎల్లప్ప, వెంకటరాముడు, నిమ్మకాయల నాగరాజు, ఎర్రగుడి సుధాకర్, శ్రీనివాసులు, వాల్మీకి సోదరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.



వాల్మీకి సోదరులతో టిడిపి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్



వాల్మీకి మహర్షి విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న పామిడి వీరాంజనేయులు

# ఘనంగా మహర్షి వాల్మీకి జయంతి

**యాడికి, అక్టోబర్ 7 :**
తాడిపత్రి ఎల్లనూరు రోడ్డు వాల్మీకి సర్కిల్‌లో మంగళవారం వాల్మీకి మహర్షికి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి. తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి ఆదేశాల మేరకు జరిగిన ఈ వేడుకలకు పెద్దపప్పూరు మండలం చాగల్లు వాల్మీకి సేవాదళ్ పార్లమెంట్ అధ్యక్షుడు బుల్లెట్ లింగమయ్య ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా జిల్లా ఎమ్మార్పీఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ టి ఆదినారాయణ మాదిగ, పెద్దపప్పూరు మండల సిపిఐ కార్యదర్శి చింతా పురుషోత్తం, వ్యవసాయ కార్మిక సంఘం తాలూకా అధ్యక్షుడు నారాయణరెడ్డి హాజరయ్యారు. చాగల్లు గ్రామం నుండి దాదాపు 15 వాహనాల్లో 100 మంది వాల్మీకి సంఘం కార్యకర్తలు, ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు, చేనేత కార్మికులు ర్యాలీగా వచ్చారు. పెద్దపప్పూరు మండల కేంద్రంలోకి ర్యాలీ నిర్వహించి వాల్మీకుల ఐక్యత చాటారు. ఎంపీడీవో ఆఫీసు నుండి అంబేద్కర్ సర్కిల్ ,ఆర్టీసీ బస్టాండ్, పోలీస్ స్టేషన్ , పెట్రోల్ బంక్ వరకు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించి అక్కడనుండి తాడిపత్రి చేరుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ టి.ఆదినారాయణ మాదిగ మాట్లాడుతూ ఆదికవి వాల్మీకి అందరికీ దేవుడ అన్నారు. రామాయణాన్ని రచించిన మహానుభావుడు ఆదికవి అని కొనియాడారు. వాల్మీకి మహర్షి సంఘం పార్లమెంటు అధ్యక్షుడు బుల్లెట్ లింగమయ్య మాట్లాడుతూ వాల్మీకి మహర్షి రామాయణాన్ని రచించి భార్యాభర్తలు ఎలా ఉండాలి అన్నదమ్ములు ఎలా ఉండాలో చాటారన్నారు. సిపిఐ పెద్దపప్పూరు మండల కార్యదర్శి చింతా పురుషోత్తం మాట్లాడుతూ భార్యాభర్తల బంధాలు, విలువల గురించి వివరించారన్నారు. ప్రతి సంవత్సరం చేనేత కార్మికులతో కలిసి జయంతి కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బోడయ్యపల్లి ఆది, తాడిపత్రి చిన్న పెద్దపప్పూరు పుల్లయ్య, ఎమ్మార్పీఎస్ చలపతి, మల్లికార్జున, నాగరాజు, చంద్ర, హరి, గంగరాజు, చిన్న రామకృష్ణ, నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.




ర్యాలీగా వస్తున్న పెద్దపప్పూరు మండలం వాల్మీక సంఘం నాయకులు





తాడిపత్రిలో జరిగిన వాల్మీకి జయంతి వేడుకల్లో పూలమాల వేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు ఆదినారాయణ, సిపిఐ నాయకులు.



8వ వార్డు సచివాలయాన్ని తనిఖీ చేస్తున్న మున్సిపల్ కమిషనర్ జబ్బర్ మియా

# 8వ వార్డు సచివాలయం తనిఖీ
### మున్సిపల్ కమిషనర్ జబ్బర్ మియా..

**గుత్తి, అక్టోబర్ 7:**
గుత్తి మున్సిపాలిటీ పరిధిలోని ఎనిమిదవ వార్డులో గల సచివాలయాన్ని మంగళవారం గుత్తి మున్సిపల్ కమిషనర్ జబ్బర్ మియా ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన సచివాలయంలోనే రికార్డులను తనిఖీ చేసి సిబ్బంది హాజరు రిజిస్టర్లను పరిశీలించారు. సచివాలయానికి వచ్చే ప్రజల సమస్యల పరిష్కారంలో సిబ్బంది సానుకూల దృక్పథంతో వ్యవహరించాలని సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించి మున్సిపాలిటీలో అభివృద్ధికి సహకరించాలని ఆయన వారికి సూచించారు. విధులకు హాజరవుతున్న సచివాలయ సిబ్బంది ప్రభుత్వం నిబంధనలకు విరుద్ధంగా సమయం పాలన పాటించడంతోపాటు రికార్డులను పక్కగా నిర్వహించాలన్నారు. విధుల నిర్వహణ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించే సిబ్బంది పట్ల కఠినంగా వ్యవహరిస్తామని ఆయన ఈ సందర్భంగా వారికి హెచ్చరించారు.



సీహెచ్సీ పారిశుద్ధ్య కార్మికులను సన్మానిస్తున్న చిలకల రాజగోపాల్

# కలిసికట్టుగా ముందుకెళ్తే విజయం సొంతం
### సీహెచ్సీ పారిశుద్ధ్య కార్మికులకు ఘనసన్మానం

**పామిడి, అక్టోబర్ 7:**
విధినిర్వహణలో కలిసికట్టుగా ముందుకెళ్తే విజయం సొంతం అవుతుందని సీహెచ్సీ పారిశుద్ధ్య కార్మికులు స్వచ్ఛ అవార్డును సాధించటమే అందుకు నిదర్శనం అని అభివృద్ధి కమిటీ సభ్యులు చిలకల రాజగోపాల్ పేర్కొన్నారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికులు స్వచ్ఛ అవార్డు సాధించటంతో మంగళవారం అభివృద్ధి కమిటీ సభ్యులు చిలకల రాజగోపాల్ వారిని ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సీహెచ్సీ అభివృద్ధి కమిటీ చైర్మెన్ గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, టిడిపి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ సహకారంతో మరింత అభివృద్ధి సాగిస్తామని వెల్లడించారు. ఈకార్యక్రమంలో ప్రభుత్వ వైద్యులు డాక్టర్ శివకార్తీక్ రెడ్డి, డాక్టర్ కమలాదర్, డాక్టర్ శివజ్యోతి, స్టాఫ్ నర్సులు, పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న పెన్షనర్లు

# ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు

**గుత్తి, అక్టోబర్ 7:**
గుత్తి పట్టణంలోని ప్రభుత్వ పెన్షనర్ల భవనంలో మంగళవారం వాల్మీకి మహర్షి జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా వాల్మీకి మహర్షి చిత్రపటానికి అసోసియేట్ ప్రెసిడెంట్ స్వర్ణాంబ, కోశాధికారి జెన్నే కుల్లాయిబాబు పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ వాల్మీకి మహర్షి సంస్కృత సాహిత్యం లో పేరెన్నిక గల కవి,ఈయన రామాయణాన్ని వ్రాశారు. ఈయన్ని సంస్కృత భాషగా ఆదికవిగా గుర్తిస్తారు. కొందరు ఆయన ను ప్రాచీన భారత దేశంలో గంగానది ఒడ్డున జన్మించారని ,మరి కొందరు కర్ణాటక లో వాల్మీకి పురం ఆయన జన్మ స్థలంగా భావిస్తారు. ఆయన అసలు పేరు రత్నాకరుడు అని,తపస్సు చేసి న తరువాత పుట్ట నుండి వెలుపలికి వచ్చినందుకు వాల్మీకి గా మారారని జెన్నే కుల్లాయిబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెన్షన ర్స్ అసోసియేట్ ప్రెసిడెంట్ స్వర్ణాంబ, సెక్రెటరీ రామ్ మోహన్,కోశాధికారి జెన్నే కుల్లాయిబాబు, షైక్షా వలి,నారాయణరెడ్డి, గోవిందప్ప, వెంకటేష్, లక్ష్మి నారాయణ రెడ్డి, స్వామి దాస్,నారాయణ రెడ్డి శామ్యూల్, నరసింహులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్యే పరిటాల సునీత

**అనంతపురం రూరల్, అక్టోబర్ 7:**
రాప్తాడు నియోజకవర్గంలోని సమస్యలను ఎమ్మెల్యే పరిటాల సునీత అనంతపురం జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ దృష్టికి తీసుకెళ్లారు. ఇటీవల కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన ఆనంద్ ఐఏఎస్ తో ఆమె మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. కలెక్టరేట్ లోని ఆయన ఛాంబర్ లో కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు.



రైతు భార్యకు చెక్కు అందిస్తున్న దృశ్యం

## రైతు భార్యకు రూ.4.30 లక్షల చెక్కు అందజేత

**ముదిగుబ్బ, అక్టోబర్ 7 :**
రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన రైతు భార్యకు స్థానిక కెనరా బ్యాంకు, బజాజ్ అలియాన్ అధికారులు రూ.4.30 లక్షల చెక్కును మంగళవారం అందజేశారు. ముదిగుబ్బ మండలంలోని నాగలగుబ్బలకు చెందిన శుద్ధ కిష్టప్ప వ్యవసాయ పొలంకు వెళ్లి తన ద్విచక్ర వాహనంలో ఇంటికి వస్తూ అదుపుతప్పి కింద పడ్డాడు. తీవ్ర గాయాలవ్వడంతో బత్తలపల్లికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ నెల క్రితం మృతి చెందాడు. అయితే రైతు కిష్టప్ప కెనరా బ్యాంకులో పంట రుణం పొందినప్పుడు బజాజ్ అలియాన్ బీమాకు రూ.400 చెల్లించాడు. దీంతో ఆ బీమా రూ.4.30 లక్షలు భార్యకు మంజూరు అయింది. అందుకు సంబంధించి కెనరా బ్యాంక్ మేనేజర్ లక్ష్మీనరసింహుడు, ఫీల్డ్ ఆఫీసర్ భాస్కర్ రెడ్డి, బీమా అధికారి నాగరాజు మృతిచెందిన రైతు కిష్టప్ప భార్య అనసూయమ్మకు చెక్కును అందజేశారు. ఈ బీమాను పంట రుణం ఉన్న రైతులు సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు.



వినతిపత్రం ఇస్తున్న ఆశావర్కర్లు

## ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

*మండల వైద్యాధికారికి వినతి పత్రం..*
*సిఐటియు నాయకులు..*

**తనకల్లు, అక్టోబర్ 7:**
తనకల్లు ప్రభుత్వ వైద్యశాలలో మంగళవారం ఆశ వర్కర్ల సమస్యల పరిష్కారం కోరుతూ ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు సిఐటియు నాయకులు ఆధ్వర్యంలో మండల వైద్యశాఖ అధికారికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశా వర్కర్ల వేతనాలను పెంచాలని, పని భారం తగ్గించాలని, ఆశా వర్కర్లకు అన్ని రకాల సెలవులను మంజూరు చేయాలని, దహన సంస్కారాలకు 20వేలు రూపాయలు చెల్లించాలని, 5జి సిమ్ కార్డు తో మొబైల్ లు అందించాలని, నాణ్యమైన యూనిఫామ్ అందించాలని, టీఏ,డీఏలు చెల్లించాలని, ఏ.ఎన్.ఎం. జి.ఎన్.ఎంలుగా . శిక్షణ పొందిన ఆశా కార్యకర్తలకు శాశ్వత ఉద్యోగం కల్పించాలని, రికార్డులను, పని భారం తగ్గించాలని కోరుతూ ఆశ వర్కర్స్ యూనియన్ తో పాటు సిఐటియు నాయకుల ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కౌన్సిల్ సభ్యులు ఒంటెద్దు వేమన్న, లక్ష్మీదేవి లతో పాటు , తదితరులు పాల్గొన్నారు.



## రేపటి నుండి బ్యాంకు సేవలు బంద్

*ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు నల్లమాడ శాఖ మేనేజర్ శరత్..*

**నల్లమాడ, అక్టోబర్ 7:**
ఆంధ్రప్రదేశ్లోని ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకుల విలీనం సందర్భంగా చేపట్టిన సాంకేతిక మార్పులు చేరుకున్న కారణంగా బ్యాంకు సేవలను బందు చేస్తున్నట్టు నల్లమాడ శాఖ ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ శరత్ తెలిపారు. ఈనెల తొమ్మిదవ తేదీ నుండి 13వ తేదీ వరకు బ్యాంకులో ఎటువంటి లావాదేవీలు జరిపేందుకు అవకాశం ఉండదన్నారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ లోని గ్రామీణ బ్యాంకుల విలీన సందర్భంగా కోర్ బ్యాంకింగ్ సొల్యూషన్స్ అనుసంధానంలో భాగంగా జరిగే సాంకేతిక ప్రక్రియ కారణంగా ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు శాఖలలో సేవలు నిలిపివేస్తున్నట్టు ఆయన తెలిపారు. బ్యాంకు ఖాతాదారులకు కలిగే అసౌకర్యానికి తాము చింతిస్తున్నామన్నారు. 9వ తేదీ నుంచి 13వ తేదీ వరకు జరిగే ఈ అంతరాయానికి తగ్గట్టుగా ఆర్థిక లావాదేవీల ప్రణాళికలను రూపొందించుకోవాల్సిందిగా ఖాతాదారులకు తెలియజేస్తున్నామని బ్యాంక్ మేనేజర్ వివరించారు..

# భారీ కిక్కిస్తున్న కల్తీ మద్యం!


**అధికారుల అండదండలతో ఊరూరా బెల్టుషాపులు..**
**అధికారులకు మామూళ్ల ఒత్తిళ్ల సంకెళ్లు..**
**యథేచ్ఛగా కల్తీ మద్యం అమ్మకాలు..**
**కావాల్సిన బ్రాండ్లు ఉండవంటూ మద్యం ప్రియుల్లో నిరాశ..**



**నల్లమాడ, అక్టోబర్ 7:**
కల్తీమద్యం మందుబాబులకు దిమ్మతిరిగేలా కిక్కిస్తోంది. ఓ వైపు ఎక్కడా బెల్టుషాపులు నిర్వహించకూడదన్న నిబంధనలు ప్రభుత్వం చెబుతూ మరో వైపు సంబంధిత శాఖ అధికారుల అండదండలతోనే ఊరూరా బెల్టుషాపులు వెలుస్తున్నాయి. దీంతో మూడు ఫుల్‌బాటిళ్లు, ఆరు బీర్లు అన్న చందంగా బెల్టుషాపుల కిక్కు రోజురోజుకీ అధికమవుతోంది. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం నిర్దేశించిన మద్యం షాపుల ద్వారా , బార్లలో మాత్రమే మద్యం అమ్మకాలు కొనసాగాల్సి వుంది. ఎక్కడ కూడా బెల్లుషాపుల ద్వారా అమ్మకాలు కొనసాగించడం, కల్తీ మద్యం అమ్మడం చట్టరిత్యా నేరం అయినప్పటికీ మద్యం అమ్మకందారులు అధికారులకు మామూళ్లు ఇచ్చుకుంటూ బెల్టుషాపుల నిర్వహణ, కల్తీ మద్యం అమ్మకాలు జోరుగా కొనసాగిస్తున్నారు. మరికొన్ని మద్యం షాపుల్లో అయితే ఎమ్మార్పీ ధరలకంటే ఎక్కువ ధరలకే అమ్మకాలు కొనసాగిస్తున్నప్పటికీ ఎక్సైజ్ శాఖ అధికారులకు మామళ్లు అందుతుండటంతో వారు పట్టించుకోవడం లేదన్న ఆరోపణలున్నాయి. మరీముఖ్యంగా ఏ మద్యం షాపుకి వెళ్లినా అడిగనబ్రాండ్లు వుండవుగానీ వారిచ్చిన బ్రాండ్ మద్యాన్నే తీసుకుంఊట చాలామంది మద్యం ప్రియులు నిరాశతో కిక్కులోకి మునుగుతున్నారు..గత వైసీపీ ప్రభుత్వంలో జగన్‌మోహన్‌రెడ్డి భారీ ఎత్తున పనికిమాలిన బ్రాండ్లను మార్కెట్‌లోకి తెచ్చి ప్రజారోగ్యం తో ఆడుకుంటున్నారని అప్పట్లో టీడీపీ నాయకులు తీవ్రంగా విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే మంచి బ్రాండ్లను మార్కెట్‌లోకి తీసుకువస్తామని చెప్పడంతో మద్యం ప్రియులు కాస్త ఊరట చెందారు. అయితే టీడీపీ అధికారంలోకి వచ్చాక గతంలో వున్న బ్రాండ్ల అమ్మకాలే కొనసాగుతున్నాయి. దీనికి తోడు ప్రతి మద్యం షాపులోనూ కల్తీలు అధికమయ్యాయంటూ మద్యం ప్రియులు లబోదిబోమంటున్నారు. మంచి బ్రాండ్లతో కూడిన మద్యం మార్కెట్‌లో అందుబాటులో వున్నప్పటికీ మద్యం షాపుల యజమానులు ఆదాయం తక్కువ వస్తుందన్న నెపంతో ఎక్కువ ఆదాయానికి అవకాశం వున్న పనికిమాలిన కల్తీ బ్రాండ్ల అమ్మకాలే చేస్తూ మద్యం ప్రియుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని చెప్పుకోవచ్చు. గతంలో వైసీపీ ప్రభుత్వం తాము అధికారంలోకి వచ్చిన వెంటనే మద్యనిషేదం అమలు చేస్తామని చెప్పారు. వారు అప్పట్లో అధికారంలోకి వచ్చాక మద్యం అమ్మకాలతోనే ఆదాయాన్ని సమకూర్చుకుంది. అదేవిధంగా రాష్ట్రంలో అత్యధిక ఆదాయాన్ని తెచ్చే వనరుగా మారిన మద్యం అమ్మకాల్లో నాణ్యతతో కూడిన బ్రాండ్లు కొన్ని చూపిస్తూ అత్యధిక శాతం ఆరోగ్యానికి హానికలిగించే బ్రాండ్ల అమ్మకాలనే జోరుగా కొనసాగిస్తున్నారన్న విమర్శలు కూటమి ప్రభుత్వంపై లేకపోలేదు. గత వైసీపీ హయాంలో పార్టీ కార్యకర్తలకు, లీడర్లకు మద్యం ద్వారా ఆదాయం వచ్చే అవకాశం లేకుండా అప్పట్లో ప్రభుత్వమే మద్యం అమ్మకాలను కొనసాగించింది. అయితే మద్యం ద్వారా వచ్చే ఆదాయాన్ని దృష్టిలో పెట్టుకుని పార్టీకి సంబంధించిన లిక్కర్ డాన్‌లకు అనుకూలంగా కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తోందన్న ఆరోపణలున్నాయి. మద్యం షాపుల నిర్వహణే ప్రధాన ఆదాయమార్గం అనుకునే దుకాణాదారులు, రాజకీయనాయకులు అవకాశం వున్నప్పుడే సంపాదించుకోవాలన్న నెపంతో కల్తీలకు ఊతమిస్తున్నారన్న విమర్శలున్నాయి. పేరుకు మాత్రమే ప్రభుత్వ నిబంధనలు అని చెప్తూ వాటికి వ్యతిరేకంగా కల్తీ మద్యం అమ్మకాలు, బెల్టుషాపుల నిర్వహణ జోరుగా కొనసాగుతున్నప్పటికీ పట్టించుకునే నాథులే కరువయ్యారు. ఏదేమైనా ఎన్నికలకు ముందు చంద్రబాబునాయుడు మద్యం అమ్మకాల్లో కచ్చితంగా చట్టపరంగా నిబంధనలు పాటిస్తూ నాణ్యమైన మద్యం అమ్మకాలు కొనసాగిస్తామన్నారు. బెల్టుషాపులను ప్రోత్సహించమన్నారు. అయితే మద్యం షాపుల నిర్వాహకులు ఒక్కో బెల్టుషాపుకు సుమారు రూ లక్ష నుండి వ్యాపారాన్ని బట్టి రూ 2.5లక్షల వరకు వసూళ్లు చేస్తూ ఊరూరా బెల్టుషాపుల నిర్వహణ కొనసాగిస్తుండటం గమనార్హం. రాజకీయ నాయకుల వత్తిళ్లు, మద్యం షాపుల నుంచి అందే మామూళ్లతో సంబంధిత శాఖ అధికారులు అక్కడక్కడ చిన్నచిన్న కేసులు నమోదు చేస్తూ కాలం వెళ్లబుచ్చుతున్నారన్న విమర్శలున్నాయి. సంబంధిత శాఖ అధికారులు ఏమీ చేయడం లేదన్న అపవాదును తుడుచుకునేందుకు అప్పుడప్పుడు కర్నాటక మద్యం అమ్మకాలను కొనసాగించేవారిని పట్టుకుని కేసులు నమోదు చేస్తుంటారని ఆశాఖలోని అధికారులే చెప్తుండటం గమనార్హం. ఏదేమైనా గత వైసీపీ ప్రభుత్వంలో.. ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో కూడా కల్తీ మద్యం, పనికిమాలిన బ్రాండ్ల మద్యం అమ్మకాలతో మందుబాబుల జీవితాలకే చిల్లుపడుతోందని చెప్పుకోవచ్చు.

# వాల్మీకి జయంతి జీవో వెనుక ఎస్టీ హోదాపై రాజకీయ మాయాజాలం!

**ఐక్యత లోపంతో నెరవేరని 60 సంవత్సరాల కల..**
**ఎస్టీ హోదా కల ఎప్పుడు నెరవేరేనో..**



ఆదికవి వాల్మీకి మహర్షి

**బత్తలపల్లి, అక్టోబర్ 7:**
వాల్మీకి సోదరులు మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా మహర్షి వాల్మీకి జయంతిని వైభవంగా జరుపుకుంటున్నారు. రాష్ట్రంలో 50 లక్షల మంది వాల్మీకి బోయలు 60 సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న తమ ఎస్టీ సాధన హక్కు కోసం గట్టిగా పోరాడాల్సిన చారిత్రక అవసరాన్ని వాల్మీకి సోదరులు గట్టిగా నొక్కి చెబుతున్నారు. ప్రభుత్వం వాల్మీకి జయంతికి జీవో జారీ చేయడం పట్ల సంతోషం వ్యక్తమవుతున్నప్పటికీ, దీనిని కేవలం రాజకీయ లబ్ధి కోసమే ఇచ్చారనే విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. కేవలం ఒక జీవోతో సంతృప్తి పరిచేందుకు పాలకపక్షాలు ప్రయత్నిస్తున్నాయని వాల్మీకి వర్గం భావిస్తోంది. వాల్మీకి సోదరులపై నిజమైన చిత్తశుద్ధి ఉంటే, 60 సంవత్సరాలుగా వారు ఎదురుచూస్తున్న ఎస్టీ హోదా సాధనకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తి స్థాయిలో వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలోకి చేర్చి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని వాల్మీకి నాయకులు డిమాండ్ చేస్తున్నారు. వారికి జయంతి రోజు తాత్కాలిక ఊరట కాదు, "ఎస్టీ హోదానే నిజమైన పండుగ రోజు" అని స్పష్టం చేస్తున్నారు.ఓట్ల కోసం విభజన రాజకీయాలు వాల్మీకి బోయలను ఓటు బ్యాంక్‌ను రాజకీయ స్వలాభం కోసం ఉపయోగించుకుంటూ, అధికారంలోకి వచ్చిన తర్వాత తమ డిమాండ్‌లను విస్మరించారని రాజకీయ పార్టీలపై ప్రధాన ఆరోపణ. గద్దెనెక్కిన ప్రభుత్వాలు ఎప్పుడూ జిల్లాల వారీగా వాల్మీకులను విభజించి, వారి ఐక్యతను దెబ్బతీసే ప్రయత్నం చేస్తున్నాయని ఆవేదన చెందుతున్నారు. ముఖ్యంగా, వివిధ జిల్లాల్లో వివిధ పేర్లతో ఉన్న వాల్మీకి ఉప కులాలను ఏకం చేయకుండా, రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటున్నారని వాల్మీకి సంఘాల నాయకులు వాపోతున్నారు.

***60 సంవత్సరాలుగా ఎస్టీ సాధన కోసం పోరాటం..***

వాల్మీకి వర్గం ఎన్నో ఏళ్లుగా తాము గిరిజనులు కన్నా సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడి ఉన్నామని, అందువల్ల తమకు ఎస్టీ హోదా ఇవ్వాలని పోరాడుతోంది. ఇప్పటికీ రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో వాల్మీకులు కనీస వసతులు, విద్య, ఉపాధి అవకాశాలు లేక తీవ్ర అన్యాయానికి గురవుతున్నారు. తమ వైఖరిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వినకుండా మాటలతో మభ్యపెడుతూ కేవలం ఓటు రాజకీయాలకే పరిమితం అవుతున్నాయని వాల్మీకి నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమ కల నెరవేరేంత వరకు తమ ఉద్యమం ఆగదని, ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాడుతూనే ఉంటామని వారు స్పష్టం చేస్తున్నారు.

***ఏకత లేని పోరాటం.. ఎస్టీ కల కలగానే మిగులుతుందా..***

రాష్ట్రంలోని వాల్మీకి సోదరులు ఎదుర్కొంటున్న అతిపెద్ద సవాలు తమ అంతర్గత ఐక్యత లోపించడం. తమ సమస్యలపై పోరాడాల్సిన సమయంలో, ఈ జీవోల ఆనందం వెనుక దాగి ఉన్న రాజకీయ మాయాజాలాన్ని గుర్తించకుండా, వాల్మీకి జాతి నేటికీ రాజకీయ నాయకుల అడుగులకు మడుగులొత్తుతూ ఉండటం విచారకరం. "మేము ఒక పార్టీకి చెందినవారం, మీరు మరొక పార్టీకి చెందినవారు" అనే విభజన రేఖలతో విడిపోయి ఉండటం వల్ల జాతి ప్రయోజనం కంటే రాజకీయ స్వలాభానికి మద్దతుగా నిలుస్తున్నారు.ఈ కొనసాగుతున్న విభజన ధోరణి కారణంగా, 60 సంవత్సరాల నుంచి వారు కలలు కంటున్న ఎస్టీ హోదా సాధన అనే ముఖ్య లక్ష్యం కేవలం ఒక కలగానే మిగిలిపోయే ప్రమాదం ఉందని మేధావులు, ఉద్యమకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాల్మీకి బోయల భావితరాలకు బంగారు భవిష్యత్తు ఇవ్వాలంటే,ఎస్టీ హోదా సాధన ఉద్యమం విజయవంతం కావాలంటే, వాల్మీకి జాతి ముందుగా రాజకీయాలకు అతీతంగా ఏకతాటిపైకి వచ్చి, తమ హక్కుల కోసం ఒకే గొంతుకతో పోరాడాల్సిన చారిత్రక అవసరం ఉంది. లేకపోతే, పాలకపక్షాలు ఇచ్చే తాత్కాలిక ఊరటలకు సంతృప్తి చెంది, తమ భవిష్యత్తును వారే పణంగా పెట్టిన వారవుతారు.



హిందూపురంలో నిరసన వ్యక్తం చేస్తున్న న్యాయవాదులు

## న్యాయవాదుల విధుల బహిష్కరణ

*భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్.గవాయ్‌పై దాడిని ఖండించిన న్యాయవాదులు ..*

**హిందూపురం, అక్టోబర్ 7:**
భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్.గవాయ్‌పై దాడిని హిందూపురం న్యాయవాదుల సంఘం మూకుమ్మడిగా ఖండించింది. బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు వన్నేరువప్ప, రామచంద్రప్పల ఆధ్వర్యంలో ప్రధాన న్యాయమూర్తి పై దాడిని నిరసిస్తూ మంగళవారం విధులను బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజలందరూ దేవాలయంగా భావించే న్యాయస్థానంలో ప్రధాన న్యాయమూర్తి పైనే దాడికి పాల్పడడం సమంజసం కాదన్నారు. కేసులకు సంబంధించి విషయాలను న్యాయస్థానాల ద్వారా తేల్చుకోవాలే తప్ప భౌతిక దాడులకు తావు లేదన్నారు. భవిష్యత్తులో ఇలాంటి పరిణామాలు ఎదురుగా కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు రామచంద్రారెడ్డి, నాగరాజు రెడ్డి, రఘునాథ్ రెడ్డి, నాగప్ప, రామిరెడ్డి, హిదయతుల్లా ఖాన్, గోపాలకృష్ణ, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



వాల్మీకి జయంతి నిర్వహిస్తున్న దృశ్యం

## ఘనంగా మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు

*వాల్మీకి బోయలను ఎస్టీలుగా గుర్తించాలి..*
*రాష్ట్ర వాల్మీకి సేవా సంఘం సభ్యులు..*

**తనకల్లు, అక్టోబర్ 7:**
తనకల్లు మండల పరిధిలోని కొక్కంటి క్రాస్ అంబెద్కర్ సర్కిల్‌లో రామాయణం అందించిన యుగపురుషుడు, మహర్షి వాల్మీకి జయంతి వేడుకను రాష్ట్ర వాల్మీకి సేవా సంఘం జిల్లా అధ్యక్షులు మల్లెం అశోక్ అధ్యక్షతన సెక్రెటరీ విజయ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు అశోక్ మాట్లాడుతూ కుటుంబ బంధవ్యాలు రాజనీతి గురించి రామాయణంలో చాలా చక్కగా మహర్షి వాల్మీకి వివరించారని ఆ గ్రంథం నేటి ప్రపంచానికి ఎంతో మార్గదర్శికంగా ఉందని వాల్మీకులే కాక అన్ని వర్గాల వారు రామాయణ పఠనం చేసి వాటిని ఆచరించుకుని జీవితాల్లో వెలుగులు నింపుకోవాలన్నారు.ఎన్నో సంవత్సరాలుగా వాల్మీకి బోయలు తమ ఎస్టీ రిజర్వేషన్ కోల్పోయి వారు అభివృద్ధికి నోచుకోలేదని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేరుస్తామని కళ్ళబుల్లి మాటలు చెప్పి పబ్బం గడుపుతున్నారన్నారు. ఇప్పటికైనా ఇచ్చిన హామీని నెరవేర్చాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తూ వాల్మీకులు అందరూ మన హక్కుల కోసం ఉద్యమ బాట పట్టాలి అని పక్క రాష్ట్రం కర్ణాటక లో వాల్మీకులు ఎస్టీ లు ఆంధ్రప్రదేశ్ లో కొన్ని జిల్లాలలో ఎస్టీలుగా కొన్ని జిల్లాలలో బీసీ లుగా ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్లో వాల్మీకి బోయల విషయంలో రాజ్యాంగం అమలు కాలేదని రాజ్యాంగ హక్కులను పరిరక్షించాలని కోరారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరచి వాల్మీకి బోయాలను ఎస్టీ లుగా వర్గీకరణ చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘ నాయకులు శంకర , రమణ, మధు,జనసేన మండల కన్వీనర్ కె.వి రమణ,ఎంపీటీసీ అమర్ కార్తికేయ, ఎంపీటీసీ రమణ. పులి మహేష్, బాలాజీ, ఆంజనేయులు, కిష్టప్ప లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## దంపెట్ల పంచాయతీలో వీధిలైట్ల ఏర్పాటు

*సర్పంచ్ చల్లా కరుణాకర్నాయుడు చొరవ..*



దంపెట్లలో వీధిలైట్లు వేయిస్తున్న సర్పంచ్ చల్లా కరుణాకర్ నాయుడు

**బత్తలపల్లి, అక్టోబర్ 7 :**
బత్తలపల్లి మండలంలోని దంపెట్ల పంచాయతీ పరిధిలోని గ్రామాలలో ప్రజల సౌకర్యార్థం సర్పంచ్ చల్లా కరుణాకర్ నాయుడు వీధిలైట్లు ఏర్పాటు చేయించారు. గ్రామాలలో రాత్రి వేళల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు సర్పంచ్ దృష్టికి రావడంతో ఆయన వెంటనే చర్యలు చేపట్టారు. పంచాయతీలో నిధులు అందుబాటులో లేనప్పటికీ, సర్పంచ్ తన సొంత ఖర్చుతో లైట్ల ఏర్పాటుకు పూనుకున్నారు. ఈ మేరకు, పంచాయతీలో నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్ స్థంభాలకు వీధిలైట్లను బిగించారు. అలాగే, పాడుబడిన లైట్ల స్థానంలో కొత్త వాటిని ఏర్పాటు చేశారు. సర్పంచ్ తీసుకున్న ఈ నిర్ణయం పట్ల పంచాయతీ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రభుత్వం స్పందించకుంటే ప్రత్యక్ష పోరుబాట : ఫ్యాప్టో

## చలో విజయవాడ విజయవంతం ..

**నంబులపూలకుంట, అక్టోబర్ 7:**
ఉద్యోగ ,ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలపై తక్షణం ప్రభుత్వం స్పందించకుంటే ప్రత్యక్ష పోరుబాటకు సిద్ధమవుతామని ఫ్యాప్టో జిల్లా అధ్యక్షులు గజ్జల హరి ప్రసాద్ రెడ్డి తెలిపారు. మంగళవారం విజయవాడ కేంద్రంగా ఫ్యాప్టో ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా కార్యక్రమం సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల కేంద్రంగా బోధనేతర కార్యక్రమాలు నిత్యకృత్యమైన వేళ బోధనపై తీవ్ర ప్రభావం పడుతుందని తక్షణం బోధ నేతర కార్యక్రమాలు రద్దు చేయాలని లేని పక్షంలో బోధ నేతర పనులు పరిష్కరిస్తామని తెలిపారు. సిపిఎస్ పై సరైన నిర్ణయం తీసుకుని పాత పెన్షన్ విధానం అమలుపై ప్రభుత్వం అడుగులు వేయకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. వెంటనే 57 మెమోని అమలు చేసి 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న నాలుగు డిఏలను వెంటనే ప్రకటించాలని, 12వ పిఆర్సి కమిషన్ నియమించి, మధ్యంతర భృతి 30% ప్రకటించాలని, దీర్ఘకాలిక బకాయిలు విడతల వారీగా చెల్లించాలని, సరెండర్ లీవ్ బత్తాయిలను వెంటనే ఉద్యోగి ఖాతాలో జమ చేయాలని తెలిపారు. కారుణ్య నియామకాలను వెంటనే చేపట్టాలని , పురపాలక పరిధిలోని పాఠశాల పర్యవేక్షణకు అర్బన్ ఎంఈఓ పోస్టులను మంజూరు చేయాలని, ఏకీకృత సర్వీస్ సమస్య పరిష్కారం కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేసి సమస్యను పరిష్కరించి పదోన్నతులకు మార్గం సుగమం చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ విద్యారంగ సమస్యలపై ప్రభుత్వం తక్షణం స్పందించి ఉద్యోగ సంఘాలతో చర్చించి సమస్యల పరిష్కారించాలని లేనిపక్షంలో ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్లతో ఉమ్మడి ఉద్యమాల తీవ్రతరం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫ్యాప్టో సెక్రెటరీ జనరల్ గౌస్ లాజం, జిల్లా ఫ్యాప్టో కార్యవర్గ సభ్యులు రామకృష్ణ, రామాంజులు యాదవ్, లక్ష్మీ ప్రసాద్, ఎన్ వి ఎన్ ప్రసాద్, జయ కృష్ణ, శ్రీనివాసులు, ఆదిబయన్న, రాజశేఖర్, నారాయణ, గంగాధర్ రెడ్డి, శ్రీనివాసులు మరియు జిల్లా ఉపాద్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మీడియాతో మాట్లాడుతున్న శ్రీ సత్యసాయి జిల్లా ఫ్యాప్టో చైర్మన్ గజ్జల హరిప్రసాద్ రెడ్డి



ఫ్యాప్టో ధర్నాకు హాజరై నినాదాలు చేస్తున్న ఉపాధ్యాయులు. ధర్నాకు హాజరైన ఉపాధ్యాయులు



వాల్మీకి జయంతి నిర్వహిస్తున్న ఉద్యోగులు, సిబ్బంది

## ఎంపీడీవో కార్యాలయంలో వాల్మీకి జయంతి

**నల్లమాడ, అక్టోబర్ 7:**
నల్లమాడలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాసులు ఆధ్వర్యంలో మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మహర్షి వాల్మీకి రచించిన రామాయణం ప్రతి ఒక్కరికి ఆదర్శవంతమైన జీవితానికి మార్గ నిర్దేశం చేస్తుందన్నారు. ఇలాంటి మహనీయులను స్మరించుకోవడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు సర్పంచులు, ఏపీ ఓ రఘునాథరెడ్డి, విద్యాశాఖ అధికారి వేమనారాయణ, లోక మల్లికార్జున్ రెడ్డి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# వాల్మీకి జీవితం అందరికీ ఆదర్శప్రాయం

## ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

**పెద్దకడబూరు, అక్టోబర్ 7 :** రామాయణం సృష్టికర్త వాల్మీకి మహర్షి జీవితం అందరికీ ఆదర్శప్రాయమని టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి, టీడీపీ మండల అధ్యక్షులు గవిగట్టు మల్లికార్జున, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి మొ్రటు రామాంజనేయులు, చిన్నతుంబళం గ్రామ సొసైటీ ఛైర్మన్ కందనాతి నరసప్ప, టీడీపీ గ్రామ అధ్యక్షులు వీరేష్ గౌడ్, టీడీపీ ఆర్గనైజింగ్ సెక్రటరీ కంబదహాల్ మునెప్ప స్పష్టం చేశారు. మంగళవారం పెద్దకడబూరు మండల పరిధిలోని చిన్నతుంబళం, ముచ్చిగిరి, కంబళదిన్నె, కంబదహాల్, హెచ్ మురవణి, పెద్దకడబూరు గ్రామాలలో వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు వాల్మీకి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. వాల్మీకి రామాయణం రచించి మహర్షిగా అవతరించారని గుర్తు చేశారు. దేశానికి మహత్తరమైన ఇతిహాస గ్రంథమైన రామాయణాన్ని వాల్మీకి కానుకగా అందించారని ప్రశంసించారు. యువత వాల్మీకి మహర్షి జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని హితవు పలికారు. వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చినప్పుడే తమకు అసలైన పండుగ అని వాల్మీకి సంఘం నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ గోనుమాను నరసన్న, టీడీపీ నాయకులు మల్లికార్జున, తలారి అంజి, బాపులదొడ్డి నర్సిరెడ్డి, చిన్నతుంబళం శివ, ఏక్ హనుమంతు, డీలర్ నరసింహులు, డీలర్లు మొ్రటు రంగస్వామి, పెద్ద హనుమంతు, అధిక సంఖ్యలో వాల్మీకులు పాల్గొన్నారు.


వాల్మీకి విగ్రహానికి నివాళులర్పిస్తున్న టీడీపీ మండల అధ్యక్షులు మల్లికార్జున


వాల్మీకి విగ్రహానికి నివాళులర్పిస్తున్న టీడీపీ నేత నరవ రమాకాంతరెడ్డి




చిన్నతుంబళంలో వాల్మీకి మహర్షి విగ్రహానికి నివాళులర్పిస్తున్న సొసైటీ ఛైర్మన్ కందనాతి నరసప్ప, టీడీపీ గ్రామ అధ్యక్షులు వీరేష్ గౌడ్ , కంబదహాల్‌లో వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేస్తున్న టీడీపీ ఆర్గనైజింగ్ మండల సెక్రెటరీ మునెప్ప

# కోసిగిలో అర్ధరాత్రి దొంగలు హల్‌చల్

**కోసిగి, అక్టోబర్ 7 :** కోసిగిలో సోమవారంనాడు అర్ధరాత్రి దొంగలు హల్ చల్ చేశారు. ఇటీవల కోసిగిలో జరుగుతున్నవరస దొంగతనాలతో ప్రజలు బెంబేలెత్తిస్తున్నాయి.కేజీ వెండి, ఆరు తులాలు బంగారు ఆభరణాలు, లక్ష రూపాయలు నగదును దొంగలు దొంగలించుకొని వెళ్లినట్లు బాధితులు తెలుపుతున్నారు. మండల కేంద్రంమైన కోసిగిలోని ఊరుకుంద రోడ్డు లో గల సాయిబాబా ఆలయం సమీపంలో ప్రధాన రోడ్డుకు సమీపంలోమధు లీలావతి దంపతులు నివాసం ఉంటున్నారు. బాధితులు తెలిపిన వివరాలు మేరకు కౌతాళం లో తమ సమీప బంధువులు మృతి చెందడంతో అంతక్రియల కోసమని కౌతాళం వెళ్లామని ఇంటి యజమాని మధు తెలుపగా అతనిభార్య లీలావతి, కోసిగి టౌన్ లో ఉన్నటువంటి మా అమ్మ వాళ్ళ ఇంటికి వెళ్లిందని తెలిపారు., అయితే మంగళవారం ఉదయం ఇంటికి వచ్చి చూసేసరికి ఇంటి ముందు ఉన్న సీసీ కెమెరాలు ఒక సైడ్ కు తిప్పివేసి తాళాలు పగలగొట్టి ఇంటిలోకి చొరబడి బీరువాలోనూ , ఇనప పెట్టిలో ఉన్న బంగారు ఆరు తులాలు, వెండి కేజీ, లక్ష రూపాయలు నగదుతోపాటు పగలగొట్టిన తాళాలు సైతం దొంగలు దొంగలించికెళ్లారని కన్నీరు మున్నీరయ్యారు.

సమాచారం తెలుసుకున్న పోలీసులు ఏ ఎస్ ఐ నాగరాజు పోలీస్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. అయితే గత మూడు రోజుల క్రితం సైతం ఆ కాలనీలో ఓ వ్యక్తి దొంగతనానికి పాల్పడితే కొందరు వ్యక్తులు పట్టుకుని, దేహశుద్ధి చేసి వదిలేసినట్టు సమాచారం. అయితే అర్ధరాత్రి మధు లీలావతి ఇంట్లో దొంగతనం జరగడంతో కాలనీవాసులు భయంతో బెంబేలెత్తిపోతున్నారు. అలాగే మండల పరిధిలోని వందగల్లు గ్రామంలో కూడా దొంగతనం జరిగినట్లు గ్రామంలో చర్చించుకుంటున్నారు.


కోసిగిలో దొంగలు చోరీకి పాల్పడిన ఇల్లు

# ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు

## టిడిపి నాయకులు..

**కౌతాళం,అక్టోబర్ 7:** మండల కేంద్రంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా కనుకదాసు కూడలి నుండి మహర్షి విగ్రహం వరకు టిడిపి నేతలు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మహర్షి విగ్రహానికి ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మనిషి ఎలా జీవించాలో,మనిషి నడవడిక, మానవ జాతి ఎలా ఉండాలో వివరించిన దివ్య చరిత్ర రామాయణం గ్రంథం.ఈ గ్రంథం ద్వారా శ్రీ రాముడి జీవితం మనకు తెలుసుకున్నామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కౌతాళం సింగిల్ విండో ఛైర్మన్ అల్లూరి వెంకటపతి రాజు, కౌతాళం టౌన్ అధ్యక్షులు నీలి డాక్టర్ రాజా నంద , తెలుగు యువత సతీష్ నాయుడు సురేష్ నాయుడు, సౌద్రి బసవరాజు, బోయ మారెప్ప రామలింగ, చంద్రన్న, గిరి, లక్కే గోవిందు,అయ్యప్ప, ఈరన్న,గట్టూరు ఉసేని, నరసన్న, ఎరిగేరి బసవరాజు, శంకర్, చిన్న,పెద్ద సిద్దయ్య, మహానంది, నరసింహ, గొట్టయ్య, కృష్ణ, గురు, భీమ, అంజి, నాగరాజు, మారెప్ప, వీరేష్, శ్రీధర్ చౌదరి, సురేష్ ,గంగన్న, మొదలగు కూటమి పార్టీ నాయకులు, వాల్మీకి పెద్దలు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న అల్లూరి వెంకటపతి రాజు



వాల్మీకి జయంతి వేడుకల్లో పాల్గొన్న టిడిపి నాయకులు

# మానవజాతి జీవించడం నేర్పిన వాల్మీకి మహర్షి

## వాల్మీకి మహర్షికి వైసీపీ నేతలు ఘన నివాళి ..

**పెద్దకడబూరు, అక్టోబర్ 7 :** ప్రపంచ మానవాళికి పరమ పవిత్రమైన రామాయణం మహాగ్రంథాన్ని అందించిన మహనీయుడు శ్రీ వాల్మీకి మహర్షి అని వైసీపీ రాష్ట్ర కార్యనిర్వాహక మండలి సభ్యులు పురుషోత్తం రెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, వైసీపీ బూత్ కమిటీ తాలూకా అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పూజారి ఈరన్న, మాజీ వీఆర్వో రామలింగారెడ్డి, వైసీపీ రైతు విభాగం తాలూకా అధ్యక్షులు కేపీ యల్లప్ప స్పష్టం చేశారు. మంగళవారం పెద్దకడబూరు మండల పరిధిలోని చిన్నతుంబళం, పెద్దకడబూరు గ్రామాలలో జరిగిన వాల్మీకి జయంతి వేడుకలకు వైసీపీ నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలోని వాల్మీకి విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదికవి వాల్మీకి జయంతిని పురస్కరించుకుని ఆయనను స్మరించుకోవడం అందరి అదృష్టమన్నారు. మానవతా విలువలను బోధించిన మహర్షి వాల్మీకి "రామాయణం" రూపంలో ప్రపంచానికి శాశ్వత గ్రంథాన్ని అందించారని గుర్తు చేశారు. ఆయన చూపించిన ధర్మమార్గం అందరికీ నిత్య ప్రేరణగా నిలుస్తుందన్నారు. మనిషి ఎలా జీవించాలో, మానవ జాతి ఎలా ఉండాలో వివరించిన మహనీయుడు వాల్మీకి మహర్షి అని కొనియాడారు. దివ్య చరిత్ర అయినా రామాయణాన్ని రచించిన వాల్మీకి మహర్షి జయంతి వేళ ఆ మహనీయుడిని ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. నేడు "రామాయణం" భారతీయ సంస్కృతికి మార్గదర్శక గ్రంథంగా నిలిచిందని, సత్యం, ధర్మం, న్యాయం వంటి విలువలను సమాజానికి అందించిన ఆయన బోధనలు యుగయుగాలపాటు మనకు ప్రేరణగా నిలుస్తాయన్నారు. రామాయణ రచన ద్వారా మానవ బంధాలను, ఆదర్శమైన రాజకీయ పాలన గురించి ఎన్నో విషయాలు ప్రపంచానికి పరిచయం చేసిన మహర్షి వాల్మీకి అని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు శాంతిరాజు, రామాంజనేయులు, మొ్రటు దస్తగిరి, మొ్రటు ఈరన్న, చిన్నతుంబళం చౌళ్ల లక్ష్మన్న, సోమప్ప ధని, లింగన్న గౌడ్, బోయ కడబూరి, బ్రహ్మయ్య, మదిరె రాముడు, వలి బాషా, కందనాతి మహదేవ, నాగరాజు, గోసలి మహదేవ, చౌళ్ల భీమన్న, బొడ్డన్న, అధిక సంఖ్యలో వాల్మీకులు పాల్గొన్నారు.


వాల్మీకి జయంతి మహోత్సవంలో మాట్లాడుతున్న వైసీపీ నేత పురుషోత్తం రెడ్డి




పెద్దకడబూరులో వాల్మీకి విగ్రహానికి నివాళులర్పిస్తున్న వైసీపీ నాయకులు. వైసీపీ నేతలను సన్మానించిన వాల్మీకి సంఘం నేతలు. .చిన్నతుంబళంలో వైసీపీ నేతలను సన్మానించిన దృశ్యం


వాల్మీకి విగ్రహానికి హారతి ఇస్తున్న జిల్లా అధ్యక్షులు చెన్న బసప్ప

# ఘనంగా మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు

## వైఎస్ఆర్ సీపీ దాట్ల సుబ్బరాజు ..

**కౌతాళం, అక్టోబర్ 7:** మండలం కేంద్రంలో జరిగిన వాల్మీకి జయంతి వేడుకల్లో వైఎస్ఆర్ సీపీ దాట్ల సుబ్బరాజు పాల్గొన్నారు. వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి పూజలు చేశారు . వాల్మీకి సంఘం పెద్దలు ఆయనకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ సిపి నాయకులు గణపతిరాజు కుమార్ రాజు, డాక్టర్ అప్పులు సార్, ఆనంద్, రాజ హమ్మద్ , ఈ ఉపేంద్ర గౌడ్, ఈ సత్య గౌడ్, రాము, డ్రైవర్ లింగన్న, మూలేమాన్, నరసింహులు, జంబయ్య, సాయిబాబా, బసవరాజ్, గురుస్వామి, దాట్ల యూత్ పాల్గొన్నారు.


వాల్మీకి మహర్షిని దర్శించుకున్న దాట్ల సుబ్బరాజు

# ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

## జిల్లా ఉపాధ్యక్షులు జి. చెన్న బసప్ప..

**కౌతాళం, అక్టోబర్ 7:** మండల పరిధిలో వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు వాల్మీకి కుటుంబ బంధువులు, ప్రత్యేక పూజలు, పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సోదరులు, సాగునీటి సంఘం అధ్యక్షులు డింగి రఘురాం, బీసీ సాధికారిక సభ్యులు సిద్దు, మైనారిటీ నాయకులు అబ్దుల్ రెహమాన్, మంజునాథ్ యువ నాయకులు చిరంజీవి, కూటమి నాయకులు వై.రామచంద్ర, చౌదరి సోమన్న, ఎస్సీ సెల్ నాయకులు రాజాబాబు, బద్నేహాల్ ఉమేష్ గౌడ్, భీమయ్య, పుగ్గి నాగ, కోడిగుడ్ల రామాంజిని, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.




చెన్న బసప్పను సన్మానిస్తున్న వాల్మీకి సంఘం నాయకులు

# భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం ఇవ్వాలి

## సీపీఐ నేతల ధర్నా

**పెద్దకడబూరు, అక్టోబర్ 7 :** భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలకు ఎకరానికి రూ. 50 వేలు నష్టపరిహారం ఇవ్వాలంటూ మంగళవారం పెద్దకడబూరులోని మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఏఐకేఎస్, సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి వీరేష్, సహాయ కార్యదర్శి చంద్ర, సీపీఐ కమిటీ సభ్యులు రాజు మాట్లాడుతూ అధిక వర్షాల కారణంగా రైతులు వేసిన పంటలు పండక రైతులు తీవ్రంగా నష్టపోయి అప్పుల ఊబిలో కూరుకుపోయారన్నారు. పత్తి, మిరప, ఉల్లి, ఆముదం పంటలు చేతికి రాక కుళ్ళిపోయాయన్నారు. అరకొరగా చేతికొచ్చిన పంటలకు గిట్టుబాటు ధర లేక పెట్టిన పెట్టుబడి కూడా చేతికి రాక పోవడంతో తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తన సినిమాకు రేట్లు పెంచుతున్నాడు గానీ రైతులు పండించిన పంటలకు గుగిట్టుబాటు ధర గురించి మాట్లాడడం లేదని విమర్శించారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం మేల్కొని అధిక వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు నష్టపరిహారం 50 వేలు ఇవ్వాలని, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఆర్ ఐ జెర్మియాకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగేష్, గోపాల్, గంగన్న, నర్సింహులు, నాగేంద్ర, రామాంజని, ఆంజనేయ తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న సీపీఐ నాయకులు


పంట నష్టపరిహారం అందించాలని ఆర్ఐ జెర్మియాకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

# చెకుముకి పోటీల ద్వారా విద్యార్థుల్లో విజ్ఞానం పెంపు

**పెద్దకడబూరు, అక్టోబర్ 7 :** చెకుముకి పోటీల ద్వారా విద్యార్థుల్లో విజ్ఞానం పెంపొందుతుందని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇన్ చార్జ్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు అన్నారు. మంగళవారం పెద్దకడబూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్ సంబరాల్లో భాగంగా చెకుముకి పోటీలకు సంబంధించిన గోడపత్రికలను ఇన్ చార్జ్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసులుతోపాటు జన విజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షులు శంకరయ్య మాట్లాడుతూ పిల్లల్లో చెకుముకి సైన్స్ పోటీలను జన విజ్ఞాన వేదిక పాఠశాల స్థాయి నుంచి రాష్ట్రస్థాయికి నిర్వహించడం అభినందనీయమన్నారు. సైన్స్ పోటీల ద్వారా విద్యార్థుల్లో సైన్స్ పట్ల కుతూహలం కలుగుతుందన్నారు. ఇలాంటి పోటీలలో విద్యార్థులు పాల్గొనేటట్లు సైన్స్ ఉపాధ్యాయులు అలాగే సైన్స్ ప్రేమికులు, తల్లిదండ్రులు విద్యార్థులను ప్రోత్సహించాలన్నారు. జన విజ్ఞాన వేదిక సైన్స్ వ్యాప్తికి తోడ్పాడే అతి కొద్ది సంస్థలలో ఒకటన్నారు. మూఢనమ్మకాల నిర్మూలనకు, అంధ విశ్వాసాల నిర్మూలనకు కృషి చేస్తుందని తెలిపారు. రేపటి పౌరులైన నేటి విద్యార్థులలో సైన్స్ పట్ల కుతూహలం కలిగించేటట్లు పాఠశాలల్లో విద్యాబోధనలో మార్పులు తీసుకురావాలని, పరిశీలన, ప్రయోగాలు ద్వారా విద్యార్థులలో సైన్స్ పట్ల కుతూహలం కలిగించడం ద్వారా భవిష్యత్తు తరాలు ఎదుర్కొనే సమస్యలకు విభిన్న పరిష్కర మార్గాల ద్వారా సృజన శీల పౌరులుగా, భవిష్యత్తు ఆవిష్కర్తలుగా రూపొందించేటట్లు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



చెకుముకి సైన్స్ పోటీలు గురించి వివరిస్తున్న దృశ్యం



చెకుముకి పోటీలకు సంబంధించిన గోడపత్రికలను విడుదల చేస్తున్న దృశ్యం



మంత్రి మండిపల్లిని కలిసిన డీసీసీబీ చైర్మన్ మంచూరు

## మంత్రి మండిపల్లిని కలిసిన డీసీసీబీ చైర్మన్ మంచూరు

**బద్వేల్, అక్టోబర్7:** ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి బెంగళూరు క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర రవాణా, యువజన క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి దృశ్యాలువాతో పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అనంతరం మంచూరు సూర్యనారాయణ రెడ్డి ఏర్పాటుచేసిన తేనేటి విందు కార్యక్రమంలోమంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు నేతలు కూడా ఆయనతో భేటీ అయ్యి మంత్రిని దుస్సాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అట్లూరు మండల క్రియాశీల నాయకులు అరవ శ్రీనివాసులు రెడ్డి తదితర పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



వాల్మీకి మహర్షి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న వాల్మీకిలు

## దువ్వూరులో ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

**దువ్వూరు, అక్టోబర్ 7:** వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా దువ్వూరు వాల్మీకి సేవా సంఘం నాయకులు వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణ వీదుల్లో శోభాయాత్ర నిర్వహించారు.వాల్మీకి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అన్నదానం చేశారు. ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ వాల్మీకి రామాయణాన్ని రచించినందుకు హిందూ సమాజంలో గొప్ప గౌరవం పొందారన్నారు. ఆయన జయంతిని "వాల్మీకి జయంతి"గా హిందువులు జరుపుకుంటున్నారన్నారు. ఆటవిక జీవనం నుండి మహర్షిగా మారిన రత్నాకరుడు,నారద మహర్షి మంత్రోపదేశంతో తపస్సు చేసి వాల్మీకి గా పరివర్తన చెంది ఆదికావ్యం రామాయణం రచించి ధర్మానికి ప్రతిరూపంగా నిలిచిన రఘురాముని ఘనచరితం మానవాళికి అందించిన మహనీయుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వాల్మీకి సంఘం నాయకులు పాల్గొన్నారు.

## సిజెఐ గవాయ్‌పై దాడి సిగ్గుచేటు

### డీసీసీబీ చైర్మన్ మంచూరు ..



**బద్వేల్, అక్టోబర్ 7:** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గవాయ్ పై షూ దాడిని ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి ఖండించారు. ప్రజాస్వామ్య దేశంలో ఇలాంటి చర్యలు ఏమాత్రం ఆమోదయోగ్యం కావని మంచూరు సూర్యనారాయణ రెడ్డి అన్నారు. సీజేఐపై షూ దాడి సిగ్గుచేటు అని గౌరవనీయులైన చీఫ్ జస్టిస్ బీఆర్ గవాయ్ పై దాడి సిగ్గుచేటు. ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాను. ఆయనపై దాడి చేయబోయిన వాళ్లను సత్వరమే శిక్షించాలి అని మంచూరు సూర్యనారాయణ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో వెల్లడించారు.

## ఆదికవి వాల్మీకి మహర్షి

**పుట్టపర్తి, అక్టోబర్ 7:** వాల్మీకి మహర్షి గొప్ప రచయిత ఆది కవి పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కొనియాడారు. పుట్టపర్తిలోని అబ్దుల్ కలాం షాదిమహల్ లో మంగళవారం నిర్వహించిన మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్, రాష్ట్ర డైరెక్టర్లు, వాల్మీకి కుటుంబ సభ్యులు హాజరై వాల్మీకి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, మహర్షి వాల్మీకి గొప్ప ఆదికవి అని కొనియాడారు. వాల్మీకి జయంతిని రాష్ట్ర పండుగగా గుర్తించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కి రాష్ట్ర ప్రభుత్వానికి ఎమ్మెల్యే ప్రత్యేకతలు తెలిపారు.

## ఎస్టీల్లో చేర్చాలన్న డిమాండ్

# వాల్మీకి బోయ జాతి ఐక్యతతోనే సాధ్యం

### రాష్ట్ర వాల్మీకి బోయ కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల నాగరాజు ..



నల్లబోతుల నాగరాజు దంపతులకు సన్మానిస్తున్న వాల్మీకులు

**ప్రొద్దుటూరు, అక్టోబర్ 7** వాల్మీకి బోయలను ఎస్టి జాబితాలో చేర్చాలని డిమాండ్ మనందరి ఐక్యతతోనే సాధ్యమవుతుందని రాష్ట్ర వాల్మీకి బోయ కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల నాగరాజు పునరుద్ఘాటించారు. మంగళవారం ఎంతో పవిత్రమైన రామాయణం రచించి సమాజానికి విలువలను నేర్పిన వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా ఆయన స్థానిక ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి తో పాటు కొత్తపల్లి బైపాస్ కూడలిలో ఏర్పాటుచేసిన వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కొత్తపల్లి బైపాస్ కూడలి నుండి కొత్త బస్టాండు శివాలయం వీధి రాజీవ్ సర్కిల్ మీదుగా మార్కెట్ యార్డ్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన వాల్మీకి కుల బాంధవుల సభలో ఆయన మాట్లాడుతూ కుల వృత్తి లేని మన వాల్మీకులు ఎంతో వెనుకబడి ఉన్నారని జాతి అభివృద్ధికి మనమంతా ఏకమై కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. మనలో మనకు ఎన్ని మనస్పర్థలు ఉన్నా జాతి అభివృద్ధి కోసం ఐక్యత కావాలన్నారు. ఐక్యతగా ఉండి ఉద్యమిస్తేనే ఎస్టీ జాబితాలో వాల్మీకులను చేర్చే అవకాశం ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 13 జిల్లాలకు గాను ఐదు జిల్లాలలో ఎస్టీ జాబితాలో ఉండి ఎనిమిది జిల్లాలలో లేకపోవడం మన దురదృష్టకరమన్నారు. గతంలో మాదిరిగానే వాల్మీకి బోయలను ఎస్టి జాబితాలో చేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. ఎస్టీ జాబితాలో చేర్చడం వల్ల వాల్మీకి బోయలకు కలిగే ప్రయోజనాలను ఆయన వివరించారు. విద్యాభ్యాసం లోను ఉద్యోగంలోనూ రిజర్వేషన్లు అమలు అవుతాయని దానివల్ల వాల్మీకి బోయల కుటుంబాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. అంతే కాకుండా ఎస్టీ రిజర్వేషన్ వల్ల ప్రభుత్వము నుండి రావలసిన అన్ని ప్రయోజనాలు లబ్ధి పొందుతామని ఆయన వివరించారు అందుకే మనమంతా ఏకమై మన జాతిని ఎస్టీ జాబితాలో ఎంతవరకు ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. రాబోయే కాలంలో పార్టీలకతీతంగా వాల్మీకి బోయల మంతా ఏకమై ఉద్యమ కార్యచరణ రూపొందించుకుంటామని తెలిపారు అంతేకాకుండా వాల్మీకి బోయ సంక్షేమ సంఘంలో యువత ప్రధాన పాత్ర పోషించాల్సిన అవసరం ఉందన్నారు. కావున యువజన విభాగాన్ని ఏర్పాటు చేసే దిశగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. ఇప్పటికైనా మనమంతా ఏకమై ఎస్టీ జాబితాలో చర్చలకు పోరాటం చేయాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు వాల్మీకి సంఘం అధ్యక్షులు రిటైర్డ్ ఎస్ఐ పోలేపల్లి ఆంజనేయులు టిడిపి నాయకులు సుధాకర్ రెడ్డి టిడిపి బీసీ నాయకులు చల్లా రాజగోపాల్ యాదవ్ మండ్ల మల్లికార్జున రఘునాథ్ మహిళా నేతలు సౌభాగ్యమ్మ నల్ల బోతుల పావని ఖాదరాబాద్ గ్రామ వాల్మీకులు తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీగా వస్తున్న వాల్మీకులు

# వాల్మీకి మహర్షి జయంతి

### నివాళులర్పించిన ఎమ్మెల్యే వరద..

**ప్రొద్దుటూరు, అక్టోబర్ 7** వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా ప్రొద్దుటూరు మండలం కొత్తపల్లి పంచాయతీ పరిధిలోని బైపాస్ కూడలిలో ఉన్న వాల్మీకి మహర్షి విగ్రహానికి ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మంగళవారం రాష్ట్ర వాల్మీకి బోయ కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల నాగరాజు ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు వాల్మీకి సంఘం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎంతో పవిత్రమైన రామాయణం రచించిన వాల్మీకి మహర్షి జయంతిని జరుపుకోవడం సంతోషకరమన్నారు రామాయణంలో పొందుపరిచిన మానవ సంబంధాలు కుటుంబ వ్యవస్థలను అలవర్చుకొని ఆయన అడుగుజాడల్లో నడవాలని ఆయన ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నల్ల బోతుల నాగరాజు మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి లింగాపురం ఏజీఆర్ బ్యాంకు చైర్మన్ సిద్ధారెడ్డి నాగమణి రెడ్డి ఈవి సుధాకర్ రెడ్డి బసిరెడ్డి రాజేశ్వర్రెడ్డి టౌన్ బ్యాంకు చైర్మన్ బొగ్గుల సుబ్బారెడ్డి కౌన్సిలర్ మురళీధర్ రెడ్డి టిడిపి నాయకులు మండల మల్లికార్జున బొర్రా రామాంజనేయులు రిటైర్డ్ ఎస్సై రామాంజనేయులు పంచాయతీ వార్డు మెంబర్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి సుంకర వేణుగోపాల్ కొండయ్య వెంకట రాముడు మరియు రఘునాథ్ ఖాదరాబాదు వాల్మీకి కుల సంఘ సభ్యులు వాల్మీకి కుల బంధువులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గుడి కన్నా బడి మేలు



నిరసన వ్యక్తం చేస్తున్న ప్రజా సంఘాల నాయకులు

**ప్రొద్దుటూరు, అక్టోబర్ 7 :** గుడుల పేరుతో దేశంలో జరుగుతున్న హింసలను ఆపకపోతే దేశం క్లిష్ట పరిస్థితులలోకి వెళ్ళే ప్రమాదం ఉందని ప్రజా సంఘాల నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. మాల మహానాడు రామోజీ వర్గం ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం వారు ప్రొద్దుటూరు పట్టణం లోని పాత బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు జడ్జి బిఆర్ గవాయ్ పై న్యాయవాది రాకేష్ కిషోర్ చెప్పు విసరడం గర్హనీయం అన్నారు. గుడుల పేరుతో జరుగుతున్న హింసలను ఆపకపోతే రేపటి దేశ యువకుల మధ్య లేనిపోని అపార్థాలకు కారణభూతులు అవుతారని హెచ్చరించారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం గా ఉన్న మన భారత దేశంలో ఇటువంటి మతపరమైన అంశాలు లేవనేత్తడం సరికాదన్నారు. సనాతన ధర్మం పేరిట జరుగుతున్న దాడులను అరికట్టేందుకు ప్రభుత్వం స్పందించి చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘం అధ్యక్షుడు కొత్తపల్లి యల్లయ్య, మాల మహానాడు రామోజీ వర్గం జాతీయ అధ్యక్షులు రామోజీ ఇమ్మానియేల్, ప్రగతి శీల కార్మిక సమాఖ్య రాష్ట్ర కమిటీ సభ్యులు సృజన శ్రీను, ఎంఆర్పిఎస్ ఉసురుపాటి బ్రహ్మయ్య వర్గం జిల్లా అధ్యక్షుడు గడ్డం నరసింహులు,మాల మహానాడు రామోజీవర్గం రాయలసీమ జనరల్ సెక్రెటరీ సుద్దపల్లి అరుణ్ కుమార్, మాల మహానాడు రామోజీ వర్గం రాష్ట్ర నాయకులు ఏసురత్నం,మాల మహానాడు రామోజీ వర్గం జిల్లా అధ్యక్షుడు సంగటి పుల్లయ్య, మాల మహానాడు రామోజీ వర్గం జిల్లా యువజన అధ్యక్షుడు అక్కిరాజు రామారావు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సాత్రి లక్షుమయ్య, పందిటి మోహన్, నాగేంద్ర, బిఎస్పి వీర, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహానికి అందజేస్తున్న ప్రజా సంఘాల నాయకులు

# పేద కుటుంబాలను ఆదుకుంటాం

### బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం ..

**బద్వేల్ అక్టోబర్ 7:** బద్వేల్ పట్టణం 33 వ వార్డులోని పేద కుటుంబాలను ఆదుకునేందుకు తాము ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని బద్వేల్ మున్సిపాలిటీ 33 వ వార్డు కౌన్సిలర్ మిత్తి కాయల సునీత యాదవ్, బద్వేల్ పట్టణ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మిత్తి కాయల రమణ యాదవ్ లు అన్నారు. 33 వ వార్డు బంకపాలెం కేంద్రానికి చెందిన బాల వెంకటయ్య అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మిత్తికాయల రమణ యాదవ్ , సునీత యాదవ్ లు బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, నియోజకవర్గ సమన్వయకర్త (ఇంచార్జ్) యువ నాయకుడు రితిష్ రెడ్డిల సహకారంతో మంగళవారం స్థానిక నేతలను పంపి బాధిత కుటుంబానికి రూ.5 వేల రూపాయలు సాయం చేశారు. ఈ కార్యక్రమంలో 33 వ వార్డు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు కూటమి నాయకులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం చేస్తున్న దృశ్యం

## ముగిసిన స్కూల్ గేమ్స్

**నందలూరు, అక్టోబరు 7 :** మండలంలోని నాగిరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ మండల కోఆర్డినేటర్ గౌరీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆటల పోటీలు మంగళవారం ఘనంగా ముగిశాయి. పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు గ్లోరీ కిరణ్ ఉజాల నేతృత్వంలో మంగళవారం బాల బాలికలకు వేరువేరుగా రన్నింగ్ రేస్, జావెలిన్ త్రో, ఖోఖో పోటీలు జరిగాయి. ఈ పోటీలలో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మొత్తం మూడు రోజులపాటు నిర్వహించిన ఈ మండల స్థాయి ఆటల పోటీల్లో వ్యాయామ ఉపాధ్యాయులు సుస్మిత, జగన్, అభిషేక్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



వివిధ పోటీలలో గెలుపొందిన విజేతలతో ఉపాధ్యాయులు.



ఇరుజట్లను పరిచయం చేసుకుంటున్న ఇంచార్జ్ హెచ్ఎం గ్లోరీ కిరణ్ ఉజాల

## విద్యార్థినీ విద్యార్థులకు ఆటల పోటీలు

**ముద్దనూరు, సెప్టెంబర్ 7:** మండల పరిధిలోని అన్ని పాఠశాలల విద్యార్థిని విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు ఉప్పులూరు ప్రధానోపాధ్యాయుడు రఘురాం యాదవ్ మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల తొమ్మిది నుండి ప్రారంభం అవుతాయని తెలిపారు అలాగే 10వ తేదీన వాలీబాల్ ,కబడ్డీ ,కోకో ,యోగ, సెటిల్, బ్యాట్మెంటన్ చెస్ తదితర పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ ఆటలలో పాల్గొనే విద్యార్థులు ప్రతి కేటగిరికి ఇద్దరు మాత్రమే ఎంపిక చేయడం జరుగుతుందన్నారు అలాగే అండర్ 14, 17 బాల బాలికలు మాత్రమే పాల్గొనడానికి అర్హులు గా తెలిపారు. ఈ పోటీలలో ప్రభుత్వ , ప్రభుత్వ హేతర విద్యార్థులు మాత్రమే పాల్గొనాలన్నారు. అతిలిటిక్స్ గురువారం ఉదయం9 నుండి ప్రారంభమవుతాయన్నారు. అలాగే 10వ తేదీ న శుక్రవారం 9 గంటల నుండి గేమ్స్ ప్రారంభోత్సవం చేస్తామన్నారు. ఆటలలో పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు గ్రామ పెద్దల సహకారంతో భోజన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుంది అన్నారు.

## దువ్వూరు కస్తూర్బా గాంధీ పాఠశాలకు స్వచ్ఛ ఆంధ్ర పురస్కారం

**దువ్వూరు, అక్టోబర్ 7 :** దువ్వూరు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం నకు స్వచ్ఛంద్ర అవార్డ్..2025(డిస్ట్రిక్ట్ లెవెల్ అవార్డు)స్వచ్ఛ పాఠశాల కేటగిరీ లో సోమవారం కలెక్టరేట్లోని సభా భవనంలో జిల్లా కలెక్టర్ చేకూరి శ్రీధర్ చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని పాఠశాల ప్రత్యేక అధికారి మల్లేశ్వరి అందుకున్నారు. ఈ స్వచంద్ర కార్యక్రమంలో కడప జిల్లాలో కస్తూబాగాంధీ పాఠశాల రావడానికి తనతో పాటు పాఠశాల సిబ్బంది కృషి కూడా ఎంతగానో ఉంది అని అన్నారు. అందువలనే ఈ పురస్కారం వచ్చిందని తెలిపారు. రాబోయే రోజుల్లో కస్తూర్బా బాలికల విద్యాలయమును రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉండే విధంగా తన వంతు శాయశక్తుల కృషి



కలెక్టర్ నుంచి అవార్డు అందుకుంటున్న ప్రత్యేక అధికారి మల్లేశ్వరి

## సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై దాడికి ఖండన

### సిపిఎం అట్లూరు మండల కార్యదర్శి ఇ .రమణయ్య ..

**అట్లూరు, అక్టోబర్ 7:** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై జరిగిన దాడిని ఖండిస్తున్నామని సిపిఎం అట్లూరు మండల కార్యదర్శి ఇ .రమణయ్య అన్నారు. అట్లూరు క్రాస్ రోడ్డులోని సిపిఎం కార్యాలయంలో రమణయ్య విలేకరులలో మాట్లాడుతూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయ్ పై అడ్వకేట్ రాకేష్ కిషోర్ చెప్పు విసిరి దాడి చేయడందుర్మార్గమని అన్నారు. ముఖ్యంగా భారత రాజ్యాంగంలో అత్యున్నతమైనటువంటి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై దాడి సహించరానిదని తెలిపారు .న్యాయబద్ధంగా ప్రజాస్వామ్య పద్ధతిలో రాజ్యాంగపరంగా తీర్పులిస్తున్న సుప్రీంకోర్టు సీజే పై దాడి చేసి, బెదిరించే ధోరణి చేయడం వారి అవివేకానికి నిదర్శనం అని తెలిపారు. బెదిరింపులతో భయాందోళన సృష్టించడం మూర?త్వం అని తెలిపారు. ఇలాంటివి భారత రాజ్యాంగ అమలులో ఉన్న భారతదేశంలో సాధ్యం కాదనితెలిపారు .ఇలాంటి పరిస్థితిలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ఇట్లాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత పాలకులపై ఉన్నదని రాజ్యాంగంలో చాలా స్పష్టంగా ఉన్నదని తెలిపారు .సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సీజే దాడికి ప్రయత్నం చేసిన వారిపై సమయమనం పాటించటం సీజే గొప్పత నానికి నిదర్శనం అని తెలిపారు. ఇలాంటి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఆ విధంగా ఉండడం గొప్పతనమని కొనియాడారు .ఇప్పటికైనా భారత ప్రధాని నరేంద్ర మోడీ ,భారత రాష్ట్రపతి మురుము గారు సీ జే .దాడి చేసిన అడ్వకేట్ రాకేష్ కిషోర్ ని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు స్వప్న .లతా .రవిచంద్ర .గోపయ్య .పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిపిఎం అట్లూరు మండల కార్యదర్శి ఇ .రమణయ్య



మాజీ ఎమ్మెల్యేని సన్మానిస్తున్న వైసీపీ నాయకులు

## మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డిని కలిసిన వైసిపి నాయకులు వీరారెడ్డి

**దువ్వూరు, అక్టోబర్ 7:** మైదుకూరు వైసీపీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డిని, వైఎస్ఆర్సిపి టియుఎస్ ప్రధాన కార్యదర్శి గా వీరారెడ్డిని నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్సిపిని జిల్లాలో రాష్ట్రంలో బలోపేతం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతకుంట ఎంపీటీసీ సభ్యులు ఖాదర్బాషా, మండల కోఆప్షన్ సభ్యులు సి. ఖాదర్బాషా, వైసిపి నాయకులు ఎల్. వీరశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఏంది జగనన్నా.. మీ నోటి వెంట నీతిసూక్తులా...

## ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి..



**నెల్లూరు, అక్టోబర్ 7 :**
దెయ్యాలు వేదాలు వల్లించడం జగన్ కల్తీ లిక్కర్ గురించి మాట్లాడటం నూటికి నూరుశాతం ఒక్కటే అని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా 3500 కోట్ల స్కామ్‌తో ప్రజల ప్రాణాలతో ఆడుకున్న ప్రభుత్వం మీది అన్నారు. అక్రమార్జన కోసం నాణ్యత లేని జే బ్రాండ్స్‌తో వేలమంది ప్రాణాలు తీసి లక్షల మంది ఆరోగ్యాన్ని దెబ్బతీసి, అనేక కుటుంబాలను ఆర్థికంగా నాశనం చేసిన జగన్ రెడ్డి ఏ మొహంపెట్టుకుని లిక్కర్ పాలసీని సమర్థించుకుంటావ్ అని ప్రశ్నించారు. ప్రపంచ రాజకీయ చరిత్రలో మీలా ఇంత పచ్చి అబద్ధాలు ఆడే మరొక నాయకుడు ఉండడు ఉండబోడు అన్నారు. క్యాష్ అండ్ క్యారీ సిస్టమ్‌తో జే బ్రాండ్ మద్యమే తాగాలనే కండీషన్ పెట్టి, వేల మంది ప్రాణాలను తీసి,లక్షల మందిని ఆస్పత్రి మంచమెక్కించిన జగన్ మీ బిడ్డ మీ బిడ్డ అంటూ ప్రజలను ముంచావ్ అని అన్నారు. మద్యం తయారీ, సరఫరా, అమ్మకం ఇలా అన్ని విభాగాలను నీ చేతిలో పెట్టుకుని వేలకోట్ల నోట్లకట్టలతో డంపు పెట్టుకున్న మీరా మాట్లాడేది అని నిలదీశారు. నకిలీ మద్యం సమాచారం అందగానే దాడులు చేసిందీ, అరెస్టులు చేసింది మేమే ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిని సస్పెండ్ చేసిందీ తామేనన్నారు. ఇదీ చట్టం పట్ల, ప్రజారోగ్యం పట్ల మాకు ఉన్న చిత్తశుద్ధి అన్నారు. మద్యం విధానంలో ఒక పారదర్శకత తేవడమే కాక ప్రజలు కోరుకున్న మద్యం తాగే స్వేచ్ఛ, డిజిటల్ చెల్లింపులు ఎక్కడైనా తప్పు జరిగితే చర్యలు తీసుకోవడం కూటమి ప్రభుత్వ విధానం.అని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు.

# కరేడు గ్రామరైతులతో కలెక్టర్ భేటీ

**నెల్లూరు, అక్టోబర్ 7 :**
జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా కందుకూరుసబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ హిమ వంశీతో కలిసి కరేడ్ వద్ద నిర్మితమవుతున్న ఇండోసోల్ పరిశ్రమకు సంబంధించి భూములు ఇచ్చిన రైతులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఉప్పరపాలెం, రామకృష్ణాపురం, ఉలవపాడు, చేవూరు,రావూరు,కరేడు పలువురు రైతులతో చర్చించి అవసరమైన చర్యలు తీసుకుంటామని అవసరమైతే పైఅధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి అందరికీ న్యాయం జరుగే విదంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లాస్థాయి నేగోసియేషన్ కమిటీ ద్వారా భూములు ఇచ్చిన రైతులకు ఎంతమేరనగదుచెల్లించవలసిందో చర్చించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఐఐసి,జడ్ యం రాజ శేఖర్,జియంశివకుమార్, పలువురు రైతులు పాల్గొన్నారు.



రైతులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా

# బుచ్చిరెడ్డిపాలెం మున్సిపల్ సాధారణ సమావేశం



సాధారణ సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

**నెల్లూరు, అక్టోబర్ 7:**
బుచ్చిరెడ్డిపాలెం మున్సిపల్ ఆఫీస్‌లో చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ మురళి అధ్యక్షతన సాధారణ సమావేశం జరిగింది.ఈ సాధారణ సమావేశంలో మొత్తం 9 అజెండాలను ప్రవేశపెట్టడం జరిగింది. ఈ 9 అజెండాలను కౌన్సిలర్లు ఏకగ్రీవంగా ఆమోదించారు.ప్రస్తుతానికి ఉన్న 20 వార్డులను 27 వార్డులుగా మార్చడం జరిగిందని చైర్‌పర్సన్ తెలిపారు.బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీ గ్రేడ్-2 మున్సిపాలిటీగా అప్ గ్రేడ్ అయినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ కి, ఎంపీ శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కి, ఎమ్మెల్యే శ్రీ వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ సమావేశానికి మున్సిపల్ కమిషనర్ శ్రీ బాలకృష్ణ గారు, , వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు మున్సిపల్ ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# చీఫ్ జస్టిస్ గవాయిపై దాడిని ముక్తకంఠంతో ఖండించండి

## సిపిఐ జిల్లా కార్యదర్శి అరిగెల సాయి..




**నెల్లూరు, అక్టోబర్ 7 :**
భారతఅత్యున్నతన్యాయస్థానం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిచీఫ్ జస్టిస్ గవాయి పై మతోన్మాద వైఖరితో దాడికి యత్నించడం భారత రాజ్యాంగ స్ఫూర్తి పై,భారత రాజ్యాంగాన్ని పరిరక్షించే వ్యవస్థపై దాడి చేయడమేనని అరిగెల సాయి అన్నారు.గడచిన కొన్ని సంవత్సరాలుగా భారత దేశంలో బిజెపి ఆర్ఎస్ఎస్ మూకలు సృష్టిస్తున్న మారణ హోమం పరాకాష్ట స్థాయికి చేరుకున్నదని ఈ ఘటన తెలియపరుస్తున్నదని అన్నారు. సనాతన ధర్మం పరిరక్షణ పేరుతో దేశంలో అనేక మారణ హోమాలు సృష్టిస్తున్నారని రాజకీయ లబ్ధిని పొందేందుకు మతాన్ని సున్నితమైన అంశాల్ని రెచ్చగొడుతూ ప్రజలలో చీలిక విభజనలు తెచ్చేందుకు నిరంతరం సృష్టిస్తున్నారని అన్నారు. విభిన్న మతాలు విభిన్న సంస్కృతులు సంప్రదాయాల కలయికతో భిన్నత్వంలో ఏకత్వం సాధించి ప్రపంచంలో అనేక దేశాలకు భారతదేశంస్ఫూర్తిగా నిలిచిందని సాయి అన్నారు భారత రాజ్యాంగం కూడా ఇదే అదే రకమైన స్ఫూర్తిని ప్రతిబింబించిందని అన్నారు. నేడు భారత రాజ్యాంగ స్ఫూర్తిని కాలరాస్తూ బిజెపి ఆర్ఎస్ఎస్ మూకలు పేట్రేగిపోతున్నాయని సాయి అన్నారు. భారత ప్రజలు ప్రజాస్వామిక వాదులు లౌకికవాదులు ముక్తకంఠంతో చీఫ్ జస్టిస్ పై జరిగిన దాడిని ఖండించాలని కోరారు మతోన్మాదులు చేస్తున్న ప్రయత్నాలను ప్రజలఐక్యంగా తిప్పికొట్టాలనిపిలుపునిచ్చారు.

# కోరిన కోరికలు తీర్చే తల్లి అంకాలమ్మ

## అరుదైన ఆలయం అంకాలమ్మ తల్లి దేవస్థానం ..

**నెల్లూరు,అక్టోబర్ 7:**
విరువూరు గ్రామం వరికుంటపాడు మండలం నెల్లూరు, ప్రకాశం జిల్లాల సరిహద్దులో ఉండే శ్రీ అంకాలమ్మ తల్లి అరుదైన ఆలయం వరికుంటపాడు మండలం విరువూరు పంచాయతీ లోని కోటవర్ధపల్లి లో ఉన్న ఈ అమ్మవారి దేవాలయాన్ని శ్రీకృష్ణ దేవరాయలు హయం లో నిర్మించారు అని గ్రామ పెద్దలు చెప్పుకొచ్చారు, కోటవర్ధపల్లి లో ఉన్న కోటనునిర్మించే సమయంలోనే అమ్మవారి ఆలయాన్ని కూడా నిర్మించారని చరిత్రకారులు చెపుతున్నారు. చరిత్ర పుటల్లో విరువూరు గ్రామ పంచాయతీ కి ఒక ప్రత్యేక స్థానం ఉంది.ఆ ప్రత్యేకతల్లో శ్రీ అంకాలమ్మ తల్లి ఆలయం ఒకటి చుట్టుపక్కల గ్రామాల్లో ఎంతో మంది భక్తులు ఇష్టం గా కొలిచే ఈతల్లి కోరిన కోరికలు తీర్చుతుంది అని నమ్మకం ప్రజల్లో దృఢంగా ఉంది.కాలక్రమం లో ఆలయం శిథిలావస్థకు చేరింది అయితే విరువూరు లోని కొందరు భక్తులు అమ్మవారికి దీప,దీపనైవేద్యాలు చెల్లించుకుంటూ తమభక్తిని చాటుకుంటున్నారు . పురాతనమైన ఈ ఆలయాన్ని అభివృధి చేస్తే ఎంతో బాగుంటుందని ఈ మండల వాసులు పేర్కొంటున్నారు.



అంకాలమ్మ తల్లి

# వైసీపీ ముఖ్య నేతలతో బుర్రా భేటీ

## పార్టీ సంస్థాగత నిర్మాణం, బలోపేతంపై దిశా నిర్దేశం..

**నెల్లూరు, అక్టోబర్ 7:**
వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణంపై పార్టీ ముఖ్యనేతలతో స్థానిక పార్టీ కార్యాలయంలో సమావేశమైనారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాట తప్పని మడిమతిప్పని నాయకుడు జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేసి అన్ని వర్గాల ప్రజలకు పార్టీని చేరువ చేయాలని అన్నారు. గ్రామ వార్డు స్థాయిలో అన్ని విభాగాల నిర్మాణం పూర్తి చేసి ప్రజల వద్దకు పార్టీ అనే విధంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ 15 నెలల కాలంలో మాజీ ముఖ్యమంత్రివర్యులు పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన ప్రతి కార్యక్రమం నియోజకవర్గంలో సంపూర్ణంగా అమలు చేయడం జరిగినదని జిల్లాలో కార్యక్రమాల్లో కార్యకర్తలను,నాయకులను భాగం చేసి పార్టీ బలోపేతం లో కూడా ముందు ఉన్నామని అదేవిధంగా స్థానికంగా కూడా పార్టీ నిర్మాణం పూర్తి చేసి రాబోయే అన్ని రకాల ఎన్నికలకు సిద్ధంగాఉండాలని ముఖ్య నాయకులతో సమాలోచన చేశారు.పార్టీ నిర్మాణం బలంగా ఉంటేనే అధికార పక్షం చేస్తున్న అవినీతిని ఎండగట్టి ప్రజలకు తిరిగి జగనన్న పరిపాలన అందించ గలమని స్థానిక ఎమ్మెల్యే అన్ని రంగాలలో అవినీతి పాలు అయి ప్రజా వ్యతిరేకత మూటగట్టుకున్నారని ఇప్పుడు ఎన్నికలు జరిగిన నియోజకవర్గంలో పార్టీ ఘన విజయం సాధిస్తుందని అన్నారు.బలమైన క్యాడర్ కలిగిన పార్టీగా వైసిపి నియోజకవర్గంలో ఉందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.పార్టీ పరిశీలకులు కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన ప్రతి హామీని అమలు చేశారు. కార్యకర్తలకు రాబోయే జగన్ 2.0 లో కార్యకర్తకు తగిన ప్రాధాన్యత గుర్తింపు కలిపిస్తానని జగన్ అంటున్నారని అన్నారు. ప్రతి మాటకు ముందు వెనక కార్యకర్తకు ప్రాధాన్యత ఇస్తామని అంటున్నారు. కరోనా లాంటి కట్టిన పరీక్షలు ఎదురైన రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి దానికి తోడు సంక్షేమాన్ని జోడించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి. ఇచ్చిన మాటను జవదాటని జగన్మోహన్ రెడ్డి నోటి ద్వారా వస్తున్న కార్యకర్తల సంక్షేమం రాబోయే రోజుల్లో చూస్తారని కార్యకర్తలందరూ ఏ విధమైన ఒత్తిడిలకు కూటమి పెట్టే భయాలకు లోను కాకుండా నిలబడి పార్టీ నిర్మాణంలోపాలుపంచు కుంటూ బలోపేతం చేయాలని అన్నారు.




మాట్లాడుతున్న వైకాపా నేత బుర్రా

అన్ని విభాగాలను గ్రామస్థాయి నుండి పై స్థాయి వరకు నిర్మాణం చేసి బలమైన జగనన్న సైన్యాన్ని నిర్మించాలని నాయకులకు కార్యకర్తలకు తెలిపారు. పార్టీ నాయకులు దీనిలో కీలక పాత్ర వహించి గ్రామ పట్టణ మండల నియోజకవర్గ స్థాయిలో పార్టీని ముందుకు తీసుకురావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపిముఖ్యనాయకులు ,తోకల కొండయ్య ,రావులకొల్లు బ్రహ్మానందం ,కె.సాంబశివరాజు, గణేశం గంగిరెడ్డి, ముప్పవరపు కిషోర్,పాశం కొండయ్య అనుమోలు లక్ష్మీ నరసింహ, నోటి వెంకటేశ్వర రెడ్డి ,నన్నం పోతురాజు ,షేక్ రఫీ ,వేలిచెర్ల ధన కోటి ,చీమల వెంకటరాజా, ఉచ్చులూరి రవీంద్ర, బిల్లా రమణయ్య,పెన్నా కృష్ణయ్య కాపులూరి కృష్ణ,నగళ్ళ నారయ్య, అప్పనబోయిన రాజేష్ ,గేరా మనోహర్ ,ఉప్పుటూరి నాగేశ్వరరావు,యారమల నాగభూషణం, తుళ్లూరు ఆదిలక్ష్మి, దేవరకొండ ఆదిలక్ష్మి ,పులి రమేషు, కట్టా హనుమంతరావు, గుత్తా గోపి, ఇరపని అంజయ్య,షేక్ రహీమ్, తల్లపునేని గోపి, యడ్ల మాధవరెడ్డి, కానాల శివప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# మెప్మాకు దక్కిన అవార్డులు

**నెల్లూరు, అక్టోబర్ 7**
:స్వచ్ఛంధ్ర కార్యక్రమంలో భాగంగా బుచ్చిరెడ్డిపాలెం మున్సిపాలిటీలో ని 4వ ఎస్ ఎల్ ఎఫ్ లో టెర్రర్స్ గార్డెన్ నిర్వహణకు అవార్డు దక్కింది. సోమవారం నెల్లూరులో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా మెప్మా సిబ్బంది అవార్డును అందుకున్నారు.ఈ మేరకు నాలుగవ సమైక్య ఆర్పి షబ్నం ను, చైర్పర్సన్ మోర్ల సుప్రజ మురళి, కమిషనర్ బాలకృష్ణ, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా మెప్మా సి.ఓ నర్మదా మాట్లాడుతూ బుచ్చిరెడ్డిపాళెం పట్టణంలోని మెప్మా పరిధిలో 11 ఎస్.ఎల్.ఎఫ్ లు గాను 125 సంఘాలు ఉన్నాయన్నారు.125 సంఘాలలో 225 మంది టెర్రర్ గార్డెన్స్ నిర్వహిస్తున్నట్లు గుర్తించామన్నారు. వారి వివరాలను యాప్ లో అప్లోడ్ చేయడం జరిగిందన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి బుచ్చి నాలుగవ ఎస్ ఎల్ ఎఫ్ లో ఏర్పాటుచేసిన టెర్రస్ గార్డెన్ కు అవార్డు దక్కిందని తెలిపారు. జిల్లా నుంచి బుచ్చి మెప్మాకు అవార్డువరించడం గర్వంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మెప్మా ద్వారా నాలుగు రకాల అవార్డులను కేటాయించారని చెప్పారు. ఇందులో మొదటి అవార్డు అందుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎంపీ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కు, చైర్పర్సన్ మోర్ల సుప్రజ మురళి, కమిషనర్ బాలకృష్ణ, కౌన్సిలర్లకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఎల్ హెచ్ పి సెల్ పోస్టర్ ను చైర్ పర్సన్ మోర్ల సుప్రజ మురళి, కమిషనర్ బాలకృష్ణ చేతుల మీదుగా ఆవిష్కరించారు. వ్యాపారం చేసుకోవడానికి మెప్మా ఆధ్వర్యంలో బ్యాంకుల ద్వారా రుణ సదుపాయం కల్పిస్తామని తెలిపారు.ఈ అవకాశాన్ని మెప్మాలో ని పొదుపు సంఘాల మహిళలుసద్వినియోగం చేసుకోవాలని కోరారు.



అవార్డులు అందజేస్తున్న దృశ్యం

# వ్యవసాయం మార్కెట్‌లో కొనుగోలు కేంద్రం ఏర్పాటు

**నెల్లూరు, అక్టోబర్ 7:**
మంత్రి ఆనం ఆదేశానుసారం రాష్ట్ర సివిల్ సప్లయ్ డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభిరెడ్డి ఆత్మకూరు రూరల్ మండలంలో ప్యాడి రైతుల సమస్యలను స్వయంగా తెలుసుకుంటూ మహిమలూరు గ్రామంలో రైతులతో సమావేశం నిర్వహించారు. అదేవిధంగా మహిమలూరు లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని,రైతుల అందరికి అనుకూలంగా ఉండేందుకు, దగ్గర లో ఉన్న ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్ లోకి మార్చి, ఆ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ కొనుగోలు కేంద్రాన్ని రైతులు అందరూ ఉపయోగించుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గొట్టి గుండాల బుజ్జి , ఆత్మకూరు మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు కేతా వేణుగోపాల్ రెడ్డి మరియు ఎ యమ్ ఓ,స్థానిక టిడిపి నాయకులు మరియు రైతులు పాల్గొన్నారు.



మహిమలూరు గ్రామంలో రైతులతో సమావేశం నిర్వహించిన వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి

# సీఎం నుంచి అవార్డు అందుకున్న కమిషనర్ గంగా ప్రసాద్

**నెల్లూరు, అక్టోబర్ 7 :**
విజయవాడలో జరిగిన స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ మున్సిపాలిటీ అవార్డుల కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేతుల మీదుగా ఆత్మకూరు మున్సిపాలిటీ కమిషనర్ గంగా ప్రసాద్,చైర్ పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, అవార్డు అందుకున్నారు.ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఆత్మకూరు మున్సిపాలిటీకి అవార్డు రావడం ఎంతో గర్వించదగిన విషయమని, అంతేకాక ఆత్మకూరు మున్సిపాలిటీని రాష్ట్ర స్థాయికి తెలియజేసినందుకు మున్సిపల్ కమిషనర్ గంగా ప్రసాద్ కు, ఆత్మకూరు ప్రజలు, రాజకీయ ప్రజా ప్రతినిధులు శుభాకాంక్షలు తెలియజేశారు.



అవార్డు అందజేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

# అత్యద్భుతమైన రామాయణ మహాకావ్యాన్ని ప్రపంచానికి అందించిన మహర్షి వాల్మీకి

## జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు ..

**నెల్లూరు, అక్టోబర్ 7 :**
భారతీయ సంస్కృతి, నీతి, ధర్మం, సత్యం, కరుణ వంటి విలువలతో కూడిన అత్యద్భుతమైన రామాయణ మహా కావ్యాన్ని ప్రపంచానికి అందించిన మహర్షి వాల్మీకి అని జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం ఉదయం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో సర్వమానవాళికి మార్గదర్శకుడైన ఆదికవి వాల్మీకి మహర్షి జయంతిని బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత అధికారులు, బిసి సంఘాల నాయకులు జ్యోతిప్రజ్వలన చేసి,వాల్మీకి మహర్షి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగాబీసీ సంక్షేమ శాఖ అధికారి వెంకట లక్ష్మమ్మ వాల్మీకి జీవిత విశేషాలను క్లుప్తంగా వివరించారు.అనంతరం జేసీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మానవుని జీవన విధానానికి, ధర్మపాలనకు నిలువెత్తు సాక్షాత్కారం రామాయణమని, 23 వేల శ్లోకాలతో,ఏడు ఖండాలతో రామాయణ పవిత్ర మహాకావ్యాన్ని మనకు అందించిన గొప్ప మహర్షి వాల్మీకి అని కొనియాడారు. వాల్మీకి మహర్షి జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శమని,సాధారణ మనిషి నుంచి ఒక మహా ఋషిగా ఎదిగి, మనుషులు మహా ఋషులవుతారని నిరూపించిన వాల్మీకి జీవిత చరిత్ర ఒక ఉదాహరణ అని ఆయన అన్నారు. పలు బీసీ సంఘాల నాయకుల విజ్ఞప్తి మేరకు నగరంలో బీసీ భవన్ పూర్తి చేసేందుకు కృషి చేస్తామని, ఈ సమస్య పరిష్కారంపై సీఎం సానుకూలంగా ఉన్నారని చెప్పారు.అలాగే నగరంలో వాల్మీకి మహర్షి విగ్రహం,కమ్యూనిటీ హాల్ ఏర్పాటు మొదలైన బీసీ సంఘాల నేతలు సూచించిన పలు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని ఆయన ఈ సందర్భంగాచెప్పారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు బీసీసంఘం నాయకులు మాట్లాడుతూ వాల్మీకి మహర్షి కేవలం కవి మాత్రమే కాదు, సమాజ పునర్నిర్మాణకారుడు, ఆదర్శమూర్తి అని పేర్కొన్నారు. ఆయన చూపించిన సత్యధర్మ మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని పిలుపునిచ్చారు. నెల్లూరు నగరంలో వాల్మీకి విగ్రహం, వాల్మీకి భవనం ఏర్పాటు చేయాలని, బీసీల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వాలని విన్నవిస్తూ జాయింట్ కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో డిఆర్వో విజయ్ కుమార్, బీసీ కార్పొరేషన్ ఈడీ నిర్మలాదేవి,సెట్నల్ సీఈవో నాగేశ్వరరావు, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ చెంచలబాబు యాదవ్,బీసీ సంక్షేమ సంఘ నాయకులు నల్లబోతుల వెంకటేశ్వర్లు, దేవరాల సుబ్రహ్మణ్యం,బిసి కోటయ్య, జనార్ధన్, కాలేషా, బుధవారపు బాలాజీ, పి ఎల్ రావు, మురళీకృష్ణ,వసతి గృహ సంక్షేమ అధికారులు,పలు బీసీ సంఘాల నాయకులు,విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు



జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందిస్తున్న దృశ్యం



సమీక్ష సమావేశంలో పాల్గొన్న కాకాణి

# జగన్ సమీక్షలో పాల్గొన్న కాకాణి

**నెల్లూరు, అక్టోబర్ 7:**
తాడేపల్లిలోని వైయస్సార్సీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ రీజనల్ కోఆర్డినేటర్లు, జిల్లా అధ్యక్షులు, పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకులతో వైయస్సార్సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి, ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డా??కాకాణి గోవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.



కలెక్టర్ హిమాన్షు శుక్లా నుంచి ప్రశంసా పత్రం, మెమెంటో అందుకున్న ప్రిన్సిపాల్ శ్రీవేంకటేశ్వర్

# చుండి ఆదర్శపాఠశాలకు జిల్లా స్థాయి అవార్డు

**నెల్లూరు, అక్టోబర్ 7:**
వలేటివారిపాలెం మండలంలోని చుండి ఆదర్శపాఠశాలకు 2025సంవత్సరానికి స్వచ్ఛ ఆంధ్ర అవార్డు కు జిల్లా స్థాయిలో చుండి ఆదర్శ పాఠశాల ఎంపిక అయినట్లు చుండి ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ పడమటి శ్రీవేంకటేశ్వర్ తెలిపారు.ఈ సందర్భంగా సోమవారం నెల్లూరుకలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణంలో 2025స్వచ్ఛత అవార్డుల ప్రధానోత్సవంలోచుండి ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ పడమటి శ్రీవేంకటేశ్వర్ జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా చేతులమీదుగా ప్రశంచా పత్రంతో పాటు మెమోంటో అందుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి బాలాజీ రావు, కావలి ఎమ్మెల్యే దగ్గుమాటి వెంకటకృష్ణా రెడ్డి,జడ్పి చైర్మన్ ఆనం అరుణమ్మ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఈ అవార్డు రావడానికి సహకరించిన పాఠశాల ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు,పాఠశాల సిబ్బంది కి ధన్యవాదములు తెలియజేశారు.

# మంత్రి లోకేష్ బాబును కలిసిన ఎమ్మెల్యే పాశం

**గూడూరు, అక్టోబర్ 7:**
నారావారిపల్లి గ్రామంలో ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు , రాష్ట్ర విద్యా శాఖ మాత్యులు లోకేష్ బాబు ను ప్రముఖ పారిశ్రామిక వేత్త కొండేపాటి గంగా ప్రసాద్‌తో పాటు గూడూరు శాసనసభ్యులు డాక్టర్ డాక్టర్ పాశం సునీల్ కుమార్ మర్యాద పూర్వకంగా కలిశారు.



మంత్రి లోకేష్ బాబుతో ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్, కొండేపాటి గంగా ప్రసాద్

# జొన్నవాడ పిహెచ్‌సిలో సమావేశం

**నెల్లూరు,అక్టోబర్ 7:**
చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్స్ స్కీము వారి ఆదేశాల మేరకు బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని జొన్నవాడ పి.హెచ్.సి లో అడ్వకసి మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ మీటింగుకి హెల్త ఎడ్యూకేటర్ సుబ్బారెడ్డి సార్ మరియు హెల్త సూపర్వజర్లు మరియు పి.హెచ్.సి స్టాప్ ఆషా వర్కర్లు,ఎ.యన్.యం లు, మరియు యం.యల్.హెచ్.పిలు, చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ అయినటు వంటి యల్.ఐతాంబ ( సి ఎల్ డబ్ల్యూ -12) పాల్గొని హెచ్.ఐ.వి.తో జీవిస్తున్న వారి పట్ల వివక్షత, చిన్న చూపు ఉండకూడదని మీటింగ్ లో చర్చించడం జరిగింది. గ్రామలలో వారికి తగిన వైద్యం అందించాలని అన్నారు.



సమావేశం నిర్వహించిన అధికారులు

# ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి ఉత్సవాలు

**భక్తిశ్రద్ధలతో జ్యోతుల ఉత్సవాలు**

**రోళ్ల, అక్టోబర్ 7 :**
రోళ్ల, గిరినాయకనపాళ్యం గ్రామాల్లో మంగళవారం వాల్మీకి మహర్షి జయంతి ఉత్సవాలు ఘనంగా చేపట్టారు. వాల్మీకి విగ్రహాలకు పూలమాల లేసి నివాళులు అర్పించారు.రామాయణ మహాభారతాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన ఏకైక మహా పురుషుడు వాల్మీకి మహర్షి అని అలాంటి మహానుభావునీ జయంతిని గ్రామీణ ప్రాంతాల్లో కూడా జరుపుకోవడం గమనార్హం. వాల్మీకి కులస్తులు మహిళలు జ్యోతులతో ఊరేగుతూ వాల్మీకి విగ్రహానికి పూజలు నిర్వహించారు. పండుగ వాతావరణంలో వాల్మీకి మహర్షి జయంతిని ఎంతో సంతోషంగా ఉందన్నారు. డప్పు వాయిద్యాల మధ్య జ్యోతులను తలపై మోసుకొని ఊరేగింపుగా వాల్మీకి చిత్రపటానికి పుష్ప అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలు ఆయా గ్రామాలలో వాల్మీకి కులస్థులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో సింగల్ విండో అధ్యక్షులు దాసిరెడ్డి, మండల పార్టీ కన్వీనర్ జి కె ఈరన్న, ఏపీఐఐ సి డైరెక్టర్ రామక్రిష్ణ, మాజీ క్లస్టర్ ఇంచార్జ్ భరత్, పంచాయతీ అధ్యక్షులు నాగేంద్ర, శ్రీనివాస్,కిరణ్, ప్రదీప్, ఈరన్న, తదితరులు పాల్గొన్నారు.



జ్యోతులను అర్పిస్తున్న మహిళాలు



వాల్మీకి జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న నాయకులు వాల్మీకి కులస్థులు

# వాల్మీకి జీవిత ప్రస్థానం నేటి యువతకు గొప్ప సందేశం

**బత్తలపల్లి, అక్టోబర్ 7:**
ఒకప్పుడు బోయవాడిగా ఉండి, తపస్సుతో ఆదికావ్యమైన రామాయణాన్ని రచించి మహర్షిగా మారిన వాల్మీకి జీవిత ప్రస్థానం నేటి యువతకు గొప్ప సందేశం అని పలువురు వాల్మీకి నాయకులు కొనియాడారు.ఆ స్ఫూర్తిని రగిలిస్తూ, బత్తలపల్లి మండలంలో మంగళవారం వాల్మీకి జయంతి వేడుకలు కన్నుల పండుగగా జరిగాయి.?మండల కేంద్రంలోని నాలుగు రోడ్ల కూడలిలో వాల్మీకి యువసేన ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో, మహర్షి చిత్రపటాన్ని అందంగా అలంకరించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. 'వాల్మీకి జీవిత లక్ష్య సాధన' అనే సందేశాన్ని ఆవిష్కరిస్తూ కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. అనంతరం, వాల్మీకి చిత్రపటాన్ని గ్రామంలో ఘనంగా ఊరేగించారు. యువకులు, సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొని జై వాల్మీకి నినాదాలతో హోరెత్తించారు.?ముఖ్యంగా, ఈదుల ముష్టూరులో వాల్మీకి సోదరులు జ్యోతులు బోనాలు నిర్వహించి, భక్తి శ్రద్ధలను చాటుకున్నారు. ఆ తర్వాత అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ద్వారా మహర్షి బోధించిన సేవాతత్వాన్ని ఆచరించారు. అదేవిధంగా అప్పరాచెరువు, రాఘవంపల్లి సహా పలు గ్రామాల్లో వాల్మీకి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో వాల్మీకి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఎంపీడీవో నరసింహనాయుడు, ఉప మండల పరిషత్ అభివృద్ధి అధికారి క్రిష్టప్ప, పంచాయతీ కార్యదర్శులు ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



బత్తలపల్లిలో వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూజలు నిర్వహిస్తున్న వాల్మీకి సోదరులు



ఈదుల ముష్టూరులో మహర్షి ఆదికవి వాల్మీకికి బోనాలు నిర్వహిస్తున్న గ్రామస్తులు



వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాల లేసి పూజలు చేస్తున్న దృశ్యం

## వైభవంగా వాల్మీకి మహర్షి జయంతి

**నల్లమాడ, అక్టోబర్ 7:**
మండల పరిధిలోని రెడ్డిపల్లి, వంకర కుంట గ్రామాల్లో మంగళవారం మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వంకర కుంట గ్రామంలోని వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు. రెడ్డిపల్లి లో వాల్మీకి ఈరాతి నాగరాజు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని ఆంగ్ల ఉపాధ్యాయుడు సోమశేఖర్, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు పోతులయ్య వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఆదికవి మహర్షి వాల్మీకి భారతదేశానికే స్ఫూర్తిదాయకులని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలి

**వాల్మీకి నాయకుడు కెఎన్ రమేష్..**

**అగళి, అక్టోబర్ 7:**
వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని వాల్మీకి నాయకుడు కోడిపల్లి కేఎన్ రమేష్ కోరారు. ంరామాయణ రచయిత ఆదికవి వాల్మీకి జయంతి పురస్కరించుకొని మంగళవారం మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో మహర్షి వాల్మీకి విగ్రహాలకు నివాళులర్పించి ఘనంగా వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా కోడిపల్లి కే ఎన్ రమేష్ మాట్లాడుతూ రాజకీయ ఉద్దండుడు, నాలుగు సార్లు సీఎం పీఠాన్ని అధిరోహించిన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు చొరవ తీసుకుని వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలన్నారు. రాష్ట్రంలో వాల్మీకులు ఐదు జిల్లాల్లో ఎస్టీలు గాను ఎనిమిది జిల్లాల్లో బీసీలుగాను కొనసాగుతున్నారు. ప్రాంతీయ వ్యత్యాసాలను తొలగించి వాల్మీకులను ఎస్టీలుగా గుర్తించాలని అలాగే కేంద్రంలో ఉన్న ప్రభుత్వంతో మనం జతకట్టాం కాబట్టి కేంద్ర ప్రభుత్వంతో కూడా మీరు మాట్లాడి ఇక్కడ మన రాష్ట్రంలో అసెంబ్లీలో తీర్మానం చేసి పార్లమెంటుకు పంపి శీతాకాల సమావేశాల్లో వాల్మీకుల ఎస్టీ బిల్లును ఆమోదించాలని మన రాష్ట్రంలో ఉన్న 70 లక్షల వాల్మీకులు తరుపున కూటమి ప్రభుత్వం ఎన్డీఏ ప్రభుత్వంన్నీ మనస్ఫూర్తిగా కోరుతున్నాం.ఎన్నో ఏళ్ల తరబడి మన వాల్మీకి కులస్థులు ఎక్కువగా తెలుగుదేశం పార్టీకి మద్దతుగా నిలిచి మీ విజయంలో కీలకంగా వాల్మీకులు వ్యవహరించారన్న విషయం మీరు మర్చిపోకూడదని మనస్ఫూర్తిగా మీకు తెలియజేస్తున్నాం.మా పై దయవుంచి వాల్మీకి కులస్తుల్ని ఎస్టి జాబితాల్లో చేర్చాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం. అలాగే మొన్నటి అసెంబ్లీ లో వాల్మీకులను ఎస్టి జాబితాలో చేర్పించుట గురించి మాట్లాడిన మన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు కి కాలువ శ్రీనివాస అన్నకి వాల్మీకి కులస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే రాబోయే రోజులలో ఇలాగే కృషి చేస్తూ మన జాతిని ఎస్టీ వర్గంలో చేర్చాలని కోడిపల్లి కెఎన్ రమేష్ వాల్మీకి నాయకుడు కోరారు.



వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న కోడిపల్లి కే ఎన్ రమేష్

# వ్యసనాలకు దూరంగా ఉంటేనే అభివృద్ధి సాధ్యం

**మడకశిర సీఐ రాజ్ కుమార్.**

**అగళి, అక్టోబర్ 7:**
మండల పరిధి లోని నరసంబూది గ్రామం లో మంగళవారం రాత్రి సిఐ రాజకుమార్ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ ఎస్ఐ వీరేష్ గ్రామసభ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో అందరూ వ్యసనాలకు దూరంగా ఉంటే కుటుంబం తద్వారా గ్రామం అభివృద్ధి చెందడం సాధ్యమవుతుందని అన్నారు.మట్కా,పేకాట,కోడి పందాలు,తాగుడు తదితర వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఫ్యాక్షన్,గొడవలు, కక్షలు కార్పణ్యాలకు దూరంగా ఉండి కుటుంబాలు అభివృద్ధి పిల్లల విద్య అభివృద్ధికి పాటుపడాలని అన్నారు. పిల్లలకు మనం ఇచ్చే ఆస్తి చదువేనని పేర్కొంటూ చదువుతో వచ్చే విలువల గురించి వివరించారు. అదేవిధంగా సైబర్ నేరాలు,ఫోక్సో, రోడ్డు ప్రమాదాలు,శక్తియాప్ తదితర వాటి గురించి కూలంకుశంగా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలతోపాటు స్థానిక పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



గ్రామ ప్రజలతో మాట్లాడుతున్న సిఐ రాజ్ కుమార్, ఎస్సై వీరేష్



మాట్లాడుతున్న సిఐ రాజ్ కుమార్, ఎస్సై వీరేష్

## సూపర్ జీఎస్టీ సూపర్ సేవ్ కార్యక్రమం

**అనంతపురం రూరల్, అక్టోబర్ 7:**
జీఎస్టీ తగ్గింపు వల్ల ప్రభుత్వానికి ఎనిమిది వేల కోట్ల రూపాయలు భారం పడిందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. ప్రభుత్వానికి ఇంత భారం అయినప్పటికీ ప్రజల కోసం దీనిని అమలు చేసినట్లు చెప్పారు. రాప్తాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో సూపర్ జీఎస్టీ-సూపర్ సేవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు

**రోళ్ల, అక్టోబర్ 7:**
మండల పరిధిలోని కొత్తపా ళ్యం గ్రామంలో కొత్త తిరుపతిగా పేరుగాంచిన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో మంగళవారం ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి రోజు స్వామికి వివిధ పూలమాలలతో ంగా అలంకరణ చేసి పూజలు నిర్వహించడం ఆనవాయితీ అందులో భాగంగా మంగళవారం స్వామికి గంగాజలంతో శుభ్రం చేసి వివిధ పూలమాలతో ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు నైవేద్యం తో పాటు కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు శ్రీదేవి భూదేవి సమేతంగా శ్రీ వెంకటేశ్వరస్వామి స్వామికి ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు గోవిందరాజులు ఘనంగా పూజలు నిర్వహించారు అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వినియోగంచేపట్టారు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## ఒంటరి మహిళలకు నిత్యావసర సరుకులు పంపిణీ

**రొళ్ల, ఆగష్టు 7 :**
ఒంటరి మహిళలకు ఆర్డీటి ఆధ్వర్యంలో మంగళవారం నిత్యావసర సరకులను పంపిణీ చేశారు. ఆర్ డి టి సంస్థ నిరుపేదల కోసం అనేక సేవలు అందిస్తుందని మండల వైద్యాధికారిణి సృజన పేర్కొన్నారు మంగళవారం ఆర్డిటి సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఒంటరి మహిళల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ30సం.లు పై బడిన ఒంటరి మహిళలు తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని కోరారు.ఆర్డిటి సంస్థ ఏటీఎల్ ఓబులేషు మాట్లాడుతూ ఒంటరి మహిళలు ఎలాంటి ఆసరా లేకపోవడం తో ఆర్ డి టి సంస్థ వారి పిల్లల చదువు, భవిష్యత్ బాధ్యత తీసుకొని,అందుకు ఆర్డిటి సంస్థను ఇచ్చే సంక్షేమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అనంతరం రొళ్ల,అగళి మండలాలకు చెందిన ఒంటరి మహిళలకు ఒక్కొక్కరికి 10 కిలోల బియ్యం,4 కిలోల రాగులు,4 కిలోల కందిపప్పు 2 లీ. వంటనూనె,నిత్యవసర వస్తువులు మొత్తం 49 ఒంటరి మహిళలకు అందించారు.ఈ కార్యక్రమంలో ఆర్డిటి సిబ్బంది పాల్గొన్నారు..



సమావేశంలో మాట్లాడుతున్న ఎటిఎల్ ఓబులేసు



ఒంటరి మహిళలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్న దృశ్యం

## తహశీల్దార్ కార్యాలయంలో వాల్మీకి జయంతి వేడుకలు

**ముదిగుబ్బ, అక్టోబర్ 7:**
ముదిగుబ్బ తహశీల్దార్ కార్యాలయంలో మంగళవారం మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు జరిగాయి. తహశీల్దార్ నారాయణస్వామి మొదట వాల్మీకి చిత్రపటానికి పూలమాలవేసి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోకానికి ఆదర్శ ప్రాయుడైన శ్రీరాముడు చరిత్రను రామాయణం కావ్యంగా రచించి వాల్మీకి మహర్షి యుగాపురుషుడిగా నిలిచి పోయాడని తెలిపారు. కుల మతాలకతీతంగా శ్రీరాముడు ఆదర్శాన్ని లోకానికి తెలిపిన మహర్షి వాల్మీకి ఔన్నత్యాన్ని కొనియాడారు. అదేవిధంగా హైస్కూలు కూడలిలో గల వాల్మీకి విగ్రహానికి టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ తుమ్మల మనోహర్ పూలమాలలు వేసి పూజలు చేశారు. అనంతరం మహర్షి రచించిన రామాయణం గొప్ప జ్ఞానంతో పాటు మానవుల్లో అన్ని బంధాలకు ఆదర్శంగా నిలుస్తుంది అన్నారు. మహర్షి మహెూన్నత వ్యక్తిగా వివరిస్తూ సంస్కృతంలో మొదటి కవి వాల్మీకని ఆయన రచించిన రామాయణం ప్రతి వ్యక్తి చదివి ఆచరించాలని కోరారు. మండలంలోని వాల్మీకి సంఘం సభ్యులు, సిపిఐ నాయకులు వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి నమాస్కరించుకున్నారు.



వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం



ఉద్యాన పంటలపై రైతులకు వివరిస్తున్న హార్టికల్చర్ అధికారి ప్రతాపరెడ్డి

# ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి ఉత్సవాలు

**జ్యోతులతో మహిళల ఊరేగింపు ..**

**అమరాపురం, అక్టోబర్ 7:**
అమరాపురంలో వాల్మీకి మహర్షి జయంతి ఉత్సవాలు గ్రామీణ ప్రాంతాల్లో జరుగుతున్నాయి. మండల పరిధిలో కెంకేర ,హాలుకూరు, అమరాపురం గ్రామాల్లో మంగళవారం వాల్మీకి మహర్షి జయంతి ఉత్సవాలు జరిగాయి. రామాయణ మహాభారతాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన ఏకైక మహా పురుషుడు వాల్మీకి మహర్షి అని అలాంటి మహానుభావునీ జయంతిని గ్రామీణ ప్రాంతాల్లో కూడా జరుపుకోవడం గమనార్హం. వాల్మీకి కులస్తులు వారి మహిళలు జ్యోతులతో ఊరేగుతూ వాల్మీకి విగ్రహానికి పూజలు నిర్వహించారు. పండుగ వాతావరణం నెలకొని చిన్నపిల్లలతోపాటు మహిళలు ఎంతో సంతోషంగా వాల్మీకి మహర్షి జయంతిని జరుపు కొన్నారు. డప్పు వాయిద్యాల మధ్య జ్యోతులను తలపై మోసుకొని ఊరేగింపుగా వాల్మీకి చిత్రపటానికి పుష్ప అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలు ఆయా గ్రామాలలో వాల్మీకి యువక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేశారు.



వాల్మీకి విగ్రహానికి పూలమాలలు పూజలు నిర్వహిస్తున్న దృశ్యం



శ్రీ ఆంజనేయ స్వామికి పూజలు నిర్వహిస్తున్న వాల్మీకి కులస్తులు. హల్కూర్ గ్రామంలో వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి పూజలు నిర్వహిస్తున్న వాల్మీకి కులస్తులు. కెంకేర గ్రామంలో కళాశాలతో మహిళల ఊరేగింపు



వాల్మీకి జయంతి వేడుకల్లో పాల్గొన్న వాల్మీకి సోదరులు

## అగళిలో ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

**అగళి, అక్టోబర్ 7 :**
రామాయణం రచించి శ్రీరాముడి గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను వాల్మీకి సోదరులు ఘనంగా జరుపుకున్నారు. మండలకేంద్రం లో మంగళవారం వాల్మీకి జయంతి వేడుకలను పురస్కరించుకొని వేద పండితుల ద్వారా ప్రత్యేక పూజలు,వ్రతం చేయించి వేద మంత్రాలతో వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించి నివాళులర్పించారు. అనంతరం భక్తాదులకు తీర్థ ప్రసాదాలు అందించారు వాల్మీకి సోదరులు అన్నదాన కార్యక్రమం ఓపన్న కుటుంబం లింగప్ప కాటప్ప శివప్రసాద్ రాజన్న మంజునాథ్ అంతరాష్ట్ర కోఆర్డినేటర్ కృష్ణ నాగరాజు మహేష్ కరియన్న రామి మల్లికార్జున్ రాము గంట నాగరాజు మాజీ ఎంపిటిసి సీనప్ప జగ రమేష్ అగళి మండలంలోని వాల్మీకి సోదరులు చేపట్టారు

# సేంద్రియ ఎరువుల వాడకం పెంచాలి

**మండల వ్యవసాయ అధికారి లోకేశ్వర్ రెడ్డి ..**

**నంబులపూలకుంట, అక్టోబర్ 7:**
మండలంలోని గోపాలపురం , వెలిచెలమల గ్రామాల్లో మండల వ్యవసాయ అధికారి వి. లోకేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా రైతు శ్రీ భాస్కర్ రెడ్డి మరియు ఈ.నారాయణ నాయక్ సాగు చేస్తున్న మామిడి తోటలను ఉద్యాన అధికారి ప్రతాప్ రెడ్డి సందర్శించి మామిడి తోటల చీడపీడలు మరియు యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. అలాగే ఉద్యాన అధికారి మాట్లాడుతూ నేలల ఆరోగ్యం కాపాడుకోవడానికి, జీవన ఎరువుల వాడకం, పచ్చి రొట్టెల ఎరువుల వాడకం, మల్చింగ్ విధానం పాటించడం, చెరువు మట్టి తోలుకోవడం, పొలం గట్లు ఏర్పాటు చేయడం, పశువుల ఎరువుల వాడకం మరియు వేస్ట్ డీకంపోజర్ వాడకంపై అవగాహన కల్పించారు. అలాగే టమోటా, దోస, కర్బూజా వంటి పంటలలో రసాయనిక ఎరువుల వాడకాన్ని తగు మోతాదులోనే వాడుతూ, పై తెలిపిన జీవన ఎరువులను వాడి పెట్టుబడి ఖర్చులను తగ్గించుకొని తద్వారా అధిక దిగుబడులు మరియు లాభాలు పొందగలరని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిరికల్చర్ అసిస్టెంట్ మాట్లాడుతూ షెడ్డు నిర్మాణం, మల్బరీ పెంపకం చేపట్టే రైతులు సబ్సిడీ వివరాల కొరకు 9848177857 కు ఫోన్ చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి మాట్లాడుతూ సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్ పైన అమలు సందర్భంగా 12 మరియు18% గా ఉండే వ్యవసాయ పనిముట్లు మరియు పరికరాలను ఇప్పుడు5% జీఎస్టీ కి కుదించడం వలన రైతుకు కొనుగోలు భారం తగ్గుతుంది గనుక ఈ అవకాశాన్ని అందరిని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. అలాగే ఈ-పంట నమోదు ఈనెల 25 లోపు ఈ-కేవైసీ తో కలిపి పూర్తి చేయించుకోవాలని రైతులకు తెలియజేశారు. అలాగే మండలంలో ఎక్కడా ఎరువుల కొరత లేదని సమృద్ధిగా యూరియా (150%వీం% ) మరియు కాంప్లెక్స్ (100%వీం% )లు అందించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎఫ్ఇఎస్ ఫీల్డ్ కోఆర్డినేటర్ మణి సుధ, సుభాషిణి, మహేష్ నాయక్, రైతు సేవా కేంద్రం సిబ్బంది రాధ, వైస్ సర్పంచ్ వెంకటయ్య, బసిరెడ్డి, రమణయ్య మరియు రైతులు పాల్గొన్నారు.

## ఆశా డే కార్యక్రమం

**యాడికి, అక్టోబర్ 7 :**
యాడికి. రాయలచెరువు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం జిల్లా మలేరియా అధికారి ఓబులు ఆధ్వర్యంలో ఆశా డే కార్యక్రమం నిర్వహించారు. ఆయన సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామలలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమం నిర్వహించాలని, ఇళ్లలోని ఓవర్ హెడట్యాంకులను, బయట ఉన్న తొట్టి లను పరిశీలించి దోమల లార్వా ను అబౌట్ స్ప్రే చేయాలని. , ఇంటి ఆవరణంలో గల పాత టైర్ల, తాగి పడేసిన టెంకాయ బోండాల నందు తాగి పడే సిన టీ కప్పులు నందు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని హితవు పలికారు . యాడికి. రాయల చెరువు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ల్యాబ్లను పరిశీలించి ల్యాబ్ టెక్నీషియన్లకు పలు సూచనలు సలహాలు అందించారు. గ్రామాలను ఆశా కార్యకర్తలు జ్వరం వచ్చిన ప్రతి ఒక్కరిని రక్తప రీక్ష కోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పంపాలన్నారు. ఈ కార్యక్రమంలో తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసులు రాయలచెరువు ఎంపీహెచ్వో రామచంద్రనాయక్ యాడికి పి ఎస్ సి సి హెచ్ ఓ జుబేదా సూపర్వైజర్లు షబ్బీర్ అహ్మద్ రాంప్రసాద్ గౌడ్ సైదా బేగం శోభకుమారి ఆరోగ్య సిబ్బంది శరత్ మద్దిలేటి మైనుద్దీన్‌లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.


రాయల చెరువులో ల్యాబ్ రికార్డులను పరిశీలిస్తున్న జిల్లా మలేరియా అధికారి ఓబులు


యాడికి రాయల చెరువులో ఆశ కార్యకర్తలకు అవగాహన కలిగిస్తున్న జిల్లా మలేరియా అధికారి ఓబులు

## శీర్పిలో ఘనంగా శ్రీ వాల్మీకి మహర్షి జయంతి

### కళశాలతో మహిళల ఊరేగింపు..

**బెళుగుప్ప, అక్టోబర్ 7:**
బెళుగుప్ప మండలం పరిధిలోని శీర్పి గ్రామంలో మంగళవారం రామాయణాన్ని రచించిన ఆదికవి శ్రీ వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు వాల్మీకి సోదరుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం ఉదయమే శ్రీ వాల్మీకి మహర్షి విగ్రహం వద్ద వివిధ రకాల పూలతో ప్రత్యేకంగా అలంకరించారు. వాల్మీకి కుటుంబ మహిళలు పెద్ద ఎత్తున కలశాలతో ఊరేగింపుగా విగ్రహం వద్దకు చేరుకున్నారు. వాల్మీకి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో అర్చకుల చేత శ్రీ వాల్మీకి మహర్షి విగ్రహానికి పంచామృతాభిషేకం చేశారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. శ్రీరామచంద్రుడి జీవిత చరిత్ర అయిన రామాయణాన్ని రచించి ఎంతోమందికి ఆదర్శంగా నిలిచారని పలువురు వాల్మీకి పెద్దలు పేర్కొన్నారు. సాయంత్రం శ్రీ వాల్మీకి మహర్షి చిత్రపటాన్ని ప్రత్యేకంగా అలంకరించిన ట్రాక్టర్ లో ఉంచి భజనలు, డీజే డ్యాన్సులతో గ్రామంలో పెద్ద ఎత్తున ఊరేగింపు నిర్వహించారు. గ్రామంలో వాల్మీకి కుటుంబాలలో బంధువులతో పండుగ వాతావరణం నెలకొంది.


శ్రీ వాల్మీకి మహర్షి భారీ చిత్రపటంతో ఊరేగింపు


శ్రీ వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా విగ్రహానికి వివిధ రకాల పూలతో పూజలు నిర్వహించిన వాల్మీకి సోదరులు కళాశాలతో విగ్రహం వద్దకు ఊరేగింపుగా వస్తున్న దృశ్యం


అన్నదానం చేస్తున్న దృశ్యం

## పేదలకు అన్నదానం

**అనంతపురం రూరల్, అక్టోబర్ 7:**
నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం ఆధ్వర్యంలో చైర్పర్సన్ శ్రీమతి.డాక్టర్ .ఎస్. నిర్మలమురళి అనంతపురంలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద పేదలకు అన్నదానం చేశారు. శబరినాథ్ జయంతి సందర్భంగా వారి సతీమణి శ్రీమతి అనిత, కుమార్తె అక్షర, కుమారుడు అద్వైత్, తల్లి శ్రీమతి ధనలక్ష్మి సహకారంతో ప్రభుత్వ ఆసుపత్రి వద్ద అన్నదాన కార్యక్రమము చేసామన్నారు. ఈ సందర్భంగా నిర్మలమురళి మాట్లాడుతూ అనారోగ్య సమస్యలతో సుదూర ప్రాంతాల నుంచి వస్తున్న ప్రజల ఆకలి తీర్చడం సంతోషంగా ఉందన్నారు. అవసరంలోనూ ఆపదలోనూ ఉన్నవారికి సహాయం చేయాలని కోరారు. ఇవాళ దాదాపు 150 మందికి పైగా అన్నదానం చేసామన్నారు. పేదల ఆకలి తీర్చడం అదృష్టంగా భావించి వీలున్న ప్రతి ఒక్కరు అన్నదానం చేయాలని కోరారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు ఓబుళపతి, నబిరసూల్, చంద్రశేఖర్ గారు, ( రవి కుమార్, శ్రీరామకృష్ణ దామోదర్ తదితరులు పాల్గొన్నారు.


శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి.

## నయన మనోహరం సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణం

**అనంతపురం కల్చరల్, అక్టోబర్ 7:**
శ్రీ వల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణం నాయన మనోహరంగా సాగింది. శారద నగర్ లోని శ్రీ శివ బాలయోగి మహారాజ్ ఆశ్రమం నందు నవరాత్రులలో భాగంగా ఉదయం శ్రీవల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి మూలవిరాట్యులకు పంచామృత సుగంధ ద్రవ్యాలతో అభిషేకాలు నిర్వహించారు. అనంతపురం కళ్యాణమండపంలో హిందూ సంప్రదాయ ప్రకారం కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో అరవింద్, దేవరాజ్,,మల్లికార్జున, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు

## తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాల్లో ఘనంగా వాల్మీకి జయంతి ఉత్సవాలు

**బెళుగుప్ప, అక్టోబర్ 7:**
రామాయణాన్ని రచించిన ఆదికవి శ్రీ వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించడంతో మంగళవారం బెళుగుప్ప తహసిల్దార్, ఎంపీడీవో కార్యాలయాలలో శ్రీ వాల్మీకి మహర్షి జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.టీడీపీ జిల్లా కార్యదర్శి బోయ మల్లికార్జున, తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ అనిల్ కుమార్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో లక్ష్మీనారాయణ వారి సిబ్బందితో కలసి సర్ ఈ వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి, ఆయన జీవిత విశేషాలు, ఘనత ను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అనిల్ కుమార్, ఎంపీడీవో లక్ష్మీనారాయణ, టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున, డిప్యూటీ తహసిల్దార్లు మధుసూదనరావు గురుబ్రహ్మ, ఆర్ఐ నగేష్, వీఆర్వోలు, ఎంపీడీవో కార్యాలయపు సిబ్బంది ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.


తహసిల్దార్ కార్యాలయంలో వాల్మీకి జయంతి నిర్వహిస్తున్న తహసిల్దార్ అనిల్ కుమార్, ఇతర అధికారులు, టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున


ఎంపీడీవో కార్యాలయంలో వాల్మీకి జయంతి నిర్వహిస్తున్న ఎంపీడీవో లక్ష్మీనారాయణ , అధికారులు సిబ్బంది టీడీపీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున

## మండల వ్యాప్తంగా ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

**యాడికి, అక్టోబర్ 7 :**
మండలంలోని యాడికి. రాయలచెరువు. చందన తదితర గ్రామాలలో మంగళవారం వాల్మీకి జయంతి వేడుకలను వాల్మీకి సంఘం సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అన్నదమ్ముల అనుబంధం గురించి , ఒకే మాట ఒకే బాణం ఒకే సీత అనే తత్వమును ప్రపంచానికి చాటిన మహనీయుడు , అయోధ్య నగరానికి రాజైన దశరథ మహారాజు కుమారుడిగా శ్రీరాముడి గాథను రచించి , ఆయన అడుగుజాడలలో నడిచేలా తీర్చిదిద్దిన మహనీయుడు వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా ఆయా గ్రామాలలో వాల్మీకి సంఘం సభ్యులు వాల్మీకి విగ్రహానికి పూలమాలలు సమర్పించి అనంతరం పెద్ద ఎత్తున అన్నదానం నిర్వహించారు. సాయంత్రం ఆయన విగ్రహాన్ని ప్రత్యేక వాహనంలో ఉంచి డప్పు వాయిద్యాలతో మేళతాళాలతో బాణసంచా కాలుస్తూ రామాయణాన్ని రచించిన వాల్మీకి మహర్షినీ స్తుతిస్తూ ఆయన జయంతి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. రాయల చెరువులో ప్రత్యేకంగా వాల్మీకి సంఘం సభ్యులు తలారి శివయ్య సుధాకర్ బాలరాజు మెకానిక్ బాబు చలమయ్య మెకానిక్ రామయ్య విశ్వనాథ్ రామాంజి నాగేష్ ఆదినారాయణ కృష్ణయ్య ల ఆధ్వర్యంలో వాల్మీకి జయంతి వేడుకలు అట్టహాసంగా జరిగాయి.


అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం


వాల్మీకి విగ్రహానికి పూలమాల వేస్తున్న సంఘం సభ్యులు.

## వీరభద్రస్వామిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

**యాడికి, అక్టోబర్ 7 :**
పెద్దవడుగూరు మండల కేంద్రంలో మంగళవారం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పర్యటించారు. మండల కేంద్రంలోని వీరభద్ర స్వామి గుడి ప్రారంభోత్సవ కార్యక్రమంలోఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీరభద్ర స్వామి ఆలయంలో మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ప్రత్యేక పూజలు చేసి స్వామి వారిని దర్శించుకున్నారు. మండల వైసీపీ నాయకులు. కార్యకర్తలు ప్రజలు. భక్తులు పాల్గొన్నారు.


మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డికి స్వాగతం పలుకుతున్న పెద్దవడుగూరు వైసీపీ నాయకులు.


స్వామివారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో పౌర్ణమి

**యాడికి, అక్టోబర్ 7 :**
యాడికి మండల కేంద్రంలోని వైశ్యవీధిలో ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి శాలలో మంగళవారం కౌముది పౌర్ణమి సందర్భంగా అమ్మవారికి పౌర్ణమి పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతి పౌర్ణమి లాగానే 11 దంపతుల చేతుల మీదగా శ్రీ రమా సత్యనారాయణ స్వామి వ్రతం ఘనంగా నిర్వహించారు పెద్ద ఎత్తున వచ్చిన భక్తాదులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు శ్రీ రమా సత్యనారాయణ స్వామికి జై అంటూ ఆలయ ప్రాంగణమంతా మారు మోగింది ఈ కార్యక్రమం యాడికి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు.


యాడికి అమ్మవారిశాలలో రామ సత్యనారాయణ స్వామి వ్రతం చేస్తున్న భక్తులు.


అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు.
అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

## జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన బెళుగుప్ప విద్యార్థినులు

**బెళుగుప్ప, అక్టోబర్ 7:**
బెళుగుప్ప జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించిన పూర్వ గర్భధారణ మరియు గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షల నిషేధిత చట్టం పై వివిధ పోటీలలో విద్యార్థులు మంచి ప్రతిభను కనబరిచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు డివైఈవో మల్లారెడ్డి, ఎంఈఓ 2 హరికృష్ణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం బెళుగుప్ప లో నిర్వహించిన మండల స్థాయి పూర్వ గర్భధారణ మరియు గర్భస్థ పిండలింగ నిర్ధారణ పరీక్షల నిషేధిత చట్టం పై వకృత్వపు పోటీలలో మొదటి స్థానంలో బెళుగుప్ప హై స్కూల్ విద్యార్థిని కె.ఐశ్వర్య, ద్వితీయ స్థానంలో ఎస్, ధనలక్ష్మి, వ్యాసరచన పోటీలలో కాలువపల్లి హై స్కూల్ విద్యార్థిని స్వాతి ప్రియ మొదటి స్థానంలో, బెళుగుప్ప హై స్కూల్ విద్యార్థిని వై. ఉషశ్రీ ద్వితీయ స్థానంలో, పోస్టర్ మేకింగ్ పోటీలలో బెళుగుప్ప హై స్కూల్ విద్యార్థిని వై. అనుశ్రీ మొదటి స్థానంలో, యలగలవంక హై స్కూల్ విద్యార్థిని వి. అనన్య ద్వితీయ స్థానంలో నిలిచారు. వీరు నేడు అనంతపురం సైన్స్ సెంటర్లో నిర్వహించే జిల్లా స్థాయి పోటీలలో పాల్గొంటారని వారు తెలిపారు.


జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైన బెళుగుప్ప హైస్కూల్ విద్యార్థినులు అనుశ్రీ, ఉషశ్రీ, ఐశ్వర్య, ధనలక్ష్మి

## ఆటో, మ్యాక్సీ క్యాబ్, మోటార్ క్యాబ్ డ్రైవర్లకు కూటమి ప్రభుత్వం చేయూత

### డ్రైవర్ల కళ్ళల్లో ఆనందం.. కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన ఆటో డ్రైవర్లు..

**బెళుగుప్ప, అక్టోబర్ 7:**
ఎన్నికల సమయంలో చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆటో డ్రైవర్లను ఆదుకుంటామని ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని టీడీపీ సీనియర్ నాయకులు తగ్గుపర్తి రాధాకృష్ణ, మాజీ ఎంపీటీసీ కంచిరాముడు, నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘం రాయలసీమ కన్వీనర్ ఎం. ధనుంజయ పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రమైన బెళుగుప్ప లో ఆటో డ్రైవర్లుకు కూటమి ప్రభుత్వం “ఆటో డ్రైవర్ల సేవలో “ పథకంతో 15000 రూపాయలను అందజేయడంతో కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ విగ్రహం వద్ద టీడీపీ సీనియర్ నాయకులు తగ్గుపర్తి రాధాకృష్ణ, మాజీ ఎంపీటీసీ కంచిరాముడు, నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘం రాయలసీమ కన్వీనర్ ఎం. ధనుంజయ, బిజెపి నాయకులు మనోహర్ లతో కలసి ఆటో డ్రైవర్లు కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతా కార్యక్రమం చేపట్టారు. నాయకులతో కలిసి ఆటో డ్రైవర్లు దివంగత ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే నిరుపేదల సంక్షేమం కోసం వేల కోట్ల రూపాయలతో అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపట్టారన్నారు అందులో భాగంగానే ఆటో రిక్షా మ్యాక్సీ క్యాబ్ మోటర్ క్యాప్ డ్రైవర్లకు ఏడాదికి 15000 రూపాయల ఆర్థిక సాయం అందించడానికి ఆటో డ్రైవర్ల సేవా పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. ఆటో డ్రైవర్ల సేవా పథకానికి ఏడాదికి 436 కోట్ల రూపాయలు ఖర్చవుతుందన్నారు.బెళుగుప్ప మండలం వ్యాప్తంగా ఆటో డ్రైవర్లకు 15వేల రూపాయలను అందించడం జరిగిందన్నారు. ఇంకా ఎవరైనా అర్హులైన వారు ఉంటే అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి వారికి కూడా న్యాయం చేస్తామన్నారు. అనంతరం ఆటో డ్రైవర్లు ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు తగ్గుపర్తి రాధాకృష్ణ, మాజీ ఎంపీటీసీ కంచిరాముడు, నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘం రాయలసీమ కన్వీనర్ ఎం. ధనుంజయ, ధనుంజయ రెడ్డి,బిజెపి నాయకులు మనోహర్, తెలుగు యువత నాయకులు శివ, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.


బెళుగుప్పలో ఆటో డ్రైవర్ల సేవలో పథకంత అమలు చేజేసిన కూటమి ప్రభుత్వానికి నాయకులతో కలసి కృతజ్ఞతలు తెలుపుతున్న ఆటో డ్రైవర్లు


బెళుగుప్పలో కృతజ్ఞతలు తెలుపుతున్న ఆటో డ్రైవర్లు



సమావేశమైన ఉపాధ్యాయులు

# 1998 ఎంటిఎస్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

**విజయవాడ ధర్నాచౌక్‌లో విజ్ఞాపన సభ విజయవంతం చేయండి.**

**రోళ్ల, అక్టోబర్ 7:**
1998 ఎం టి ఎస్ ఉపాధ్యాయులు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈనెల 11న విజయవాడ దర్నాచౌక్ లో నిర్వహించే విజ్ఞాపన సభను విజయవంతం చేయాలని ఉపాధ్యాయులు కోరారు. స్థానిక లక్ష్మినరసింహ స్వామి ఆలయంలో మంగళవారం ఉపాధ్యాయులు సమావేశం నిర్వహించారు. ఈ నెల 11 వతేది విజయవాడ దర్నాచౌక్ లో విజ్ఞాపన సభ కు అందరూ హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమం లో 98 డీస్సీ ఎం టి ఎస్ ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వానికి విన్నవించాలని తెలిపారు. 1.98 ఉపాధ్యాయులను క్రమబద్ధీకరించాలని ( రెగ్యులర్ ) చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల పదవి విరమణ వయస్సును 60 సం// నుండి 62 సంపించాలని 12నెలల జీతం ఇవ్వాలని, పదవీ విరమణ తరువాత 25000 పెన్షన్ ఇవ్వాలని, హెల్త్ కార్డు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కావున మడకశిర నియోజక వర్గంలో (అమరాపురం, గుడిబండ, రోళ్ళ, అగళి మండలాలు) పని చేస్తున్న ప్రతి 98 ఉపాధ్యాయుడు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.



టిడిపి నేత మృతికి నివాళులు అర్పించిన కుటమి నేతలు

# టిడిపి నేత పాపయ్య శెట్టి మృతికి నివాళులు

**రామకుప్పం, అక్టోబర్ 7:**
స్థానిక టిడిపి సీనియర్ నేత పాపయ్య శెట్టి అనారోగ్యంతో మృతి చెందాడు. మంగళవారం కూటమి నేతలు సమాచారం తెలుసుకొని ఆయన భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్ష మాజీ అధ్యక్షులు, వెంకటరమణ ఆనంద రెడ్డి, నేతలు టీవీ రవి, బాలరాజు, పద్మనాభ రెడ్డి, పద్మమ్మ, ఆదిల్, సుబ్రహ్మణ్యం, మురళి, మంజునాథ్, సురేష్, నరసింహులు, అంజి, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.



వాల్మీకి మహర్షి జయంతిలో పాల్గొన్న ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్

# ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి

**రామకుప్పం, అక్టోబర్ 7:**
మండలంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. మంగళవారం ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. మండలంలోని వాల్మీకి కులస్తులు వాల్మీకి మహర్షి చిత్రపటాన్ని ట్రాక్టర్లలో ఏర్పాటుచేసి మండలంలోని పలు గ్రామాల్లో ఊరేగించారు. మండల కేంద్రంలో కూటమితల కలిసి డబ్బులు, మంగళ వాయిద్యాలు టపాకాయలు, బాణాసంచా పేల్చి ఊరేగించారు. ఈ కార్యక్రమంలో టిడిపి అధ్యక్ష, మాజీ అధ్యక్షులు వెంకటరమణ, ఆనంద రెడ్డి, రెస్కో వైస్ చైర్మన్ విశ్వనాథ్, రామ్మూర్తి, రవి రెడ్డి, టీవీ రవి, బాలరాజు, మంజునాథ్ రెడ్డి, సురేష్, నవీన్, నరసింహులు, శంకరప్ప, కిట్టప్ప తదితరులు పాల్గొన్నారు.

## కూటమి పార్టీల ఐక్యతతోనే సుపరిపాలన

**కొత్త చెరువు, అక్టోబర్ 7:**
కూటమి పార్టీల ఐక్యతతోనే ఆంధ్రప్రదేశ్లో కూటమి ప్రభుత్వం సుపరిపాలన సాగిస్తోందని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. నియోజకవర్గంలోని కొత్తచెరువు మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటుచేసిన కొత్తచెరువు మార్కెట్ యార్డ్ పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డితోపాటు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, ఉమ్మడి జిల్లాల జనసేన అధ్యక్షులు అహుడా చైర్మన్ వరుణ్ ,బిజెపి జిల్లా అధ్యక్షులు శేఖర్ హాజరయ్యారు.

# పరిసరాల పరిశుభ్రత పాటించాలి

**మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ షమీఉల్లా ..**

**రోళ్ల, అక్టోబర్ 7:**
పరిసరాల పరిశుభ్రత పాటించాలి. మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ షమీఉల్లా పేర్కొన్నారు. రోళ్ళ మండలంలోని ఆరోగ్య కార్యకర్తలు,ఎం ఎల్ ఎచ్ పి లు, ఆశా లకు రత్నగిరి లోని హెల్త్ అండ్ వెల్ నెస్ సెంటర్ లో మంగళవారం ఆషా లకు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో సీజనల్ వ్యాధులు దోమల ద్వారా వ్యాపించే వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ షమీఉల్లా మాట్లాడుతూ ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడే కార్యక్రమం నిర్వహించడం వలన



మాట్లాడుతున్న సబ్ యూనిట్ మలేరియా అధికారి షమీవుల్లా



సీజనల్ వ్యాధులపై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

మలేరియా, డెంగీ, చీకున్ గున్యా సీజనల్ వ్యాధులు వ్యాపించ కుండా నియంత్రణ చేయవచ్చని తెలియజేసారు. వైద్యాధికారి డాక్టర్ మాట్లాడుతు గ్రామ ప్రజలకు దోమతెరలు వాడుట గురించి, వారానికి ఒకసారి ఇంటిలోని నిలువ నీటి పాత్రాలను శుభ్రం చేసి కొత్తగానీరు పట్టడం వలన దోమల లార్వాలను అరికట్టి తద్వారా దోమల పెరుగుదలను నియంత్రిచ్చ వచ్చని తెలియజేసారు. పగిలిన సీసాలలో, చిప్పలలో, విరిగిపోయిన ప్లాస్టిక్ వస్తువులలో ఓవర్హెడ్ ట్యాంకులలో నీరు నిలువ ఉండకుండా జాగ్రత్త లు తీసుకొనవలయు నని తెలియ జేసారు. ఆ తరువాత సీజనల్ వ్యాధులపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో షమీఉల్లా, సూపర్ వైసర్ శ్రీలక్ష్మీ, ఆరోగ్య కార్యకర్తలు వెంకట్రామి రెడ్డి, పవన్ కుమార్, ఆరోగ్య కార్యకర్తలు,లు ఎం ఎల్ ఎచ్ పి లు ,ఆశా లు పాల్గొన్నారు.

# రైతులు మేలైన యాజమాన్య పద్ధతులు పాటించాలి

**ఇనగలూరులో పొలంబడి కార్యక్రమం..**
**వ్యవసాయ అధికారి నాగరాజు ..**

అగళి, అక్టోబర్ 7 :
మండల పరిధిలోని ఇనగలూరు గ్రామంలో వ్యవసాయ అధికారి నాగరాజు ఆధ్వర్యంలో రైతులతో మంగళవారం రాగి పంటలో మేలైన యాజమాన్య పద్ధతులలో జరిగే పొలంబడి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ పొలంబడి కార్యక్రమంలో భాగంగా మట్టి నమూనా తీసే పద్ధతి మట్టి పరీక్ష ఏవిధంగా చేసుకోవాలి దానివల్ల కలిగే ఉపయోగాలు మట్టి పరీక్ష పత్రంపై



పొలంబడి కార్యక్రమంలో పాల్గొన్న వ్యవసాయ అధికారులు, రైతులు



పొలంబడి కార్యక్రమంలో పాల్గొన్న వ్యవసాయ అధికారులు, రైతులు

పూర్తి అవగాహన కల్పించడం జరిగింది. అదే విధంగా విత్తన శుద్ధి చేయడం వల్ల కలిగే లాభాల గురించి రాగి పంటలో నీటి యాజమాన్యం,కలుపు యాజమాన్యం, తెగుళ్లు,పురుగులు సమగ్ర యాజమాన్యం గురించి చాలా క్లుప్తంగా వివరించడం జరిగింది. అదేవిధంగా రాగిలో వచ్చేటటువంటి వివిధ రకాల తెగుళ్లు,పురుగుల గురించి రైతులకు ప్రత్యక్షంగా పొలంలోనే పరిశీలించి రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. రైతులు ప్రకృతి వ్యవసాయ పద్ధతులను పాటించి ఎక్కువ రసాయనాలు వాడకుండా అధిక దిగుబడిని పొందాలని, రైతు సోదరులు చిరుధాన్యాలను సాగు చేయాలని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సోదరులు,ప్రజాప్రతినిధులు రైతుసేవ కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి పర్యటన సందర్భంగా భద్రతా చర్యలపై సమీక్ష

**శ్రీశైలం, అక్టోబర్ 7:**
శ్రీశైలం మహా క్షేత్రంలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్లను ఈనెల 16న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దర్శించుకోనున్నారు. ప్రధాని శ్రీశైల పర్యటన ఏర్పాట్లపై ఐ జి పి ఆర్ కె రవికృష్ణ ఐపీఎస్ ఆధ్వర్యంలో శ్రీశైలంలోని దేవస్థాన పరిపాలన భవనంలో సంబంధిత పోలీసు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రధానమంత్రి రాక సందర్భంగా హెలిపాడ్స్ రూట్ బందోబస్తు పార్కింగ్ ప్రదేశాలు, ట్రాఫిక్ నియంత్రణపై తీసుకోవాల్సిన చర్యలు ముఖ్యమైన ప్రాంతాల్లో ఏర్పాటు చేయవలసిన పికేట్లు , చెక్ పోస్ట్ లు ప్రధానమంత్రి పర్యటించే ప్రదేశాలలో భద్రత కట్టుదిట్టంగా నిర్వహించేలాగా తీసుకోవలసిన చర్యలపై పోలీసు ఉన్నతాధికారులు సమీక్ష సమావేశం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ఆర్కే రవికృష్ణతో కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్, గ్రే హౌండ్స్ డిఐజి బాపూజీ ,నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షరన్, ప్రకాశం జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ,డిజిపి ఆఫీస్ అదిరాసింగ్ రానా, ఈజీ అశోక్ కుమార్, సి ఐ డి ఎస్ పి



ప్రధానమంత్రి పర్యటన పై భద్రతా చర్యల సమీక్షలో పాల్గొన్న పోలీస్ అధికారులు

శ్రీధర్ రావు, అదనపు ఎస్పీ యుగంధర్ బాబు, ఆత్మకూర్ డిఎస్పి రామంజి నాయక్, శ్రీశైలం సీఐ ప్రసాద్ రావు. నంద్యాల జిల్లా సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

# గర్భవతులు, బాలింతలకు అవగాహన సదస్సు

**ఎమ్మిగనూరు , అక్టోబర్ 7:**
ఎమ్మిగనూరు మండల పరిధిలో కె నాగలాపురం గ్రామంలో పోషణ మాసోత్సవాలు నిర్వహించారు. గ్రామంలో అంగనవాడి కేంద్రంలో గర్భవతులు బాలింతలు పిల్లల తల్లిదండ్రుల అవగాహన సదస్సు ఐసిడిసి ఆధ్వర్యంలో ఈ సదస్సు జరిగింది. సమావేశంలో అంగన్వాడి సూపర్వైజర్ కే నీలమ్మ మాట్లాడతూ గర్భవతులు బాలింతలే తీసుకోవలసిన మాంసము కృతులు గుడ్లు పాలు మంచి ఆహార పదార్థాలు తినాలని పుట్టిన ప్రతి బిడ్డకు



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

ముర్రపాలు తాపించాలని ఆమె తెలియజేశారు ఆరోగ్యకరమైన తగిన జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు. తల్లిలతో పాటు పిల్లలకు గర్భవతులు బాలింతలకుపౌష్టికాహారం అందించాలి గర్భవతులు బాలింతలకుకుడా మంచి వాతావరణంలో ఉంచాలన్నారు 8 వ రాష్ట్రీయ మాసం పోషణ వారోత్సవాలు అక్టోబర్ 16 వరకు జరుగుతాయి అన్నారు ఈ కార్యక్రమానికి ఐసిడిసి సూపర్వైజర్ కే నీలమ్మ అంగన్వాడి కార్యకర్త కె సునీత ఆయా , గర్భవతులు బాలింతలు మహిళలు పాల్గొన్నారు.



పౌష్టికాహారంపై గర్భిణులు, బాలింతలకు అవగాహన కల్పిస్తున్న అంగన్వాడి సూపర్వైజర్ కే నీలమ్మ



మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పిస్తున్న తహసిల్దార్ సుబ్బారావు కార్యాలయ సిబ్బంది

# మానవాళికి రామాయణం అందించిన ఆదికవి మహర్షి వాల్మీకి

**తహసిల్దార్ సుబ్బారావు.**

**అగళి, అక్టోబర్ 7 :**
మానవాళికి రామాయణం వంటి మహోత్తరమైన గ్రంథాన్ని అందించిన మహనీయుడు ఆదికవి మహర్షి వాల్మీకి అని తహసిల్దార్ సుబ్బారావు కొనియాడారు. మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం లో మంగళవార శ్రీ మహర్షి వాల్మీకి చిత్రపటానికి తహసిల్దార్ సుబ్బారావు, ఆర్ ఐ చంద్రశేఖర్,సి ఎస్ డి టి భాగ్యలక్ష్మి,పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ సుబ్బారావు మాట్లాడుతూ అధికారికంగా రాష్ట్ర ప్రభుత్వం నేడు రాష్ట్రవ్యాప్తంగా శ్రీ మహర్షి వాల్మీకి జయంతోత్సవంను నిర్వహిస్తోందన్నారు. చరిత్రలో, పురాణాల్లో మనం చిన్నప్పటి నుంచి చదువుకుంటూ పెరిగిన మహనీయుని గాధను మరొక్కసారి గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మానవుడు మారగలడనే దానికి వాల్మీకి మహర్షిని మించిన ఉదాహరణ మానవజాతి చరిత్రలో ఎక్కడ వెదికినా కనిపించదన్నారు. వేటతో జీవిస్తున్న ఆనాటి పరిస్థితుల నుంచి మరా మరా (అడవిలో ఆమరా ఆమరా) అని వేటాడుతూ రామాయణాన్ని రచించిన మహనీయుడుగా మారడం అనేది కష్టంతో కూడుకున్నదన్నారు. మానవాళికి రామాయణం లాంటి ఒక మహత్తరమైన గ్రంథాన్ని అందించిన మహానుభావుడు మహర్షి వాల్మీకియని పేర్కొన్నారు. వెనుకబడిన కులాలను అభివృద్ధి చేయడానికి రాయలసీమలో అత్యధిక జనాభాగా ఉన్న బోయ, వాల్మీకి సామాజిక వర్గానికి గుర్తింపు,మహర్షి వాల్మీకి ప్రపంచానికి అందించిన గ్రంథం అనేక సంవత్సరాల తర్వాత కూడా మానవ జీవన మార్గదర్శకానికి ఉపయోగపడు తోందన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కార్యాలయపు సిబ్బంది సీనియర్ సహాయకులు గురన్న వీఆర్వోలు సర్వేయర్లు వీఆర్ఏలు తదితర సిబ్బంది పాల్గొన్నారు

# పరిశ్రమల ఏర్పాటుకు భూములు ఇచ్చే రైతులను అన్ని విధాలా ఆదుకుంటాం

**ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్**

**రామకుప్పం, అక్టోబర్ 7:**
మండలంలోని మణింద్రం పంచాయతీలోని పరిశ్రమల ఏర్పాటుకు భూములు ఇస్తున్న రైతులకు అన్ని విధాల ఆదుకుంటామని ప్రభుత్వ విప్ ,ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ మణిరత్నం, కడ పిడి వికాస్ మర్మత్ పేర్కొన్నారు. మంగళవారం గ్రామంలో రైతులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ పంచాయతీలో ఇప్పటికే 367 ఎకరాలు రెండు సార్లు మినీ హెయిర్ స్ట్రిప్ నిర్మాణానికి భూములు అందించమన్నారు. ఇప్పుడు 6 వందల ఎకరాలు పరిశ్రమల ఏర్పాటుకు భూములు ఇస్తే ఎకరా, రెండు ఎకరాలు ఉన్న రైతులు తమ జీవన ఉపాధి కోల్పోతామంటూ, ససేమిరా భూముల ఇవ్వమని అధికారులకు, ప్రజా ప్రతినిధులకు విన్నవించారు. దీంతో 2 వందల ఎకరాలైన భూములు ఇవ్వాలని నేతల కోరారు. మూడు రోజుల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి చర్చించి రైతులను అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు మెంబర్ శాంతారామ్, ఆర్డీవో శ్రీనివాసరాజు, టిడిపి మండల అధ్యక్ష మాజీ అధ్యక్షులు వెంకటరమణ, ఆనంద రెడ్డి, రెస్కో చైర్మన్, వైస్ చైర్మన్ ప్రతాప్, విశ్వనాథ్ ,ఏఎంసీ చైర్మన్ రాజు, నేతలు సీతాపతి, రామ్మూర్తి, చలపతి ,చిన్నకృష్ణ, గుర్రప్ప వెంకట్రామ గౌడు, మహమ్మద్ రఫీ, రవి రెడ్డి, రామరాజు నాయక్, జ్ఞాన శేఖర్ తదితరులు పాల్గొన్నారు



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్

# సి.జె గవాయ్‌పై దాడి చేసిన న్యాయవాదిని శిక్షించాలి

**ఎమ్మిగనూరు , అక్టోబర్ 7:**
దళితుడైనందుకే సుప్రీంకోర్టు సిజెఐ బి.ఆర్. గవాయ్ పై సనాతన ధర్మాన్ని అవమానించారంటూ చెప్పుతో న్యాయవాది కిషోర్ రాకేష్ దాడికి యత్నించారని, దాడికి పాల్పడిన మతోన్మాద, మనువాద న్యాయవాదిని కఠినంగా శిక్షించాలని కోరుతూ కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక సోమప్ప సర్కిల్ నందు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ ఎమ్మిగనూరు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శిలు సప్పోగు తిమ్మన్న, కోటేకల్ , చిన్నప్పఆంధ్రప్రదేశ్ వృత్తి చర్మకారుల సంఘం కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి సుమాల అంతోని, కెవిపిఎస్ మండల ఉపాధ్యక్షులు కలుగొట్ల రాజా రమేష్ ,లు మాట్లాడుతూ... దళిత, గిరిజనులు ఏ స్థాయిలో ఉన్నా మతోన్మాదుల నుండి, మనువాదుల నుండి పరంపరంగా అవమానాలు జరుగుతూనే ఉన్నాయన్నారు. దేశ అత్యున్నత న్యాయస్థానం సీజేఐ పై చెప్పుతో దాడి చేయడం అంటే సనాతన పేరుతో నాగరికతను ధ్వంసం చేసే చర్యగా ఉందని అభివర్ణించారు. ఈ దాడి దేశ ప్రజలు సిగ్గుతో... తలదించుకునేలా ఉందని విచారం వ్యక్తం చేశారు. ప్రధాన న్యాయమూర్తులు రాజ్యాంగంలో మౌలిక మార్పులు చేయడానికి అవకాశం కల్పించిన సవరణలు ఎన్నో ఉన్నాయ న్నారు. ఇందుకు ఉదాహరణగా సుప్రీంకోర్టు సూచించిన ఫలితంగానే రాజ్యాంగంలో మొదటి ఆర్టికల్ తో పాటు ఆర్టికల్ 42, ఆర్టికల్ 44 లు రాజ్యాంగ సవరణలు జరిగాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. మతోన్మాదులు చరిత్రలో నిలిచిపోయేందుకు సుప్రీంకోర్టులో సిజెఐపై అమానవీయ ఘటనకు పూనుకున్నా మతోన్మాదులు చరిత్రలో నిలిచిపోయేందుకు సుప్రీంకోర్టులో సిజెఐపై అమానవీయ ఘటనకు పూనుకున్నారని మండిపడ్డారు. భారతదేశ చరిత్రలో దళిత రాష్ట్రపతులైన కే.ఆర్. నారాయణ, రామనాథ్ కోవింద్, ద్రౌపది ముర్ము లకు గుడులలో ప్రవేశం కల్పించలేదని ఇదేనా సనాతన ధర్మమని ప్రశ్నించారు. దళితుడైన బంగారు లక్ష్మణ్ భారతీయ జనతా పార్టీ(%దీబ్రీ%)కి జాతీయ అధ్యక్షుడిగా నియామకం జరిగితే ఓర్వలేని మతోన్మాదులు లక్ష రూపాయలు లంచం ఇచ్చి సస్పెండ్ చేశారని ఇదేనా సనాతన ధర్మమని ప్రశ్నించారు. దేశ అత్యున్నత స్థాయి పదవుల్లో ఉన్న దళితులకే ఈ గతి పడుతుంటే సామాన్యుల పరిస్థితి ఏమిటని ఆవేదన చెందారు. భవిష్యత్తులో మతోన్మాదులను, మనువాదులను తరిమికొట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఈ దాడిని ప్రజలు, ప్రజాస్వామిక వాదులు ఖండించి ప్రజాస్వామి పరిరక్షణకు పూనుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ ఎమ్మిగనూరు టౌన్ అధ్యక్షులు గుంటెప్ప, కెవిపిఎస్ సోగనూర్ రాముడు దళిత సంఘం నాయకులు గుడికల్ స్వామి దాసు, కెవిపిఎస్ నాయకులు కలుగొట్ల రామలింగడు, గుడికల్ ఆనంద్, చర్మకారులు రాయప్ప, జె. బాబు, దావీదు, బాబు, కలుగొట్ల మారెప్ప తదితరులు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న దళిత సంఘాల నాయకులు



పంటలను సమగ్ర పరిశీలన చేస్తున్న వ్యవసాయ అధికారి వరప్రసాద్

# పంట నమోదు వివరాలను సమగ్ర పరిశీలన

## మండల వ్యవసాయ అధికారి వరప్రసాద్ ..

**కోసిగి. అక్టోబర్ 7:**

కోసిగితో పాటు, మండల పరిది లోని వివిధ గ్రామాలలో రైతు సేవా కేంద్ర సిబ్బంది నమోదు చేసిన పంట నమోదు వివరాలను మండల వ్యవసాయ అధికారి వరప్రసాద్ సమగ్ర పరిశీలన చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ 2025లో రైతులు పండించిన పంటలను రైతు సేవా కేంద్ర సిబ్బంది పంట నమోదు చేయడం జరిగిందని వాటిలో కొన్ని పంటలు వివరాలను సమగ్రమైన పరిశీలన చేయుటకు మంగళవారం నాడు నేల కోసిగి, వందగల్లు, కామనదొడ్డి గ్రామాలలో పర్యటించడం జరిగిందని తెలిపారు. రైతులు వేసిన పంటలు, నీటి సదుపాయము మొదలగు వివరాలు పరిశీలించడం జరిగిందని తెలిపారు. రైతులు పంట నమోదు చేసుకొనుటకు ఈనెల 25 వరకు గడువు పొడిగించడం జరిగిందని ఈ అవకాశాన్ని రైతుల సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఏవైనా సర్వే నంబర్లు పంట నమోదు చేసేటప్పుడు కనపడకపోతే తమ దృష్టికి తీసుకొని రావాలని. రైతులు వేసిన ప్రతి పంట నమోదు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వందగలు వ్యవసాయ సిబ్బంది ఏ విజయ్ కుమార్, వీఆర్వో బసవరాజు రైతులు పాల్గొన్నారు.

# సర్పంచులు, సచివాలయ సిబ్బందికి శిక్షణ తరగతులు

**కోసిగి. అక్టోబర్ 7:**

కోసిగి తోపాటు, మండల పరిధిలోని అన్ని గ్రామాలలో విధులు నిర్వహిస్తున్న సచివాలయ సిబ్బందికి, సర్పంచులకు కోసిగి ఎంపిడిఓ కార్యాలయంలో ని సమావేశ భవనంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకురెండు రోజుల పాటు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ ఈశ్వరయ్య స్వామి తెలిపారు. మంగళవారం నాడు మొదటి రోజు శిక్షణ తరగతులు నిర్వహించిన ట్లు, ఆయన తెలిపారు. రెండవ రోజైన బుదవారం కూడా శిక్షణ తరగతులు ఉంటాయన్నారు. ఈ శిక్షణ లో ఒన్ సోర్సెస్ రెవెన్యూ,ట్యాక్సెస్, నాన్ ట్యాక్సెస్, గ్రామ పంచాయతి అభివృద్ధి, ఇతర పంచాయతీ రాజ్ డిపార్ట్మెంట్ వారు చేయు పనులపై శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఇందులో సర్పంచులు, గ్రేడ్ 1 నుండి గ్రేడ్ 5 సిబ్బంది డిజిటల్ అసిస్టెంట్లు ,ఇంజనీయరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.




శిక్షణ పొందుతున్న సర్పంచులు, సచివాలయం సిబ్బంది

# ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

**కౌతాళం, అక్టోబర్ 7:**

మండల కేంద్రంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా వైయస్సార్ విగ్రహం నుండి వాల్మీకి విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. వాల్మీకి మహర్షి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా కౌతాళం మండలం అధ్యక్షులు దేశాయ్ ప్రహ్లాద ఆచారి మాట్లాడుతూ మనిషి ఎలా జీవించాలో, మారుతున్న నాగరికతలో శ్రీ వాల్మీకి మహర్షిని ఆదర్శంగా తీసుకొని జీవించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు సర్పంచ్ పాల్ దినకర్, ఉప సర్పంచ్ సక్కరీ తిక్కయ్య, వైస్ ఎంపీపీ బుజ్జీ స్వామి, మాజీ హై స్కూల్ చైర్మన్ వడ్డే రామన్న, వార్డ్ మెంబర్ రామకృష్ణ ,నాయకులు సత్యప్ప స్వామి ,సమ్మద్ బాష, ఎన్టీఆర్ నగర్ బాషా, సోషల్ మీడియా లింగన్న సూగురప్ప, బారికి నాగరాజు, బారికి నారాయణ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు వాల్మీకి సంఘ పెద్దలు పాల్గొన్నారు



వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేస్తున్న కౌతాళం పార్టీ అధ్యక్షులు దేశాయ్ ప్రహల్లాద ఆచారి



వాల్మీకి మహర్షి వేడుకల్లో పాల్గొన్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు . వాల్మీకి విగ్రహానికి ఊరేగింపుగా బయలుదేరిన వైయస్సార్ పార్టీ నాయకులు

# వైయస్సార్ కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలి

## వైకాపా రాష్ట కారనిర్వాహక కార్యదర్శి ఎస్ గోపాల్ రెడ్డి

**ఆదోని, అక్టోబర్ 7:**

త్వరలో రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికలు, మునిసిపల్ ఎన్నికలు, జరగబోతున్న తరుణంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అప్రమత్తులై ఉండాలని వైకాపా పార్టీ రాష్ట్ర కారనిర్వాహక కార్యదర్శి ఎస్ గోపాల్ రెడ్డి కార్యకర్తలను కోరారు. మంగళవారం ఆయన మాట్లాడుతూఇప్పటి నుండే ప్రజల మధ్య ఉండి కూటమి ప్రభుత్వ వైఫల్యాలను, ప్రజలకు వివరించాలని కోరారు.గత ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి, విద్యా వైద్యానికి అత్యధిక ప్రాధాన్యత నిచ్చి, ప్రజారంజక పాలన అందించిన విషయాన్ని ప్రజలకు వివరించా లని, నిరంతరం ప్రజల మధ్య ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చెయ్యాలని కోరారు.ఎన్నికల ముందు కూటమి నాయకులు అనేక వాగ్దానాలు చేసి ప్రజలను నమ్మించి, గట్టెక్కిన వైనాన్ని ప్రజలకు వివరించవలసిన బాధ్యత మన అందరిపై ఉన్నదని స్పష్టం చేశారు .మనమంతా ఉదాసీనంగా ప్రవర్తిస్తే రాజకీయంగా మరోసారి నష్టపోవాల్సి వస్తుందని పేర్కొన్నారు.కాబట్టి ఇప్పటినుండి రాష్ట్ర పార్టీ గాని, జిల్లా పార్టీ గానీ, ఎటువంటి ఆందోళన కార్యక్రమాలకు పిలుపు ఇచ్చిన విజయవంతం చేయవలసిన బాధ్యత మనందరిపై ఉన్నదని అన్నారు. అందులో భాగంగా ఈనెల 10వ తేదీ శుక్రవారం కర్నూలు నందు మధ్యాహ్నం రెండు గంటలకు బిర్లా కాంపౌండ్ నందు గల లక్ష్మి ఫంక్షన్ హాల్ నందు సమీక్ష సమావేశం ఏర్పాటు చేయడమై నాదని ఈ సమావేశమునకు ఏరియా కోఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మరియు జిల్లా అధ్యక్షులు ఎస్ వి మోహన్ రెడ్డి గారు సమావేశమునకు అధ్యక్షత వహించెదరని,కావున ఆదోని నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అధిక సంఖ్యలో కార్యక్రమానికి హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు.

# జీఎస్టీ తగ్గింపు ప్రజలు, చిన్న వ్యాపారులకు లాభదాయకం

## టీడీపీ రైతు విభాగం రాష్ట అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి

**పెద్దకడబూరు, అక్టోబర్ 7 :**

జీఎస్టీ తగ్గింపుతో సామాన్య ప్రజలు, చిన్న వ్యాపారులు, రైతులకు లాభదాయకమని టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం పెద్దకడబూరు గ్రామంలో డిప్యూటీ ఎంపీడీవో జయరాముడు ఆధ్వర్యంలో జీఎస్టీ తగ్గింపుపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గ్రామ పురవీధుల గుండా ఉన్న ప్రైవేట్ దుకాణదారులకు జీఎస్టీ తగ్గింపుతో ఒనగూరే లాభాలను కరపత్రాల ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నరవ రమాకాంతరెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని ప్రధాని నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం జీఎస్టీని తగ్గించడంతో సామాన్యులు ఉపయోగించే నిత్యావసర వస్తువుల ధరలు తగ్గుతాయని, తద్వారా సామాన్య ప్రజల కొనుగోలు శక్తి పెరుగుతుందన్నారు. అలాగే చిన్న వ్యాపారులకు సైతం ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. రైతులు వ్యవసాయ సాగులో ఉపయోగించే వ్యవసాయ పనిముట్ల ధరలు అందుబాటులోకి వచ్చాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఓ వెంకటేశ్వర్లు, టీడీపీ సాధికార రాష్ట్ర కమిటీ సభ్యులు మల్లికార్జున, టీడీపీ నాయకులు బొగ్గుల నరసన్న, ఎంఐఎస్ కో ఆర్డినేటర్ నారాయణ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.




జీఎస్టీ తగ్గింపుపై సామాన్యులు, చిన్న వ్యాపారులకు అవగాహన కల్పిస్తున్న డిప్యూటీ ఎంపీడీవో జయరాముడు





జీఎస్టీ తగ్గింపుపై సామాన్యులు, చిన్న వ్యాపారులకు అవగాహన కల్పిస్తున్న టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి

# ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు

**కోసిగి. అక్టోబర్ 7:**

కోసిగి వాల్మీకి సర్కిల్లో ఉన్న వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను వాల్మీకులు మంగళవారం అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ముందుగా వాల్మీకి విగ్రహానికి మంత్రాలయం టిడిపి ఇన్చార్జి సోదరుడు సింగల్ విండ్ అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి,రాజారెడ్డి, రాకేష్ రెడ్డిలు టిడిపి జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి సోదరుడు శ్రీనివాసరెడ్డి,అలాగే వైసిపి నాయకులు ప్రదీప్ రెడ్డి,మురళి రెడ్డి లు,మహర్షి విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. అలాగే కోసిగి లో ఉండే వాల్మీకి సోదరులు పూర్వపు వీధుల గుండా ఊరేగింపుగా వచ్చి వాల్మీ విగ్రహానికి ప్రత్యేక పూజలు చేసి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ముత్తిరెడ్డి రామిరెడ్డి వెంకటేశ్వర్లు సింగల్ విండో అధ్యక్షుడు అయ్యన్న మార్కెట్ యార్డ్ చైర్మన్ నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



వాల్మీకి విగ్రహానికి పూలమాలేస్తున్న వైసిపి నాయకులు





విగ్రహానికి పూలమాలేస్తున్న టిడిపి నాయకులు శ్రీనివాస్ రెడ్డి. వాల్మీకి మహర్షి విగ్రహానికి హారతిస్తున్న ఎన్ రామకృష్ణారెడ్డి

# బిజెపి కార్యాలయంలో వాల్మీకి మహర్షి జయంతి

**ఎమ్మిగనూరు , అక్టోబర్ 7:**

ఎమ్మిగనూరు పట్టణంలోని హెచ్బిఎస్ కాలనీ ఉన్న భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో రామాయణం సృష్టికర్త వాల్మీకి మహర్షి చిత్రపటానికి మంగళవారం పూలమాల వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.. అనంతరం ఎమ్మిగనూరు పట్టణం, మండలం బిజెపి ఇంచార్జ్, 21వ కౌన్సిలర్ దయాసాగర్ మాట్లాడుతూ ఆదికవి శ్రీ వాల్మీకి మహర్షి జీవితం యువతకు స్పూర్తిదాయకమని కొనియాడారు... ఈ కార్యక్రమంలో ఆత్మ నిర్భార్ భారత్ ఎమ్మిగనూరు మంత్రాలయం నియోజకవర్గ ఇన్చార్జ్ గురురాజ్ దేశాయ్, బిజెపి సీనియర్ నాయకులు లలిత్ జైన్, నందవరం మండలం మాజీ సర్పంచ్ రామన్న గౌడ్, బిజెపి సీనియర్ నాయకులు తిరుమల్, మంత్రాల నియోజకవర్గ కో కన్వీనర్ చిరుతపులి ఈరన్న,బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి ఉప్పర రామ్ చరణ్, ఎమ్మిగనూరు మండలం ప్రధాన కార్యదర్శి కురువ బడేసాబ్, నందవరం ఎస్సీ మోర్చా మాజీ అధ్యక్షులు శివ, నాగలదిన్నె బిజెపి నాయకులు దస్తగిరి, డీ.వీరేష్ నందవరం మైనార్టీ నాయకులు సుభాను, అబ్దుల్లా, సోషల్ మీడియా కన్వీనర్ దండు వీరేష్, నాయకులు డానియల్, పి శివ, మురవాణి వీరేష్, గోపి నాగరాజు, వీరేష్, పరం దొడ్డి వీరన్న, మురళీకృష్ణ, వెంకట్ రాజు, మల్లికార్జున, కాసిం నాయుడు, నాగరాజ్ యాదవ్, మిమిక్రీ శర్మ, పాల్గొన్నారు.



బిజెపి కార్యాలయంలో వాల్మీకి మహర్షి జయంతి నిర్వహిస్తున్న నాయకులు





బిజెపి కార్యాలయంలో వాల్మీకి మహర్షి జయంతి నిర్వహిస్తున్న నాయకులు

# తెలంగాణా గ్రూప్-1 ఫలితాల్లో ప్రతిభ చాటిన పెద్దకడబూరువాసి

**పెద్దకడబూరు, అక్టోబర్ 7 :**

వ్యవసాయ కుటుంబంలో పుట్టి రైతులకు, పేదలకు సేవలందిచాలనే ఉక్కు సంకల్పంతో కఠోర దీక్షతో చదివి లక్ష్యాన్ని ఛేదించి శబాష్ అనిపించుకున్నాడూ వంశీ కృష్ణారెడ్డి . తెలంగాణా గ్రూప్-1 ఫలితాల్లో సత్తాచాటి మూడవ ర్యాంకు సాధించాడు. వివరాలు ఇలా ఉన్నాయి. కర్నూలు జిల్లా పెద్దకడబూరు గ్రామానికి చెందిన స్వాతంత్ర్య సమరయోధులు వెంకట రెడ్డి ముని మనవడు వంశీ కృష్ణారెడ్డి తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీసు కమిషన్ గ్రూప్-1 పరీక్షల్లో మూడవ ర్యాంకు సాధించి డిప్యూటీ కలెక్టర్ పోస్టుకు ఎంపికయ్యారు.

ఈ సందర్భంగా వంశీకృష్ణారెడ్డిని వారి కుటుంబ సభ్యులు అభినందించారు. వంశీకృష్ణారెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చిన తమ తాత వెంకటరెడ్డిని ఆదర్శంగా తీసుకొని తాను ప్రజలకు, రైతులకు సేవ చేయాలన్న సంకల్పంతో గ్రూప్-1 ఉద్యోగాన్ని సాదించానన్నారు. ఐఏఎస్ కు ఎంపికై దేశాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలన్నదే తన ఆకాంక్ష అన్నారు. డిప్యూటీ కలెక్టర్ గా ఎంపికైన వంశీ కృష్ణారెడ్డికి పెద్దకడబూరు గ్రామానికి చెందిన పలువురు ప్రత్యేక అభినందనలు తెలిపారు.



డిప్యూటీ కలెక్టర్గా ఎంపికైన ఏ. వంశీ కృష్ణారెడ్డి



వీహెచ్ఏ పవన్కు వినతిపత్రం అందజేస్తున్న ఏఐవైఎఫ్ నాయకులు

# బిందు సేద్యంపై రైతులకు అవగాహన కల్పించాలి

**పెద్దకడబూరు, అక్టోబర్ 7 :**

రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న మైగ్రో బిందు నీటిపారుదల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని మంగళవారం పెద్దకడబూరు మండల పరిధిలోని కల్లుకుంట గ్రామంలో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో వీహెచ్ఏ పవన్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ తాలూకా అధ్యక్షులు జాఫర్ పటేల్, ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి షేక్షావలి మాట్లాడుతూ బిందు సేద్యానికి ప్రభుత్వం ఏ వర్గానికి ఎంత రాయితీ ఇస్తుందో తెలియజేయాలన్నారు. బిందు సేద్యం పట్ల రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సయ్యద్ దూద్ పీరా, మౌనేష్ తదితరులు పాల్గొన్నారు.



పట్టుబడ్డ కర్ణాటక మద్యం..బైక్

# కర్ణాటక మద్యం స్వాధీనం

## బైక్ సీజ్, వ్యక్తి అరెస్ట్..

**కోసిగి. అక్టోబర్ 7:**

ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ జిల్లా డిప్యూటీ కమిషనర్ శ్రీదేవి,జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ సుదీర్ బాబుల ఆదేశాల మేరకు కోసిగి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో దాడులు నిర్వహించి 480 టెట్రా ప్యాకెట్ల ను పట్టుకొని నిందితున్ని అరెస్ట్ చేసి టెట్రా ప్యాకెట్లను తరలిస్తున్న బైక్ ను సీజ్ చేసినట్లు కోసిగి ఎక్సైజ్ సిఐ భార్గవ రెడ్డి తెలిపారు. మంగళవారం నాడు ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాబడిన సమాచారం మేరకు అగసనూర్ గ్రామం నుండి కందుకూరు గ్రామానికి పోవు దారిలో శ్రీ రామలింగేశ్వర ముఖద్వారం దగ్గర బైక్ పై కర్ణాటక అక్రమ మద్యం ను తరలిస్తున్న కౌతలం మండలం కరణి గ్రామానికి చెందిన హరిజన ఆసేని అనే వ్యక్తిని అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపించినట్లు ఆయన తెలిపారు .ఎవరైనా ప్రజలు అక్రమ మద్యం గురించి పిర్యాదు చేయదలచినచో 9440902580 కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వగలరని భార్గవ రెడ్డి తెలిపారు.సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ దాడుల్లో కోసిగి ఎక్సైజ్ సిబ్బంది కిషోర్ కుమార్, భరత్, రవి, కుమార్, తిక్కయ్య, మునిరంగడు పాల్గొన్నారు.



పల్లకిలో అమ్మవారిని ఊరేగించిన దృశ్యం

# పౌర్ణమి పూజలు

**ఆదోని అక్టోబర్ 7:**

ఆదోనిలో వెలసిన శ్రీ గంగాభవాని దేవాలయంలో మంగళవారం రోజు పౌర్ణమి పూజా కార్యక్రమాలు కన్నుల పండుగగా నిర్వహించడం జరిగింది. ఆలయ అర్చకులు సత్యనారాయణ స్వామి, మధుసూదన్ రావు, జయసింహస్వామి ఆధ్వర్యంలో పౌర్ణమి పూజలు ఘనంగా నిర్వహించారు. గంగాభవాని ఉత్సవమూర్తులకు పాలాభిషేకం, అర్చనలు పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. గంగపుత్ర సంఘం నాయకులు తెలుగు ఈరన్న, కృష్ణమూర్తి, ఆటో వెంకటేష్, బాలరాజు పాల్గొన్నారు, అనంతరం పల్లకిలో అమ్మవారిని ఊరేగించారు. పూజల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు.



# కమల్, రజిని మల్టీస్టారర్ మూవీ

అగ్ర కథానాయకులు రజనీకాంత్, కమల్‌హాసన్ 46 ఏళ్ల తర్వాత కలిసి స్క్రీన్ పంచుకోనున్న విషయం తెలిసిందే. ఈ ప్రాజెక్ట్ అధికారికమైనప్పటినుంచి దీనికి సంబంధించిన అనేక వార్తలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. కోలీవుడ్ దర్శకుడు ప్రదీప్ రంగనాథన్ ఈ సినిమాకు దర్శకత్వం వహించనున్నట్లు వార్తలు వచ్చాయి. తాజాగా దీనిపై ఆయన స్పందిస్తూ... తాను ఈ ప్రాజెక్ట్‌లో భాగం కాదని తెలిపారు. ఆ సినిమాకు నాకు దర్శకత్వం ఆఫర్ వచ్చిందో, లేదో కూడా నేను చెప్పను. కానీ, నేను ఈ ప్రాజెక్ట్‌లో భాగం కాదు. ఎందుకంటే ప్రస్తుతం దర్శకత్వం మీద కంటే యాక్టింగ్ మీదే ఫోకస్ పెట్టాలనుకుంటున్నాను. కమల్-రజనీకాంత్ మల్టీస్టారర్ గురించి ఇంతకంటే ఏం చెప్పలేనని అన్నారు. నేను రజనీకాంత్‌కు వీరాభిమానిని. ఇప్పటివరకూ విడుదలైన ఆయన సినిమాలు మొదటిరోజు మొదటి ఆట చూశాను. 'డ్రాగన్' విడుదలయ్యాక ఆయన నన్ను ప్రశంసించారు. ఆ మాటలు ఎప్పటికీ మర్చిపోలేనని ప్రదీప్ తెలిపారు. ఇటీవల జరిగిన సైమా అవార్డుల వేడుకలో కమల్‌హాసన్ ఈ మల్టీస్టారర్ గురించి అధికారికంగా వెల్లడించారు. 'మీరు, రజనీకాంత్ కాంబినేషన్‌లో ఓ సినిమాను ఆశించవచ్చా' అని వ్యాఖ్యాత అడిగిన ప్రశ్నకు ఆయన ఆసక్తికర సమాధానమిచ్చారు. ప్రేక్షకులు మా కాంబినేషన్‌ను ఇష్టపడితే మంచిదే కదా.. వారు సంతోషంగా ఉంటే మాకూ ఆనందమే. మేమిద్దరం కలిసి నటించాలని ఎన్నోఏళ్లుగా ప్రయత్నిస్తూనే ఉన్నాం. కానీ, ఇన్ని రోజులు అది కుదర్లేదు. త్వరలోనే మీ ముందుకు కలిసిరానున్నాం. అది మిమ్మల్ని సర్‌ప్రైజ్ చేస్తుందని స్పష్టంచేశారు. దీంతో ఈ బిగ్ మల్టీస్టారర్ అధికారికమైంది.






# కార్తికేయ తొలి హీరో.. అల్లరి నరేష్



మిస్టరీ థ్రిల్లర్ నేపథ్యంలో తెరకెక్కిన 'కార్తికేయ' చిత్రం కోసం తొలుత అల్లరి నరేశ్‌ను అడిగారట. ఆయనను ఉద్దేశించి కథను సిద్ధం చేసుకున్నట్లు చందు మొండేటి తెలిపారు. ఈ సినిమా నిఖిల్ చేయగా టాలీవుడ్‌లో కొత్త ట్రెండ్ సెట్ చేసింది. హీరో నిఖిల్ కెరీర్‌లో బి÷-గగెస్ట్ బ్లాక్ బస్టర్‌గా నిలిచింది. సుమారు రూ.6 కోట్ల బ్జడెట్‌తో రూపొందిన ఈ సినిమా దాదాపు రూ.20 కోట్లు వసూళ్లు సాధించింది. ముందుగా ఈ కథను దర్శకుడు చందూ మొండేటి.. నరేశ్‌కే వినిపించారు. స్టోరీ తనకు బాగా నచ్చినా ఒక్క కారణంతో ఆయన ఈ చిత్రంలో నటించేందుకు అంగీకరించలేదు. అదేంటంటే.. సుబ్రహ్మణ్యపురం అనే గ్రామంలో సుబ్రహ్మణ్యస్వామి దేవాలయ నేపథ్యంలో రూపొందిన ఈ సినిమాలో పాములు ఎక్కువగా కనిపించిన సంగతి తెలిసిందే. ఆ సన్నివేశాలే ఈ సినిమాకి కీలకం. వ్యక్తిగతంగా తనకు పాములంటే భయపడడం వల్ల నరేశ్ ఆ సినిమాని తిరస్కరించారట. ఓ ఇంటర్వ్యూలో ఆయనే ఈ వివరాలు పంచుకున్నారు. బయటేకాదు సినిమాల్లో కనిపించే పాముల దృశ్యాలను చూసినా ఇప్పటికీ భయపడతానన్నారు. ఈ సినిమాకి సీక్వెల్‌గా 'కార్తికేయ 2' రూపొందింది. 'కార్తికేయ' పార్ట్ 2 నిఖిల్‌కి జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకొచ్చింది. ఒకవేళ అల్లరి నరేశ్ 'కార్తికేయ'లో నటించి ఉంటే అప్పటి నుంచే ఆయన సీరియస్ కథల్లో కనిపించేవారేమో. సీరియస్ లుక్‌లో ప్రేక్షకులు తనని అంగీకరిస్తారా, లేదా? అనే సందేహానికి 'మహర్షి' చిత్రంలో పోషించిన రవిశంకర్ పాత్ర జవాబుగా నిలిచిందని, ఆ క్యారెక్టరే పవర్‌ఫుల్ స్టోరీల్లో నటించేందుకు ధైర్యాన్నిచ్చిందని నరేశ్ మరో సందర్భంలోనూ పంచుకున్నారు. వరుసగా యాక్షన్ తరహా సబ్జెక్ట్‌లకే పరిమితం కాకుండా కామెడీ సినిమాలూ చేస్తుంటానని చెప్పారు.

# అప్పుడే ఓటీటీలోకి ఇడ్లీ కొట్టు



తమిళ స్టార్ హీరో ధనుష్ ఇటీవల ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చిన ఫ్యామిలీ ఎమోషనల్ డ్రామా తెలుగులో ఇడ్లీ కొట్టు. అక్టోబర్ 1న దసరా కానుకగా విడుదలైన ఈ సినిమా మొదటి షో నుంచే థియేటర్లలో మంచి హిట్ టాక్ దక్కించుకుంది. విమర్శకుల ప్రశంసలు, ప్రేక్షకుల ఆదరణ ? రెండింటిని సొంతం చేసుకుంది. ఇక తాజాగా ఈ సినిమా ఇప్పుడు ఓటీటీ ఎంట్రీకి సిద్ధమవుతున్నట్టు టాక్ నడుస్తోంది.రిలీజ్ అయిన నెల రోజుల్లోపే డిజిటల్ ప్రీమియర్‌కి వస్తుందన్న వార్త ఫ్యాన్స్‌లో హాట్ టాపిక్‌గా మారింది.ఇప్పటికే సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతున్న దాని ప్రకారం, ఇడ్లీ కడై ఓటీటీ హక్కులను నెట్‌ఫ్లిక్స్ సొంతం చేసుకొగా. ఈ సినిమా అక్టోబర్ 29 నుంచి నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ కానుందని టాక్ వినిపిస్తోంది. అంటే, థియేటర్లలో ఇంకా రన్ అవుతున్నప్పుడే డిజిటల్ ఎ÷-లాట్‌ఫార్మ్‌కి రావడం పెద్ద సర్ప్రైజ్. ఇక ధనుష్ కేవలం హీరోగానే కాకుండా రైటర్, డైరెక్టర్, ప్రొడ్యూసర్‌గా కూడా పనిచేయడం ఈ మూవీకి మరింత హైప్ తెచ్చింది. అరుణ్ విజయ్, సత్యరాజ్, సముద్రఖని, నిత్యా మీనన్, షాలిని పాండే వంటి స్టార్స్ ఈ సినిమాలో కీలక పాత్రలు పోషించారు. గ్రామీణ నేపథ్యంలో నడిచే ఈ కథలో ధనుష్ 'మురుగన్' పాత్రలో కనిపిస్తాడు. కుటుంబ వారసత్వాన్ని కాపాడుకోవడం, ఆధునిక ఆశయాలను నెరవేర్చుకోవడం మధ్య కన్‌ఫ్యూజ్ అయ్యే యువకుడి ఎమోషనల్ జర్నీని ఈ సినిమా చూపిస్తుంది. చివరికి తన మూలాలను తిరిగి చేరుకునే మురుగన్ పాత్రలో ధనుష్ నేచురల్ పెర్ఫార్మెన్స్ ఇచ్చారు. తిరుచిత్రంబలం తర్వాత నిత్యా మీనన్‌తో ఆయన జోడీ ఈ సినిమాకు మరో హైలైట్. జివి ప్రకాష్ మ్యూజిక్ కూడా సినిమాకు బలంగా నిలిచింది. మొత్తంగా, థియేటర్లలో బజ్ క్రియేట్ చేసిన ఇడ్లీ కడై ఇప్పుడు ఓటీటీ లోనూ అదే మంత్రాన్ని కొనసాగించనుంది.

# జ్యువెలరీ యాడ్‌లో బాలయ్య కుమార్తె తేజశ్విని



జ్యువెలరీ యాడ్ ఫిల్మ్‌లో బాలయ్య కూతరు తేజశ్విని టాలీవుడ్ లో స్టార్ హీరోల కొడుకులు హీరోలుగా వెండితెరపై ఎంట్రీ ఇస్తారు కానీ వారి డాటర్స్ మాత్రం స్క్రీన్ పై కనిపించడం అరుదు. గతంలో సూపర్ స్టార్ కృష్ణ కూతరు మంజుల హీరోయిన్ గా బాలయ్య సరసన చేయబోతోంది అంటే ఫ్యాన్స్ చేసిన రచ్చ అంతా ఇంతా కాదు. అందుకే చాలా వరకు హీరోల డాటర్స్ స్క్రీన్ పై కనిపించేందుకు ఇష్టపడరు.
ప్రస్తుతం స్టార్ హీరోలైన చిరు, బాలయ్య డాటర్స్ నిర్మాతలుగా రాణిస్తున్నారు. వెంకీ డాటర్స్ సినిమాలు దూరంగా ఇతర రంగాలలో రాణిస్తున్నారు.
కానీ బాలయ్య చిన్న కూతురు నందమూరి తేజశ్వని ఇప్పుడు కెమెరా ముందుకు వస్తోంది. ప్రస్తుతం అఖండ 2 కు సహా నిర్మాతగా కూడా తేజు వ్యవహరిస్తోంది. ఇన్నిరోజులు తండ్రి బాలయ్య సినిమాల వ్యవహారాలు చూస్తూ వస్తున్న తేజు ఇప్పుడు కేమెరా ముందు నటించింది. హైదరాబాద్‌లోని ఒక ప్రముఖ జ్యువెలరీ బ్రాండ్‌కు నందమూరి తేజస్విని బ్రాండ్ అంబాసిడర్ గా వ్యహరిస్తోంది. ఇటీవలే హైదరాబాద్‌లో ఈ యాడ్ షూట్ కూడా ఫినిష్ చేసారు తేజస్విని.

# కాంతారా మూవీకి రాహుల్ ఫిదా



రిషబ్ శెట్టి స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'కాంతార చాప్టర్ 1' దసరా కానుకగా ప్రేక్షకుల ముందుకువచ్చింది. ఈ సినిమాపై సినీ, రాజకీయ ప్రముఖులు ప్రశంసలు కురిపిస్తున్నారు. తాజాగా ఈ మైథలాజికల్ ఫిల్మ్‌కు స్టార్ బ్యాటర్ కేఎల్ రాహుల్ (ఫిదా అయ్యారు. తన ఇన్‌స్టా స్టోరీలో దీనిపై పోస్ట్ పెట్టారు. కాంతార చాప్టర్ 1 చూశాను. మరోసారి రిషబ్ తన ప్రతిభతో మేజిక్ చేశారు. మంగుళూరు ప్రజల నమ్మకాన్ని తెరపై అద్భుతంగా చూపించారని కేఎల్ రాహుల్ రాసుకొచ్చారు. ఈ పోస్ట్‌కు కాంతార టీమ్ స్పందించింది. ఇది చూశాక ఎంతో గర్వంగా ఉందని నిర్మాణ సంస్థ తెలిపింది. ఇది టీమ్ అందరికీ నిజంగా విన్నింగ్ మూమెంట్ అని పేర్కొంది. కేఎల్ రాహుల్‌కు ధన్యవాదాలు తెలిపింది. కేఎల్ రాహుల్ తనకు 'కాంతార' సినిమా అంటే ఎంతో ఇష్టమని ఇటీవల చెప్పిన విషయం తెలిసిందే. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టుపై దిల్లీ క్యాపిటల్స్ విజయం సాధించిన తర్వాత రాహుల్ చేసుకున్న సెలబ్రేషన్స్ నెట్టింట వైరల్ అయ్యాయి. దీనిపై కేఎల్ స్పందిస్తూ.. మ్యాచ్ గెలిచాక సెలబ్రేషన్స్ నా ఫేవరెట్ సినిమాల్లో ఒకటైన 'కాంతార' స్ఫూర్తితో చేశాను. నేను ఇక్కడ ఆడుతూ పెరిగాను అని చెప్పడం నా సెలబ్రేషన్స్ ఉద్దేశం అని తెలిపారు.

Publisher and Owned by S.BABAJAN, Main Road, Nallamada, ANANTHAPUR, Andhrapradesh-515501. Printed At SUNDAY PRINTING PRESS, SVN Coliny, Gunturu... EDITOR- B.SHANKAR PRASAAD .. PRGI No- APTEL/25/A2739, Cell- 9963496956, 7382712780.